తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శుక్రవారం
18 సెప్టెంబర్ 2026
పేజీలు : 8

# ప్రజా సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- ❍ ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు
- ❍ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి
- ❍ 1,40,116 కుటుంబాలకు గృహజ్యోతి ఉచిత విద్యుత్ -- రూ.141.64 కోట్ల సబ్సిడీ
- ❍ 5,982 ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు రూ.135 కోట్ల ఆర్థిక సహాయం
- ❍ రూ.82 కోట్లతో నాలుగు వరుసల పెద్దపల్లి బైపాస్ రోడ్డు నిర్మాణానికి చర్యలు
- ❍ ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ విప్

**పెద్దపల్లి,సెప్టెంబర్ 17(జనంసాక్షి) :**
ప్రజా సంక్షేమం,అభివృద్ధి, సామాజిక న్యాయమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు అన్నారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను పూర్తి చేసుకుందని, ప్రజలకు ఇచ్చిన హామీల అమలుతో పాటు సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం, పారదర్శక పాలనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం పెద్దపల్లి ఐడీఓసీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమం జాతీయ గీతం, లివందేమాతరంలి ఆలాపనతో ప్రారంభమైంది. అనంతరం ప్రభుత్వ విప్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పాత్రికేయులకు హృదయపూర్వక ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆరోగ్యశ్రీ బలోపేతం, యువతకు ఉద్యోగాలు--నైపుణ్య శిక్షణ, విద్యా--వైద్య రంగాల అభివృద్ధి వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని ప్రభుత్వ విప్ తెలిపారు. పెట్టుబడులు, పరిశ్రమలు, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రోత్సాహం అందిస్తూ ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్లి ప్రతి వర్గం అభ్యున్నతికి కృషి చేస్తున్నామని చెప్పారు.సంక్షేమ పథకాలతో ప్రజలకు ఆర్థిక భరోస జిల్లాలో 2,46,981 బీపీఎల్ కుటుంబాల్లోని 7.18 లక్షల మందికి 410 చౌకధరల దుకాణాల ద్వారా ప్రతి నెల 4,548 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని ప్రభుత్వ విప్ తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద రూ.14 కోట్ల సబ్సిడీతో 4.74 లక్షల సిలిండర్లను 1.19 లక్షల మంది లబ్ధిదారులకు రూ.500కే అందించామని చెప్పారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించడం ద్వారా రూ.245.27 కోట్లను ఆదా చేసుకున్నారని తెలిపారు.గృహజ్యోతి పథకం ద్వారా 1,40,116 కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తూ ఇప్పటివరకు రూ.141.64 కోట్ల సబ్సిడీ అందించామని వివరించారు.ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారంలిరైతు సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు ఉచిత అల్పాహారం..వైద్య రంగంలో మెరుగైన సేవలు మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తూ హ్యామ్ మొదటి దశలో సుమారు 141 కిలోమీటర్ల మేర 44 రహదారి పనులు చేపడుతోందని ప్రభుత్వ విప్ తెలిపారు. రూ.5 కోట్లతో ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేశామని చెప్పారు.పెద్దపల్లి ప్రజల దశాబ్దాల కల అయిన ఆర్టీసీ బస్ డిపోను ప్రజా ప్రభుత్వం సాకారం చేస్తోందని ప్రభుత్వ విప్ అన్నారు. బస్ డిపో నిర్మాణానికి ఆర్టీసీ రూ.8.40 కోట్లు మంజూరు చేసిందని, పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. త్వరలోనే



నిర్మాణాన్ని పూర్తి చేసి పెద్దపల్లి ప్రజలకు బస్ డిపోను అందుబాటులోకి తీసుకురానున్నామని చెప్పారు.రూ.82 కోట్లతో పెద్దపల్లి బైపాస్ రోడ్డు పెద్దపల్లి ప్రజల చిరకాల కోరిక అయిన బైపాస్ రోడ్డు నిర్మాణానికి ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి రూ.82 కోట్లు మంజూరు చేశారని ప్రభుత్వ విప్ తెలిపారు.ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు కృషితో కోకాకోలా సంస్థ రూ.700 కోట్లకు పైగా పెట్టుబడితో పెద్దపల్లి జిల్లాకు వచ్చిందని ప్రభుత్వ విప్ తెలిపారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో పరిశ్రమ ఏర్పాటుకు అవసరమైన భూమిని గుర్తించామని చెప్పారు. ఈ పరిశ్రమతో స్థానిక యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు పెద్దపల్లి జిల్లా పారిశ్రామిక అభివృద్ధికి కీలకంగా మారనుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.శ్రీరాములు, డీసీపీ రాంరెడ్డి, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, ఆర్డీఓ బి. గంగయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, కలెక్టరేట్ ఏఓ ప్రకాష్, ఏసిపి జి. కృష్ణ, జిల్లా



అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.



## మహిళలను ఆర్థికంగా, పారిశ్రామికంగా శక్తివంతం చేయాలి:కలెక్టర్

### జిల్లా మహిళా సాధికారత కేంద్రం పనితీరుపై అధికారులతో సమీక్షించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి,సెప్టెంబర్ 17(జనంసాక్షి) :**
మహిళలను ఆర్థికంగా స్వావలంబన దిశగా నడిపిస్తూ, వివిధ రంగాల్లో పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో మహిళా సాధికారత, జిల్లా మహిళా సాధికారత కేంద్రం పనితీరుపై సంబంధిత అధికారులతో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు అందిస్తున్న సేవలు, ఉపాధి అవకాశాలు, నైపుణ్య శిక్షణ, ప్రభుత్వ పథకాల అమలు, ఆర్థిక సాధికారత తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ మహిళలకు ఆర్థిక సంబంధిత అంశాలపై విస్తృత అవగాహన కల్పించడంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం కీలక పాత్ర పోషించాలని సూచించారు. బ్యాంకింగ్ సేవలు, పొదుపు, రుణాలు, ప్రభుత్వ పథకాలు, స్వయం ఉపాధి అవకాశాలు, ఆర్థిక నిర్వహణ తదితర అంశాలపై మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.మహిళలకు మరిన్ని ఉద్యోగ, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలను గుర్తించి, వాటిని సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న రంగాలను గుర్తించి, ఆయా రంగాల్లో

వార్తా లోపలి పేజీలో

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

- ○జాతీయ జెండాను ఆవిష్కరించి,పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- ○హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్,ఎస్పీ మహేష్ బిగితె

**రాజన్న సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 17 (జనంసాక్షి);**
ప్రజా పాలన దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు.జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయం ఆవరణలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు.ముందుగా జాతీయ జెండాను ప్రభుత్వ విప్ ఆవిష్కరించారు.పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్,ఎస్పీ మహేష్ బి గితె పాల్గొన్నారు.అనంతరం ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి పథకాల పై వివరించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ.. సెప్టెంబర్ 17, 1948లో తెలంగాణ నాటి హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో ఐక్యమై 78 సంవత్సరాలు పూర్తి చేసుకుని 79వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా విచ్చేసిన అందరికీ స్వాగతం.1948 సెప్టెంబర్ 17న సువిశాల భారత దేశంలో తెలంగాణ అంతర్భాగమైన రోజు స్వతంత్ర్య భారతావనిలో 60ఏండ్ల స్వీయ



వార్తా లోపలి పేజీలో

# గన్నేరువరం మండల కేంద్రంలో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ



**గన్నేరువరం, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):**గన్నేరువరం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొడ్డు సునీల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాలాపన చేసి, అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ సమగ్రతను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మాతంగి అనిల్,మహిళా అధ్యక్షురాలు జెల్లా రాజేశ్వరి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చింతల శ్రీధర్ రెడ్డి, చాకలి వానిపల్లె గ్రామ శాఖ అధ్యక్షులు కూన చంద్రశేఖర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేశరాజ్ అనిల్, మండల నాయకులు బుర్ర తిరుపతి గౌడ్, బుర్ర మల్లేశం, పాకాల పార్శారం, కార్యకర్తలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గన్నేరువరంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో విమోచన దినోత్సవ వేడుకలు



**గన్నేరువరం, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా గన్నేరువరం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంప వెంకన్న ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. గంప వెంకన్న జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో విమోచన దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఘనంగా జరుపుకుంటాం. తెలంగాణ తెచ్చిన కేసీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు న్యాత సుధాకర్, బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు మీసాల ప్రభాకర్, గొల్లపల్లి రవి,కొట్టే భూమయ్య, బోయిని కుమార్,బూర శ్రీనివాస్, సమ్మెట అనిల్, ఘర్షకుర్తి లక్ష్మణ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విశ్వకర్మ జయంతి వేడుకలు



ముస్తాబాద్ సెప్టెంబర్ 17 (జనం సాక్షి)ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో విశ్వకర్మ జయంతి సందర్భంగా విశ్వకర్మ ఐక్య సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు రుద్రోజూ సాయికుమార్ ఉపాధ్యక్షులు సద్గుణాచారి, కార్యదర్శి నరసింహ చారీ క్యాషియర్ కొత్తపల్లి శ్రీనివాస్ చారి మరియు విషయకర్మ సంఘం సభ్యులు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమనికి ముఖ్య అతిథులు గా గ్రామ సర్పంచ్ శంకర్ , ఉపసర్పంచ్ దగ్గు భవిత నవీన్ , పాలకవర్గం గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# స్నేహ సొసైటీలో ప్రధాని పుట్టిన రోజు వేడుకలు



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 జనం సాక్షి:**నవభారత నిర్మాత, దేశ ప్రగతి దార్శనికులు ప్రధాని నరేంద్ర మోదీ అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా స్పష్టం చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజును పురస్కరించుకొని నగరంలోని గంగస్థాన్లో గల స్నేహ సొసైటీలో అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... 13 సంవత్సరాలు సీఎంగా, 12 ఏళ్లు ప్రధానిగా సేవలందిస్తూ దేశాన్ని ప్రగతి పథంలో తీసుకెళున్నారన్నారు. ప్రపంచంలోనే దేశాన్ని విశ్వ గురువుగా నిలబెడుతున్నారని కొనియాడారు. అన్నివర్గాల ప్రజలకు సమ న్యాయం చేస్తూ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు. ప్రధాని మోదీ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రతి ఒక్కరూ " ఆశీర్వాద దీపం" కూడా వెలిగించారన్నారు. ప్రజాసేవ కోసం ఆయన జీవితం అంకితం చేశారని తెలిపారు. సెప్టెంబర్ 17కు ప్రత్యేక స్థానం ఉందని, ప్రధాని మోడీ పుట్టిన రోజుతో పాటు తెలంగాణ విమోచన దినం, విశ్వ కర్మ జయంతి కూడా ఉందని గుర్తుచేశారు. నిజాం రాచరిక పాలన నుంచి విముక్తి పొందిన రోజన్నారు. ప్రధాని పుట్టిన రోజును పురస్కరించుకొని స్నేహ సొసైటీ లోని విద్యార్థులతో కలిసి వేడుకలు నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అనంతరం విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించారు. అంతకుముందు విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో 19వ డివిజన్ కార్పొరేటర్ నాగోల్ల లక్ష్మీనారాయణ, నాయకులు మారావార్ కృష్ణ, బాబీ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# పంట పొలాలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి ఛత్రు నాయక్



**చిగురుమామిడి సెప్టెంబర్ 17(జనంసాక్షి):** కరీంనగర్జిల్లాచిగురుమామిడి మండల కేంద్రంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ ఛత్రు నాయక్ పలువురు రైతుల వ్యవసాయ క్షేత్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా వరి పంటలో ఎరువుల యాజమాన్యంపై రైతులకు ప్రత్యేక అవగాహన కల్పించారు.ప్రస్తుతం చిరుపొట్ట దశలో ఉన్న వరి పంటలకు తగిన మోతాదులో యూరియా, పొటాష్ ఎరువులను విధిగా వినియోగించాలని ఆయన రైతులకు సూచించారు. దీనివల్ల గింజ నాణ్యత, బరువు పెరగడంతో పాటు పంటకు రోగ నిరోధక శక్తి లభిస్తుందని వివరించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు తమ పరిధిలోని పంటలను నిరంతరం పరిశీలిస్తూ, రైతులకు అవసరమైన సూచనలు,సలహాలు అందించాలని ఆదేశించారు.డిజిటల్ క్రాప్ సర్వేను వేగవంతం చేయాలి.ప్రస్తుతం వ్యవసాయ శాఖ సర్వేయర్ల ద్వారా నిర్వహిస్తున్న రైతువారీ పంటల నమోదు(డిజిటల్ క్రాఫ్ట్ సర్వే) ప్రక్రియను ఆయన పరిశీలించారు.ఈ సర్వేను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రతి రైతుకు సంబంధించిన పంట వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా ఆన్లైన్లో కచ్చితంగా నమోదు చేయాలని సర్వేయర్లకు స్పష్టం చేశారు. అలాగే వ్యవసాయ విస్తరణ అధికారులు తమ క్లస్టర్ల పరిధిలో డిజిటల్ క్రాప్ సర్వేను వేగంగా పూర్తి చేసేలా పర్యవేక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తాటిపల్లి పున్నం చందర్ రెడ్డి మరియు వ్యవసాయ శాఖ సిబ్బంది,స్థానిక రైతులు పాల్గొన్నారు.

# గన్నేరువరంలో ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు



**గన్నేరువరం, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** గన్నేరువరం మండల కేంద్రంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు బీజేపీ మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు అరటి పండ్లు, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల్లో భాగంగా తిప్పర్తి నికేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే విశ్వకర్మ జయంతి సందర్భంగా విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.తిప్పర్తి నికేష్ మాట్లాడుతూ.. "దేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిపిన మహానాయకుడు ప్రధాని నరేంద్ర మోదీ. ఆయన జన్మదినాన్ని సేవా దినంగా జరుపుకోవడం మా అదృష్టం. మోదీ స్ఫూర్తితోనే మేము ప్రజా సేవలో ముందుంటాం. అలాగే తెలంగాణ విమోచన దినోత్సవం మన ఆత్మగౌరవానికి ప్రతీక" అని అన్నారు. బీజేపీ సీనియర్ నాయకులు ఏలేటి చంద్రా రెడ్డి మాట్లాడుతూ.. "ప్రధాని మోదీ పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోంది. పేదల సంక్షేమమే ధ్యేయంగా ఆయన పనిచేస్తున్నారు. విశ్వకర్మలు ఈ దేశ నిర్మాణానికి వెన్నెముక లాంటి వారు" అని అన్నారు. బీజేపీ యువ నాయకుడు అరికాంతం అనిల్ రెడ్డి మాట్లాడుతూ.." యువతకు మోదీ ఒక రోల్ మోడల్. ఆయన నాయకత్వంలో భారత్ యువ భారత్ గా మారుతోంది. విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని బీజేపీ ఎప్పటి నుండో పోరాడుతోంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు మచ్చ సాయి కృష్ణ,బీజేపీ సీనియర్ నాయకులు ఏలేటి చంద్రారెడ్డి,సందవేణి ప్రశాంత్ యాదవ్, చెక్కిళ్ల చంద్రయ్య, అరికాంతం అనిల్ రెడ్డి,మునిగంటి లింగయ్య,బట్ట సంపత్, కుర్ర హరీష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రధాని మోదీ పుట్టినరోజు సందర్భంగా దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు అందజేత

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 జనం సాక్షి:** భారత ప్రధాని, నవభారత నిర్మాణ యోధుడు, అలుపెరుగని ప్రజా సేవకుడు నరేంద్ర మోడీ పుట్టినరోజును పురస్కరించుకొని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు నెల రోజులపాటు వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్న నేపథ్యంలో గురువారం నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు అరవింద్ ధర్మపురి దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ దినసరి చర్యలో భాగంగా రోజుకి నాలుగు గంటల సమయం నిద్రపోయి మిగిలిన సమయం ప్రజలకు





సేవ చేయడానికి నిరంతరం తపించిపోయే నవభారత నిర్మాణ యోధుడు నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషకరమని గురువారం సాయంత్రం యావత్ భారత ప్రజానీక రాత్రి ప్రతి ఒక్కరు వారి ఇంటి వద్ద దీపాలు వెలిగించి ప్రధాని ఆయురారోగ్యాలతో విలసిల్లాలని ప్రార్థనలు పూజలు చేయాలని ఆయన ఆరోగ్యంగా ఉంటేనే భారతదేశం సుభిక్షంగా ఉంటుందని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులచారి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపిడి స్రవంతి రెడ్డి నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# జి ఓ ఎం ఎస్ నం 97పై స్పష్టత ఇవ్వాలి

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 జనం సాక్షి:**ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నిజామాబాద్‌కు చెందిన విద్యార్థులు మరియు తెలంగాణ పాలిటెక్నిక్ విద్యార్థుల జాయింట్ యాక్షన్ కమిటీప్రతినిధులు జిఓ ఎంఎస్ నం 97కు సంబంధించి పాలిటెక్నిక్ విద్యపై మరియు విద్యార్థుల భవిష్యత్తుపై దాని ప్రభావం గురించి తక్షణమే స్పష్టత ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వ సాంకేతిక విద్యా కమిషనర్‌ను డిమాండ్ చేశారు.నైపుణ్యాభివృద్ధి మరియు శిక్షణ విభాగం పరిధిలో పాలిటెక్నిక్ వ్యవస్థను పునర్వ్యవస్థీకరించడం లేదా విలీనం చేయడం గురించి సమగ్ర స్పష్టత లేకపోవడంపై విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.విద్యార్థుల సమస్యలను చర్చించేందుకు సాంకేతిక విద్యా కమిషనర్ మరియు సంబంధిత అధికారులతో ప్రత్యక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కమిటీ కోరుతోంది. అలాగే, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, నిజామాబాద్‌ను సందర్శించి విద్యార్థులతో నేరుగా మాట్లాడాలని కమిషనర్‌ను విజ్ఞప్తి చేశారు.సంతృప్తికరమైన స్పష్టత




లభించని నేపథ్యంలో, ప్రభుత్వం నుంచి స్పష్టమైన మరియు సంతృప్తికరమైన సమాధానం వచ్చే వరకు విద్యార్థులు శాంతియుతంగా తాత్కాలిక బహిష్కరణను ప్రకటించారు. ఇందులో భాగంగా మిడ్‌టర్మ్ పరీక్షల బహిష్కరణ,రెగ్యులర్ తరగతుల బహిష్కరణ,ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ హాజరు నమోదుబహిష్కరణ,ప్రభుత్వం నుంచి స్పష్టమైన సమాధానం వచ్చే వరకు ఈ బహిష్కరణ కొనసాగుతుందని విద్యార్థులు ప్రకటించారు .విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు వెంటనే చర్చలు ప్రారంభించాలని, విద్యార్థుల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలని, సాధారణ విద్యా కార్యకలాపాలు తిరిగి ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు.

# సిరికొండలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

**సిరికొండ సెప్టెంబర్ 17(జనం సాక్షి ):** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని సిరికొండ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిజాం పాలన నుంచి తెలంగాణ విముక్తి పొందిన చారిత్రక ఘట్టాన్ని స్మరించుకుంటూ, తెలంగాణ విమోచన కోసం పోరాడిన అమరవీరులు, ఉద్యమకారుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు .అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని సిరికొండ మండల ప్రాథమిక





ఆరోగ్య కేంద్రంలో పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. .ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుర్రం సంజీవరెడ్డి, నక్క రాజేశ్వర్, చింతకుంట రామస్వామి, తలకట్ల గంగారెడ్డి, ధర్పల్లి బాబురావు, చౌటుపల్లి ప్రభాకర్, లింబ గౌడ్, బందేల ధర్మపురి, రంజిత్ రెడ్డి, బచ్చు మారుతి, జంగం గంగాధర్, రాకేష్, దాసు, గ్యామా గంగాదాస్, దాసరి లింబాద్రి, సాయ గౌడ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞం మహోత్సవం



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 జనం సాక్షి:** భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కార్యక్రమం ఐడిఓసి కార్యాలయం నందు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ భుజంగరావు హాజరై, భగవాన్ శ్రీ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. విశ్వ బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ గీత, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారులు, విశ్వకర్మ కుల సంఘాల ప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మహిళ సంఘాలతో అవగాహన సదస్సు నిర్వహించిన సర్పంచ్



**ఇందల్వాయి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 జనం సాక్షి** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామంలోని మహిళా సమైక్య కార్యాలయంలో గ్రామ సర్పంచ్ లోకాని గంగమణి గంగారం అధ్యక్షతన గ్రామ అభివృధి మరియు స్థితి స్థాపకత ప్రణాళిక పైన అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.సదస్సు ముఖ్య ఉద్దేశం గ్రామం యొక్క సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపొందించడం. గ్రామంలోని మహిళా సమైక్య సభ్యులు వారి వారి జీవనం స్థితిగతులను త్వరలో చేపట్టబోయే ఇంటింటా సర్వే కార్యక్రమంలో పాల్గొని అన్ని విషయాలను సర్వే చేస్తున్న సీఐలకు సమాచారం అందించాలని సర్పంచ్ లోకాని గంగమణి గంగారం కోరారు. మీరు ఇచ్చిన సమాచారంతోనే భవిష్యత్తులో మన గ్రామానికి నిధులు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భరత్ సిసి ఉదయ్. మహిళా సంఘాల అధ్యక్షులు నాగమణి జక్కుల లక్ష్మి జక్కులక్షణ నాగమణి. సిఏ లు భాగ్య. శైలజ.వార్డు సభ్యులు స్రవంతి సౌజన్య. గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు పాల్గొన్నారు.

# మండల సాయి ఉతమ గణిత ఉపాధ్యాయునికి ఘనే సన్మానం

**చిగురుమామిడి సెప్టెంబర్ 17(జనంసాక్షి):**కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల స్థాయి ఉత్తమ గణిత ఉపాధ్యాయుడిగా ఎంపికైన ముదిమాణిక్యం జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీ చిట్యాల ముని ప్రసాద్ గారికి ఈరోజు ఘన సన్మానం



జరిగింది. గ్రామ సర్పంచ్ బోయిని రమేష్ గారి ఆధ్వర్యంలో పాఠశాల ప్రాంగణంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముని ప్రసాద్ గారు విద్యార్థులకు అందిస్తున్న విద్యా సేవలను, గణిత శాస్త్రంలో వారు చూపుతున్న ప్రతిభను ఈ సందర్భంగా పలువురు కొనియా డారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పూదరి పరశురాములు, వార్డు సభ్యులు వేల్పుల శ్రీకాంత్,జేరిపోతుల పరుశురాములు,ఫీల్డ్ అసిస్టెంట్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుమలత,ఉపాధ్యాయులు విద్యార్థులు ,గ్రామ ప్రముఖులు పాల్గొని ముని ప్రసాద్ గారిని శాలువాతో ఘనంగా సత్కరించారు.

## ఘనంగా విరాట్ విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహోత్సవం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17( జనం సాక్షి)కామారెడ్డి ఐడీఓసీ కార్యాలయ ప్రాంగణంలో గురువారం విరాట్ విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ నేరెళ్ల శారద ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ రాజేష్ చంద్ర, మున్సిపల్ చైర్పర్సన్ ఇప్ప ఉమారాణి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఎన్.వై. గిరి, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ రవితేజ తదితరులు విరాట్ విశ్వకర్మ భగవాన్కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విశ్వకర్మ భగవాన్ను సృష్టి, నిర్మాణం, శిల్పకళకు ప్రతీకగా భావిస్తారని తెలిపారు. సమాజంలో ఐక్యత, సోదరభావం, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు సాంప్రదాయ విలువలు, సంస్కృతిని భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. విశ్వబ్రాహ్మణ సమాజంలో విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహోత్సవానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు.కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి పి. నర్సయ్య, బీసీ నాయకులు శివరాములు, నాగరాజు, కొత్తపల్లి మల్లయ్య, విశ్వబ్రాహ్మణ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్‌లో ఎలక్ట్రిక్ బస్ ఢీకొని వృద్ధుడికి తీవ్ర గాయాలు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 జనం సాక్షి: నగరంలోని రైల్వే స్టేషన్ మార్గంలో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. గురువారం ఉదయం నిజామాబాద్ రైల్వే స్టేషన్‌కు వెళ్లే ప్రధాన మార్గంలో ఉన్న పోస్ట్ ఆఫీస్ ప్రాంతంలో వేగంగా వచ్చిన ఎలక్ట్రిక్ బస్సు రోడ్డు దాటుతున్న ఓ వృద్ధుడిని ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో వృద్ధుడికి తీవ్ర గాయాలయ్యాయి.సమాచారం అందుకున్న వెంటనే నిజామాబాద్ వన్ టౌన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రుడైన వృద్ధుడి పరిస్థితిని గమనించి, తక్షణ ప్రథమ చికిత్స నిమిత్తం జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు, బాధితుడి వివరాలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు. నగరంలో రద్దీగా ఉండే ప్రాంతంలో జరుగుతున్న ఇలాంటి రోడ్డు ప్రమాదాలపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు .వాహనాల వేగాన్ని నియంత్రించాలని కోరుతున్నారు.

## రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు సత్యశోధక్ విద్యార్థిని ఎంపిక



సిరికొండ, సెప్టెంబర్ 17 ( జనం సాక్షి ): తెలంగాణ సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మినీ స్టేడియంలో ఈ నెల 18 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ (అండర్-15) సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ బాలికల విభాగం పోటీలకు సత్యశోధక్ పాఠశాలకు చెందిన విద్యార్థిని ఎ. యుగేశ్వరి ఎంపికైంది.గత నెలలో సుద్దపల్లి గురుకుల పాఠశాలలో నిర్వహించిన ఎంపిక పోటీల్లో యుగేశ్వరి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించింది. ఈ సందర్భంగా గురువారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య యుగేశ్వరిని అభినందించి జ్ఞాపికను అందజేశారుపాఠశాల స్థాయి నుంచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం అభినందనీయమని, క్రీడలతో విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని పేర్కొన్నారు.రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన యుగేశ్వరిని ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు అనిల్, అనికేత్ తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాల విద్యార్థినికి వెటర్నరీ సీటు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 జనం సాక్షి:నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఇంగ్లీష్ మీడియం బైపీసీ చదివిన మలిహా ఉర్సన్ కు రాజేంద్రనగర్ లోని పీవీ నరసింహారావు వెటర్నరీ కళాశాలలో వెటర్నరీ సీటు లభించింది. 2024బి25 విద్యా సంవత్సరంలో కళాశాలలో చేరిన మలీహా ప్రతిభగల విద్యార్థిని అని ప్రిన్సిపల్ గంధం బుద్ధిరాజు అన్నారు. కళాశాల అధ్యాపక అధ్యాపకేతర బృందం తరపున గురువారం విద్యార్థిని నీ శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించారు.2024బి26 విద్య సంవత్సరంలో నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో చేరిన మలీహా ఎంసెట్ లో 4,122 ర్యాంక్ సాధించిందని ప్రిన్సిపల్ తెలియజేశారు. మలీహ ను ఆదర్శంగా తీసుకొని



కళాశాల విద్యార్థినిలు బాగా చదువుతూ మంచి ర్యాంకులు సాధించి భవిష్యత్తులో స్థిరపడాలని ఉద్బోధించారు.భవిష్యత్ లో మంచి వెటర్నరీ డాక్టర్ గా మూగ జీవాలకు వైద్య సేవలను అందించాలని ప్రిన్సిపల్ గంధం బుద్ధిరాజ్ ఆకాంక్షించారు. విద్యార్థిని మలిహా మాట్లాడుతూ తన అభ్యున్నతికి కృషి చేసిన ప్రిన్సిపాల్ కు, అధ్యాపక బృందం మంజులవాని (కెమిస్ట్రీ) , మురళి (ఫిజిక్స్) , అర్చన (జువలాజి), అర్చన(బోటనీ) కృతజ్ఞతలు తెలిపారు. తనను ప్రోత్సహించిన అధ్యాపకులు మహమ్మద్ ఫరీస్ ఉద్దీన్(కెమిస్ట్రీ), షాజియా బాదర్(ఫిజిక్స్),అనిస్ ఫాతిమ(జూలజి), సురయా ఆఫ్రిన్ (బోటనీ), ఫహీం ఉద్దీన్ (ఎకనామిక్స్) లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుల సంఘం అధ్యక్షులు నర్సయ్య, కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ చిగురుమామిడి మండల ఇన్చార్జిగా కూన కృష్ణంరాజు నియామకం

చిగురుమామిడి సెప్టెంబర్ 17(జనంసాక్షి):ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ (ఏఐవైఎఫ్ )చిగురుమామిడి మండల ఇన్చార్జిగా ఇందుర్తి గ్రామానికి చెందిన ప్రముఖ యువజన నాయకుడు కూన కృష్ణంరాజు నియమితులయ్యారు.ఈ మేరకు సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందే స్వామి,సిపిఐ మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మారెడ్డి లు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఏఐవైఎఫ్ బలోపేతానికి,యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృష్ణంరాజు నిరంతరం కృషి చేస్తారనే నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించినట్లు పేర్కొన్నారు .మండలంలోని నిరుద్యోగ, యువజన సమస్యలపై పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని వారు



స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కూన కృష్ణంరాజు మాట్లాడుతూ భగత్ సింగ్ కలలుగన్న దేశం సాధించడమే లక్ష్యంతో పనిచేస్తామని,యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామన్నారు.తన నియామకానికి సహకరించిన ఏఐవైఎఫ్ జిల్లా,మండల నాయకత్వానికి కూన కృష్ణంరాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా,మండలాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు శ్రమిస్తానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.తన నియామకానికి సహకరించిన కాంతాల శ్రీనివాస్ రెడ్డి,అందె చిన్నస్వామి,బూడిద సదశివ,పైడిపెల్లి వెంకటేష్ గౌడ్,ఎండీ ఉస్మాన్ పాషాలకు ధన్యవాదములు తెలిపారు,కృష్ణంరాజు నియామకం పట్ల మండలంలోని పలు గ్రామాల్లో యువకులు స్వీట్లు పంపిణీ చేసి హర్షం వ్యక్తం చేశారు.

## అన్ని గణేష్ మండపాలను జియో ట్యాగింగ్ కి అనుసంధానం

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 జనం సాక్షి:నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు పరిధిలోని నిజామాబాద్ ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలలో గణేష్ మండపాల పై పోలీసుల నిఘా వ్యవస్థ పటిష్టంగా కొనసాగుతుందని నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య తెలియజేశారు.గత నాలుగు రోజుల క్రితం ప్రారంభమయిన గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేష్ మండపాలతో పాటు వాటి పరిసరా ప్రాంతాల్లోను ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు కార్యచరణ ప్రణాళికతో పోలీస్ కమీషనరేటు పరిధిలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలకు పోలీస్ భద్రత కల్పించడం జరుగుతుందని నిజామాబాద్ పోలీస్ కమీషనర్ తెలియజేశారు.నిజామాబాద్ కమీషనరేటు పరిధిలో మొత్తం 5681 గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో నిజామాబాద్ డివిజన్ పరిధి లో 2545 విగ్రహాలు. ఆర్మూర్ డివిజన్ పరిధిలో 1959 విగ్రహాలు, బోధన్ డివిజన్ పరిధిలో 1177 విగ్రహాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాలకు భద్రత కల్పించడం కోసం వ్యూహాత్మకమైన చర్యలు చేపట్టడం జరుగుతుంది .ఆన్ లైన్ ద్వారా గణేష్ మండపాల రిజిస్ట్రేషన్ ఫ్రెండ్లీ పోలీసింగ్ లో భాగంగా ప్రజలకు మరింత మెరుగైన సేవలందించే దిశగా విగ్రహాల ఏర్పాటు కు అవసరమయిన పోలీస్ అనుమతుల కై గణేష్ నవరాత్రి నిర్వహాకులు సంబంధిత పోలీస్ స్టేషన్ వెళ్లకుండా ఆన్లైన్ విధానం ద్వారా దరఖాస్తు చేసుకున్న గణేష్ నవరాత్రి నిర్వహాకుల కు విగ్రహ ఏర్పాటుకు స్థానిక పోలీసులు అనుమతులను మంజూరు చేయడం జరిగిందని అన్నారు.ప్రతి గణేష్ విగ్రహాన్ని జియో ట్యాగింగ్ కు అనుసంధానం పోలీసులు గణేష్ మండపాలకు భద్రత కల్పించడంలో భాగంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన ప్రతి గణేష్ విగ్రహాన్ని



జియో ట్యాగింగ్ కు అనుసంధానం చేయడం జరిగిందని,ఇందుకోసం పోలీస్ స్టేషన్ పరిధిలో సెక్టార్ ల వారి పెట్రోలింగ్ నిర్వహించే బ్లూకోర్ట్స్ సిబ్బంది తమ సెక్టార్ పరిధిలోని గణేష్ నవరాత్రులు నిర్వహించే గణపతి మండపాలను క్షేత్ర స్థాయిలో సందర్శించి వారి వద్దనున్న ట్యాబ్ ల ద్వారా సంబంధిత గణేష్ మండపాల చిత్రాలను తీసుకోవడంతో పాటు మండపాల నిర్వాహకులకు సంబందించి పూర్తి సమాచారాన్ని సేకరించి పోలీస్ వెబ్ అప్లికేషన్ ద్వారా క్షేత్ర స్థాయిలో జియో ట్యాగింగ్ కు అనుసంధానం చేయడం జరుగుతుంది.ఇప్పటి వరకు నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు పరిధిలో మొత్తం 5681 గణేష్ విగ్రహాలను జియో ట్యాగింగ్ కు అనుసంధానం చేయడం జరిగింది. ఇందులో నిజామాబాద్ డివిజన్ పరిధిలో 2545 , ఆర్మూర్ డివిజన్ పరిధిలో 1959, బోధన్ డివిజన్ పరిధిలో 1177 విగ్రహాలను జియో ట్యాగింగ్ చేయడం జరిగింది. ముఖ్యంగా ఈ జియో ట్యాగింగ్ చేయడం ద్వారా పోలీస్ స్టేషన్ల వారిగా స్టేషన్ అధికారులు , సిబ్బందికి విగ్రహాల సంబంధించిన పూర్తి సమాచారం అందుబాటులో వుండటంతో పాటు గణేష్ మండపాల వద్ద ఏదైనా సమస్య తలేత్తినప్పుడు సంఘటన స్థలానికి స్థానిక పోలీసులు త్వరితగతిన చేరుకునేందుకు అవసరమైన మార్గాలను గుర్తించడం సులభం అవుతుంది.24 గంటలు బ్లూకోర్ట్స్ సిబ్బంది పర్యవేక్షణ ఏర్పాటు చేసిన గణేష్ మండపాలకు కల్పిస్తున్న భద్రతలో భాగంగా సెక్టార్ వారిగా విధులు నిర్వహించే బ్లూ కోర్ట్స్ మరియు పెట్రో కార్ సిబ్బంది ప్రతిరోజు మూడు షిఫ్టుల వారిగా మూడు పర్యాయాలు మండపాలను సందర్శించి అక్కడి పరిస్థితులపై అధ్యాయం చేస్తూ భద్రత విషయంలో నిర్వాహకులకు సూచనలు చేస్తూ మండపాల వారిగా జారీ చేసినా పాయింట్ బుక్కు లో సెక్టార్ పోలీసు సిబ్బంది సంతకము చేయడం జరుగుతుంది.నిమజ్జనానికి సి.సి కెమెరాల ఏర్పాట్లు నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు పరిధిలోని ముఖ్యమైన ప్రాంతాలలో సి.సి కెమెరాల ఏర్పాటు చేయడం జరిగింది. నిజామాబాద్ లో ప్రధానంగా గణేష్ నిమజ్జనం రూట్ లో దాదాపు 100 సి.సి కెమెరాల ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కెమెరాలు ఐ.పి టెక్నాలజీ తో రూపొందించడం జరిగింది. ఈ కెమెరాలు పూర్తిగా పోలీస్ కమీషనర్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానం చేయడం జరిగింది. ఈ సి.సి టివిలు 24 x 7 ప్రకారంగా పూర్తిగా సిబ్బంది పర్యవేక్షణలో ఉంటుందని తెలియజేశారు.

# ఘనంగా ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు

**కరీంనగర్, క్రైమ్ సెప్టెంబర్ 17 ( జనంసాక్షి )** :భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని కరీంనగర్ నగరపాలక సంస్థ 29వ డివిజన్ కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్ ఆధ్వర్యంలో కిసాన్‌నగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్ పెన్నులను పంపిణీ చేశారు. విద్యార్థులకు ఉత్సాహాన్ని నింపేలా ఈ సేవా కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావులు మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ దేశాభివృద్ధికి, పేదల సంక్షేమానికి అంకితమై పని చేస్తున్నారన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి, విద్యారంగ బలోపేతానికి ప్రధాని మోదీ తీసుకుంటున్న చొరవ ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు.పుట్టినరోజు వేడుకలను కేవలం ఆర్భాటాలకు పరిమితం చేయకుండా, విద్యార్థులకు అవసరమైన నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ చేయడం



ద్వారా కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్ గొప్ప సేవాభావాన్ని చాటుకున్నారని ప్రశంసించారు. విద్యార్థులు చిన్నతనం నుంచే లక్ష్యాలను ఏర్పరచుకుని కష్టపడి చదువుకోవాలని, దేశ భవిష్యత్తులో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బోయినపల్లి ప్రవీణ్ రావు , కార్పొరేటర్ ఏపీపీ చంద్ర బీజేపీ నాయకులు బండిపల్లి సంజీవ్, గాలి సురేష్, సతీష్, నాగేంద్ర, మధు, రాజు, భాను, శేషిధర్, వేణు, పవన్, సాయి వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులను ఘనంగా సన్మానించిన సర్పంచ్

**ఇల్లంతకుంట, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** ఉద్యమ స్ఫూర్తితో ఇల్లంతకుంట గ్రామంలో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇల్లంతకుంట గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మామిడి రాజు జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు.తెలంగాణ ఉద్యమంలో పాల్గొని రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులను గుర్తించి ప్రత్యేకంగా ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మామిడి రాజు ఉద్యమకారులను శాలువాలతో ఘన ంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు చేసిన పోరాటాలు, త్యాగాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని ఆయన పేర్కొన్నారు. ఉద్యమకారులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఇల్లంతకుంట మండల అధ్యక్షులు బట్టి చంద్రమౌళి, బొల్లం



కనకయ్య, ఆవుల బాలయ్య, జ్ఞానేశ్వర్, శంకర్, మోబిన్, సలీం, నరసింహారెడ్డి తదితర ఉద్యమ కారులు పాల్గొన్నారు.అలాగే గ్రామపం చాయతీ పాలకవర్గ సభ్యులు, వార్డు సభ్యులు, మహిళా వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, మహిళలు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, సీఏలు, ఇతర మహిళా మణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి, పంచాయతీ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. సెప్టెంబర్ 17 సందర్భంగా తెలంగాణ ఉద్యమ కారులను సన్మానించడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఇల్లంతకుంట గ్రామ ప్రజలందరికీ సర్పంచ్ మామిడి రాజు తెలంగాణ ఉద్యమ నమస్కారాలు తెలిపారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 17 (జనంసాక్షి)** :కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు, దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్సవ వేడుకలు, విశ్వకర్మ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా, వైభవంగా నిర్వహించారు. కరీంనగర్లో జరిగిన వేడుకలకు బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా కరీంనగర్లోని పార్లమెంట్ కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. నిజాం రజాకారుల రాక్షస పాలన నుండి తెలంగాణ ప్రజలకు విముక్తి లభించిన చారిత్రక దినం సెప్టెంబర్ 17 అని ఆయన గుర్తుచేశారు. ఎంతో మంది అమరుల త్యాగాల ఫలితంగానే విముక్తి సాధ్యమైందని, నాటి పోరాటయోధులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అధికారికంగా విమోచన దినోత్సవాన్ని నిర్వహిస్తున్న, రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధిక ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకల ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేయర్ కోలగని శ్రీనివాస్ ఆధ్వర్యంలో నగరంలోని శ్రీ మహాశక్తి దేవాలయంలో ఆయుష్షు హోమం, గణపతి హోమం ప్రత్యేక పూజలు జరిగాయి. ప్రధాని మోదీ జన్మ దినోత్సవాన్ని



పురస్కరించుకొని జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం మాట్లాడుతూ... దేశ ప్రజల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించి, దేశానికి మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ దేశాల సరసన అగ్రగామిగా నిలుస్తోందని కొనియాడారు.ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుల ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలు బిజెపి ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో గురువారం రోజున కరీంనగర్లో విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రామిక లోకానికి ఆరాధ్య దైవమైన భగవాన్ విశ్వకర్మ జయంతి సందర్భంగా దేశంలోని సమస్త కార్మిక లోకానికి, చేతివృత్తిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. దేశ నిర్మాణంలో శిల్పులు, చేతివృత్తి నిపుణుల పాత్ర ఎనలేనిదన్నారు. ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యదర్శి అడిచర్ల రాజు మాట్లాడుతూ... సమాజానికి విశ్వకర్మలు దిక్సూచిగా ఉన్నారని, విశ్వకర్మలు లేని సృష్టి లేదన్నారు. ఈ వేడుకల్లో మేయర్ కోలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, పార్లమెంటు కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, బిజెపి సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాసరావు, కార్పొరేటర్ లు బండ రమణారెడ్డి , బండారి వేణు , ఎన్నం ప్రకాష్, కర్రే అనిల్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు మోతే గంగారెడ్డి, ఆడిచర్ల రాజు, పుప్పాల రఘు, కనుమల్ల గణపతి, కటకంలోకేష్, జాన పట్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సాతారం లో తెలంగాణ యోజన దినోత్సవం వేడుకలు



**మల్లాపూర్ సెప్టెంబర్17 (జనం సాక్షి)** మండలంలోని సహకారం గ్రామంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను గ్రామపంచాయతీ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పోతవేణి నారాయణ గౌడ్ జాతీయ పథకాన్ని ఆవిష్కరించి వందనం సేసి,స్వీట్లు చేశారు .ఈ కార్యక్రమం ఉప బేతి జగన్ రెడ్డి, కార్యదర్శి వినోద్, వార్డ్ సభ్యులు, ఓల్లెపు పోసలు,ఆర్మూర్ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు, న్. శ్రీహరి, భూమేష్, అంగన్వాడీ టీచర్స్ మమతా రాణి, అన్నపూర్ణ, వనిత, ఆశ వర్కర్లు , విద్యార్థి విద్యార్థులు ,గ్రామ పెద్ద పక్షులు నాయకులు పాల్గొన్నారు.

# పాము కాటుతో గేదె మృతి



**గంభీరావుపేట సెప్టెంబర్ 17 జనం సాక్షి;** రాజన్న సిరిసిల్ల జిల్లా పేట మండల కేంద్రానికి చెందిన రైతు మేళ్ల సాయిలుకు చెందిన పాడి గేదె పాము కాటుతో మృతి చెందింది. గేదెను వెటర్నరీ వైద్యుడికి చూపించగా పాము కాటుతోనే మృతి చెందినట్లు నిర్ధారించినట్లు రైతు తెలిపారు. మృతి చెందిన గేదె విలువ సుమారు రూ.60 వేల వరకు ఉంటుందని పేర్కొన్నారు. పాడి గేదె మృతితో రైతు కుటుంబానికి ఆర్థికంగా నష్టం వాటిల్లిందని తెలిపారు. ప్రభుత్వం స్పందించి నష్టపోయిన రైతుకు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని బాధిత రైతు కోరారు.

# విశ్వకర్మ జయంతి వేడుకలు



**ముస్తాబాద్ సెప్టెంబర్ 17 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో విశ్వకర్మ జయంతి సందర్భంగా విశ్వకర్మ ఐక్య సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమం లో విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు రుద్రోజూ సాయికుమార్ ఉపాధ్యక్షులు సద్గుణాచారి, కార్యదర్శి నరసింహ చారీ క్యాషియర్ కొత్తపల్లి శ్రీనివాస్ చారి మరియు విషయకర్మ సంఘం సభ్యులు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమనికి ముఖ్య అతిథులు గా గ్రామ సర్పంచ్ శంకర్ గారు మరియు ఉపసర్పంచ్ దగ్గు భవిత నవీన్ గారు మరియు పాలకవర్గం మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## పెద్ద కొడప్గల్ లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

**పెద్ద కొడప్గల్ సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం, గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ రాజశేఖర్, సర్పంచ్ విజయలక్ష్మి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. 'వందేమాతరం', 'జనగణమన', 'జయ జయహే తెలంగాణ' గీతాలను సామూహికంగా ఆలపించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ షరీఫ్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రామ్ పటేల్, ఉప సర్పంచ్ నాగరాజు, రెవెన్యూ, పోలీస్, జీపీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా పాలన దినోత్సవం

**గంభీరావుపేట, సెప్టెంబర్ 17 జనం సాక్షి:**మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏఎంసీ చైర్మన్ కొమురిశెట్టి విజయ తిరుపతి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రక ఘట్టాన్ని స్మరించుకోవాలని అన్నారు.తెలంగాణ ప్రజలు సాగించిన పోరాటాలు, చేసిన త్యాగాలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.దేశ సమైక్యత, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ పాతూరి అంజిరెడ్డి, కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.జిల్లా నాయకులు గాండ్ల బాలలక్ష్మి, మల్యాల రాజ్వీర్ సీనియర్, కొమిరిశెట్టి తిరుపతి తదితరులు హాజరయ్యారు.నాయకులు లక్ష్మీనారాయణ గౌడ్, అక్కపెల్లి బాలయ్య, దేశెట్టి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.ఏఎంసీ డైరెక్టర్లు గెరుగంటి రాజనర్సు, కోట లింగం, శివంది శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు జాతీయ జెండాకు గౌరవం తెలిపారు.విమోచన దినోత్సవ స్ఫూర్తితో దేశ ఐక్యత, అభివృద్ధికి పాటుపడాలని నాయకులు పిలుపునిచ్చారు.



# పేదల సొంతింటి కల కాంగ్రెస్ తోనే సాధ్యం

**కమ్మర్పల్లి సెప్టెంబర్ 17(జనంసాక్షి)** పేదల సొంతింటి కల కాంగ్రెస్ తోనే సాధ్యమని పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ మెంబర్ బాస వేణుగోపాల్ యాదవ్ అన్నారు.గురువారం రోజున హాస కొత్తూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను గ్రామ సర్పంచ్ నలిమేల గంగారెడ్డి, పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ మెంబర్ బాస వేణు గోపాల్ యాదవ్ లబ్ధిదారులకు అందజేశారు. టిపిసిసి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి రెండేళ్లు పూర్తి చేసుకున్న బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.పోషణ మేళ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎన్నిక మనోహర్ పంచాయతీ కార్యదర్శి నల్లగట్టి నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎడ్ల శ్రీకాంత్,జిల్లా నాయకులు పడిగేల ప్రవీణ్,వార్డ్ సభ్యులు కుందేటి శ్రీనివాస్,కల్లెడ కాశవ, కన్నడ రాణి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు గోపిడి లింగారెడ్డి,మెదిని శ్రీధర్, కల్లెడ లలిత, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బంగ్లా లింబాద్రి, అందేటి రమేష్,అనిత,అంజనీ దేవి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జెండా ఎగరవేస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**చొప్పదండి, సెప్టెంబర్ 17( జనం సాక్షి):** ప్రజా సంక్షేమ ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు.ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు జాతీయ జెండాను ఆయన ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17వ తేదీకి ఎంతో ప్రాముఖ్యత ఉందని,ఈ రోజును రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా "ప్రజా పాలన దినోత్సవం"గా నిర్వహిస్తోందని ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా సాగిన పోరాటాల స్ఫూర్తి ఎందరో అమరవీరుల త్యాగ ఫలితంగానే నేడు ప్రజాస్వామ్య బద్ధమైన పాలన సాగుతోందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, అభివృద్దే లక్ష్యంగా పారదర్శక పాలనను అందిస్తూ ప్రజల ముంగిటకే సంక్షేమ పథకాలను చేరవేస్తోందని ముఖ్యంగా మన చొప్పదండి నియోజక వర్గం లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు, సంక్షేమ పథకాలు అందేలా తాము నిరంతరం కృషి చేస్తున్నామని తెలియజేశారు తదుపరి చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (గ్రామాజా) లో ప్రజా పాలన విజయోత్సవ సంబరాల్లో భాగంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్ చొప్పదండి సింగిల్ విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ,మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ లు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమం లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సింగిల్ విండో వైస్ చైర్మన్ నిజనపురం చందు, వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస – గంగయ్య గౌడ్, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పురం రాజేశం,మున్సిపల్ కౌన్సిలర్స్ గుర్రం సుజీత్ రెడ్డి, ముద్దం రాజేశ్వరి తిరుపతి గౌడ్, పిట్టల వెంకటేష్, వడ్లూరి అనుష శ్యామ్ సుందర్, కనుమల్ల రాజశేఖర్,సర్పంచులు కర్రే ప్రేమలత శ్రీనివాస్, చోక్కల్ల తిరుపతి, గన్ను శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ వైస్ చైర్మన్ మునిగాలరాజేందర్,నాయకులు మునిగాల చందు,ముద్దసాని రంగన్న,ఎన్నం మనోహర్, నేరుమాట్ల మల్లేశం, కొత్తూరి శంకర్,ఈర్ల స్వామి, పేరుమండ్ల రవీందర్,మావురపు రాములు, పత్తిపాక నరేష్, చుప్ప శ్రీనివాస్,గన్ను సంతోష్ రెడ్డి, గజంగి రాములు, గడమళ్ళ గంగారాం,సత్తు శ్రీనివాస్,నూనె చందు, మారు తిరుపతి రెడ్డి, కొట్టే చందు,జక్కుల అనిల్ కుమార్,మారం శ్రీనివాస్ ఉప సర్పంచులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,స్థానిక ప్రజాప్రతినిధులు, సింగిల్ విండో పాలక వర్గం,మార్కెట్ కమిటీ పాలక వర్గం,గ్రామ శాఖ అధ్యక్షులు ,నాయకులు,కార్యకర్తలు,వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## కరీంనగర్ బస్‌స్టేషన్‌లో తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవం



**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 17, ( జనం సాక్షి )**తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ డా. బీఆర్ అంబేద్కర్ బస్‌స్టేషన్ ఆవరణలో గురువారం వేడుకలు నిర్వహించారు. కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పగిడిమర్రి సోలమన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు .కార్యక్రమంలో కరీంనగర్ జోన్ జోనల్ విజిలెన్స్ అధికారి టి. భాగ్రావు, డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్స్) ఎస్. భూపతి రెడ్డి, విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ ఎం. రవీందర్, పర్సనల్ ఆఫీసర్ ఎం. సంపత్‌కుమార్, సూపర్‌వైజర్లు శ్రీధర్, కిరణ్, వేణు గోపాల్, గీతాకృష్ణ, బస్‌స్టేషన్ మేనేజర్ జి.పి. సింగ్‌తో పాటు జోనల్, రీజినల్ మేనేజర్ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ సంత్ సేవాలాల్ మాజీ సీఎం కేసీఆర్ చిత్రపటలకు పాలాభిషేకం



**రుద్రంగి సెప్టెంబర్ 17 (జనం సాక్షి)**రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలోని ఉమ్మడి మానాల గిరిజన తండాల్లో మాజీ సీఎం కేసీఆర్ మరియు సేవాలాల్ మహరాజ్ చిత్రపటలకు గిరిజనులు అలాగే బిఆరెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆరెస్ పార్టీ మండల అధ్యక్షుడు దెగవత్ తిరుపతి మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర తొలి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజన బంధవుడు అని అన్నారు.గిరిజన రైతులకు పొడు భూముల పట్టాలు పంపిణీ చేశారని అన్నారు.గిరిజనులను అన్ని విధాలుగా అదుకొని అండగా ఉంటూ అభివృద్ధి చేసిన సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.బిఆరెస్ ప్రభుత్వ పాలనలో తండాలు అభివృద్ధి చెందయని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆరెస్ నాయకులు తండాల ప్రజలు పాల్గొన్నారు.

## జనసేన కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవం



**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 17, ( జనం సాక్షి)**తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ విమోచన కోసం పోరాడిన సమరయోధులను స్మరించుకుంటూ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం జాతీయ జెండా ఆవిష్కరించారు. పొన్నాల తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి జనసేన పార్టీ జిల్లా నాయకులు బేతి మహేందర్‌రెడ్డి, కందుల రాజిరెడ్డి, కాస రాజు పటేల్ ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.కార్యక్రమంలో జనసేన కరీంనగర్ మున్సిపల్ కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థులు జంగా మహేష్, వీర్ల శ్రీనివాసరావు, అంబాలా సృజన్‌కుమార్, కిషోర్, కందికట్ల స్వరూపతో పాటు జనసేన నాయకులు చిట్టి ఉదయ్‌కుమార్‌రెడ్డి, పాతూరి వేణుగోపాల్‌రెడ్డి, గాలిపెల్లి కుమార్, వీర మహిళలు గుండా శకుంతల, రాగుల శిరీష, కుంట సుజాత, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# విశ్వకర్మ జయంతి సందర్భంగా క్యాన్సర్ రోగులకు పండ్ల పంపిణీ

**కరీంనగర్, క్రైమ్ సెప్టెంబర్ 17 ( జనంసాక్షి )** :విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ఆధ్వర్యంలో గురువారం చెల్మెడా ఆనందరావు ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, బొమ్మకల్, కరీంనగర్లో క్యాన్సర్ రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని క్యాన్సర్ విభాగంలో చికిత్స పొందుతున్న రోగులకు తాజా పండ్లను పంపిణీ చేసి, వారికి ఆత్మీయత, ధైర్యం మరియు మానవతా సహకారాన్ని అందించారు. అనంతరం రోగుల సేవలో నిరంతరం కృషి చేస్తున్న వైద్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లయన్ సింగమరాజు, మ్యాడం శివకాంత్ పటేల్ ప్రెసిడెంట్ , లయన్స్ క్లబ్ అఫ్ కరీంనగర్ బట్టు వినోద్ పటేల్ మెతుకు కృష్ణ చైతన్య,ఐత సూరజ్ కోలా అన్నారెడ్డితదితరులు పాల్గొన్నారు.వైద్య సేవలకు గుర్తింపుగా డా. ఎజిలరసి రవీంద్రన్, డాక్టర్ పెద్ది రజిత, డా. ప్రశాంత్ కుమార్లను సన్మానించారు. ఈ



సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ఆరోగ్య సేవలతో పాటు అవసరమైన వారికి మానవతా దృక్పథంతో సహాయం చేయడం లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ప్రధాన లక్ష్యాలలో ఒకటని తెలిపారు. క్యాన్సర్ రోగులకు పండ్ల పంపిణీ ద్వారా వారికి మానసికంగా ధైర్యాన్ని అందించడంతో పాటు సమాజంలో సేవాభావాన్ని పెంపొందించడమే కార్యక్రమం ఉద్దేశ్యమని పేర్కొన్నారు.లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్చేపట్టిన ఈ సేవా కార్యక్రమం రోగులు, ఆత్మీయతను పెంపొందించింది

# మంథని పట్టణ అభివృద్ధి శ్రీధర్ బాబు ధ్యేయం

**మంథని, సెప్టెంబర్ 17, ( జనంసాక్షి )** : పెద్దపల్లి జిల్లా మంథని పట్టణ అభివృద్ధి మంత్రి శ్రీధర్ బాబు ధ్యేయమని మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సయేందర్ రెడ్డి తెలిపారు. గురువారం పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను మున్సిపల్ కమిషనర్ మనోహర్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రోడ్డు విస్తరణలో భాగంగా జరుగుతున్న పనుల్లో నష్టపోతున్న వారిని సంప్రదించి పనులు ముందుకు తీసుకెళ్లాలని తమకు మంత్రి శ్రీధర్ బాబు గారి సూచించారని వారు తెలిపారు. అభివృద్ధి పనుల్లో ఎక్కడ కూడా పక్షపాత వైఖరి అవలంబించవద్దని మంత్రి సూచించినట్లు మూల మలుపుల వద్ద అలాగే నాలుగు రోడ్లు కలిసే ప్రాంతం విస్తారంగా ఉండాలని ప్రణాళికలను



రూపొందించినట్లు వారు వివరించారు. గతంలో రోడ్లు చిన్నగా ఉండడంతో రోడ్డు పక్కనే కరెంటు స్తంభాలు ఏర్పాటు చేయడం మూలంగా అనేక ప్రమాదాలు జరిగేవి. ప్రస్తుతం జరుగుతున్న విస్తరణ పనుల్లో అవసరం అయిన చోట్ల నూతన స్తంభాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పదో వార్డ్ కౌన్సిలర్ పెంటరి రాజు తో పాటు గ్రామస్తులు మహావాది విజయ్ కుమార్, రంగి అమర్నాథ్, జక్కం రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## కవర్లు కప్పుకొని గుడిసెల్లో ఉంటున్న నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

**కమాన్ పూర్, సెప్టెంబర్ 17, (జనంసాక్షి)** : కవర్లు కప్పుకొని గుడిసెల్లో నివాసం ఉంటున్న నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి వారి సొంతింటి కలను నిజం చేసి, ప్రజా ప్రభుత్వ, మంత్రి శ్రీధర్ బాబు ఆశయాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని కమాన్ పూర్ సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు డిమాండ్ చేశారు. గురువారం పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం మీటింగ్ హాల్ లో మండల ప్రత్యేక అధికారి, పెద్దపల్లి జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ప్రవీణ్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో భాస్కర్ రావు మాట్లాడుతూ.. కమాన్ పూర్ మండల కేంద్రంలో కవర్లు కప్పుకొని గుడిసెల్లో నివాసం ఉంటున్న నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రెండో విడతలోనైనా వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం ఎంపీడీవో ప్రియాంక మాట్లాడుతూ.. ఇందిరమ్మ లబ్ధిదారుల జాబితా తమ చేతుల్లో లేదని.. మంత్రి పిఏ నుంచి వచ్చిన జాబితానే ఫైనల్ అని, ఆ జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే విచారణ చేసి వారిని తొలగించడం తప్ప.. తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తే పూర్తి అధికారాలు తమకు లేవని స్పష్టం చేశారు. అనంతరం భాస్కరరావు మాట్లాడుతూ... బిపిఎల్ లో ఉన్న ఇందిరమ్మ కుటుంబాల జాబితా తమకు అప్పగిస్తే అందులో నుంచి కవర్లు కప్పుకొని గుడిసెల్లో ఉంటున్న నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యేలా



మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. గుండారం గ్రామంలో ఇప్పటివరకు ఒక్క ఇందిరమ్మ ఇల్లు కూడా మంజూరు కాలేదని, తమ గ్రామంలో పేదలు ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎదురుచూస్తున్నారని వెంటనే ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. గుండారం ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ టీచర్ లేక విద్యార్థులకు సరైన విద్య అందడం లేదని ఇంగ్లీష్ టీచర్ ను వెంటనే భర్తీ చేయాలని గుండారం సర్పంచ్ జంగిలి పోచాలు డిమాండ్ చేశారు. అలాగే గుండారంలో 250 మంది ఉపాధి హామీ కూలీలకు మూడు వారాల వేతనాలు పెండింగ్ ఉన్నాయని వాటిని వెంటనే చెల్లించేలా చర్యలు చేపట్టాలని గుండారం సర్పంచ్ పోచాలు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఇందిరమ్మ ఇళ్ల స్లాబ్ 750 స్క్వేర్ ఫీట్ల కంటే ఎక్కువ ఉంటే బిల్లు రావడం లేదని, 950 వెయ్యి ఫీట్ల వరకు స్లాబ్ ఏరియా ఉన్నా కూడా బిల్లులు ఇచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కమాన్ పూర్ గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. రొంపి కుంట గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ ను తొలగిస్తూ గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానం చేయడం జరిగిందని అతని స్థానంలో మరొకరిని నియమించి ఉపాధి పనుల నిర్వహణలో ఇలాంటి ఆటంకాలు కలగకుండా చర్యలు చేపట్టాలని గ్రామ సర్పంచ్ గుమ్మడి శ్రీనివాస్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఇంకా ఈ సర్వసభ్య సమావేశంలో ఇందిరమ్మ ఇండ్ల తో పాటు విద్య, విద్యుత్, వైద్యం, మాతా శిశు సంక్షేమం,పంచాయతీరాజ్, రెవెన్యూ, మత్స్య, ఫారెస్ట్, మిషన్ భగీరథ, ఎక్సైజ్ తదితర శాఖలపై సమీక్ష జరిపారు. ఈ సర్వసభ్య సమావేశంలో ఎంపీడీవో ప్రియాంక, తాసిల్దార్ వాసంతి, ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు, ఆయా శాఖల మండల స్థాయి అధికారులు, ఆయా గ్రామాల సర్పంచ్ లు పాల్గొన్నారు.

## చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరచాలి



**ఆర్మూర్,సెప్టెంబర్ 17(జనంసాక్షి)**:ఆర్మూర్ పట్టణ పరిధిలోని మామిడిపల్లిలో ఉన్న నలంద హైస్కూల్లో 70వ ఆర్మూర్ అర్బన్ మండల స్థాయి క్రీడా పోటీల ముగింపు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి పి. అశోక్ కుమార్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడల ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా ప్రతిభ కనబరచాలన్నారు. 70వ ఆర్మూర్ అర్బన్ మండల స్థాయి క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించిన నలంద హైస్కూల్ యాజమాన్యాన్ని డీఈవో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా నలంద యాజమాన్యం మాట్లాడుతూ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించిన వివిధ పాఠశాలల విద్యార్థులను అభినందించారు. అలాగే పోటీలకు సహకరించిన అన్ని పాఠశాలల పీడీలు,పీఈటీలు, ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రవీందర్,ఆర్మూర్ అర్బన్ మండల పరిధిలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,పీడీలు, పీఈటీలు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం సంబరాలు



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 జనం సాక్షి**: నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో గురువారం ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన ఆయన, జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని వివరించారు. ఈ వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతి రెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, అదనపు కలెక్టర్ భుజంగరావు, అదనపు డీసీపీ శుభం నగ్రాలే, డీఆర్ఓ గీత, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ ఆర్కల నర్సారెడ్డి, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు ప్రేమలత అగర్వాల్, నిజామాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నగేష్ రెడ్డి, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

కమాన్ పూర్, సెప్టెంబర్ 17, (జనంసాక్షి) : భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ పుట్టినరోజు వేడుకలను కమాన్ పూర్ మండల కేంద్రంలో గురువారం బీజేపీ మండల శాఖ అధ్యక్షులు కొయ్యడ సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు మచ్చగిరి రాము, సీనియర్ నాయకులు మట్ట శంకర్, మాజీ మండల అధ్యక్షుడు జంగపల్లి అజయ్, మల్లారపు అరుణ్ కుమార్, మండల జనరల్ సెక్రెటరీ పెద్దపెల్లి శ్యాంసుందర్, యువ నాయకులు పంతకాని విశ్వతేజ, సీనియర్ నాయకులు భూంపెల్లి మొండయ్య, మట్ట మల్లేష్, వడ్లకొండ తిరుపతి గౌడ్, పడాల కనకయ్య, జంగపల్లి సారయ్య, సంపత్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

హుజురాబాద్, సెప్టెంబర్ 17 (జనం సాక్షి) :తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అక్రమంగా దోచుకున్నటువంటి 388 ఎకరాల భూమిని ఎనిమిది వందల దళిత కుటుంబాలకు పంచుతానని అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను హర్షిస్తూ హుజురాబాద్ మున్సిపాలిటీ 13వ వార్డు కౌన్సిలర్ సందమల్ల పుణ్య-బాబు ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు ల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ... దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ రావు చేసినటువంటి వాక్యాలను ఖండిస్తూ వెయ్యి దప్పులతో కేసీఆర్ ఫామ్ హౌస్ ను ముట్టడించడానికి వెళ్లిన దళితులను అవమానపరుస్తూ దళితులు నడిచిన నేలను పసుపు నీళ్లతో శుద్ధి చేసే కార్యక్రమాన్ని చేపట్టడం దుశ్చర్య అన్నారు. దళితులు నడిచిన ఏ



భూమినైతే పసుపు నీటితో శుద్ధి చేశారో అదే భూమిని దళిత కుటుంబాలకు పంచుతాననే రేవంత్ రెడ్డి ప్రకటన గొప్ప విషయమని తెలిపారు. దళిత జాతిని కేసిఆర్ ఇంత అవమాన పరుస్తున్న బిఆర్ఎస్ పార్టీలో ఉన్న దళిత నాయకులు, కార్యకర్తలు నోరు విప్పకపోవడం సిగ్గుచేటని పేర్కొన్నారు. ఈ కంప్యూటర్ కాలంలో కూడా ఇప్పటికీ దళితులను ఇంత చిన్నచూపు చూస్తూ కించపరుస్తున్న బిఆర్ఎస్ పార్టీకి తెలంగాణ రాష్ట్ర దళితులంతా ఏకమై పాడె కట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సందమల్ల నరేష్, జంగ అనిల్, దుబాసి బాబు, మోరే ఉపేందర్, కెఆర్ భిక్షపతి, కొలుగూరి సమ్మయ్య, ఎర్ర వంశీ, గద్దల కార్తీక్, వరుణ్, అన్వేష్, కీర్తన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ చరిత్ర మరువని రోజు సెప్టెంబర్ 17 ఆర్జీత్రీ జిఎం

రామగిరి జనం సాక్షి (సెప్టెంబర్ 17):తెలంగాణ చరిత్రలో మరువని రోజు ఈ సెప్టెంబర్ 17 అని రామగుండం-3 జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ అన్నారు.గురువారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జిఎం కార్యాలయం నందు నిర్వహించిన వేడుకల్లో రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరి ంచారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ తెలంగాణ చరిత్రలో మరువలేని రోజు 17 సెప్టెంబర్ 1948, అది నిజాం నిరంకుశత్వం తలవంచిన, రజాకార్ల ఆగడాలు అంతమైన రోజు అని, నాటి రెండు కోట్ల మంది తెలంగాణ ప్రజల హృదయాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడిన పర్వదినమని, నిజాం రాచరిక పాలన ముగిసి, హైదరాబాద్ రాజ్యం భారత ప్రభుత్వంలో కలిసిన



ఆరోజు వెనుక అనేక ఘటనలు, ఎందరో మహానుభావుల త్యాగాలు, పోరాటాలు మరువలేనివని అన్నారు.తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చుకున్నప్పుడే పూర్వీకుల త్యాగాలకు సార్ధకత చేకూరుతుందని, సెప్టెంబర్ 17 తేదీని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవం గా ప్రకటించడం చాలా సంతోషంగా ఉందన్నారు.సింగరేణీయులుగా మనకు కేటాయించిన విధులను, బాధ్యతలను సక్రమంగా పాటిస్తూ మన తెలంగాణ రాష్ట్ర, దేశ పురోగతికి దోహదపడాలని అన్నారు. కార క్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ఎస్వోటుజిఎం యం.రామ్మోహన్, ఏరియా ఇంజినీర్ దూప్ సింగ్, విభాగాధిపతులు బి. సుదర్శనం, ఎస్.రవికుమార్, కె.ఐలయ్య, ఆర్ .రాజేశ్వరి, ప్రశాంత్ జీవన్, ఇతర విభాగాధి .పతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 జనం సాక్షి:మూడవ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జిల్లా అభివృద్ధి ప్రగతి నివేదిక ను అందజేశారు. ఆయన మాట్లాడుతూ ముందుగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకకు విచ్చేసిన ప్రజా ప్రతినిధులకు, ఇతర ప్రముఖులకు, జిల్లా అధికారులకు, అనధికారులకు, పత్రికా విలేఖరుల కు, ఎలక్ట్రానిక్ మీడియా సిబ్బందికి జిల్లా ప్రజలకు మరియు తెలంగాణ సాయుధ పోరాట వీరుల కుటుంబాల సభ్యులకు ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలంగాణ సాయుధ పోరాట ఫలితంగా అప్పటి వరకు పల్లెలలో నెలకొన్న వెట్టి చాకిరీ, భావ వ్యక్తీకరణపై ఆంక్షలు, మాతృ భాష అణిచివేత, మతపరమైన నిరంకుశ ధోరణులు తొలగి 17 సెప్టెంబర్ 1948 న హైదరాబాద్ సంస్థానం రాచరిక వ్యవస్థ నుండి ప్రజాస్వామ్య వ్యవస్థలోకి మారింది. 9. మహిళా, శిశు, వికలాంగుల మరియు వయోవృద్ధుల శాఖ: జిల్లాలో మొత్తం 1501 అంగన్వాడీ కేంద్రాలలో ప్రస్తుతం 1425 అంగన్వాడీ టీచర్లు, 865 అంగన్వాడీ ఆయాలు విధులు నిర్వహిస్తున్నారు. 76 అంగన్వాడీ టీచర్లు, 103 అంగన్వాడీ ఆయాల ఖాళీలను త్వరలో భర్తీ చేయబోతున్నాం.10. షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ: జిల్లాలో 2026-27 సంవత్సరానికి గాను 668 మంది విద్యార్థినీ,



విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్స్ లకు గాను 68 లక్షల 49 వేల రూపాయలు విడుదల చేయడం జరిగింది. జిల్లాలో 2026-27 సంవత్సరానికి గాను పోస్ట్ మెట్రిక్ మరియు ప్రీ మెట్రిక్ ఉపకార వేతనములు క్రింద 6 వేల 544 విద్యార్థిని విద్యార్థులకు 10 కోట్ల 45 లక్షల రూపాయలు విడుదల చేయడం జరిగింది.12. వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ: జిల్లాలో 2026-27 సంవత్సరానికి గాను పోస్ట్ మెట్రిక్, ప్రి మెట్రిక్ స్కాలర్ షిప్స్ క్రింద 3 కోట్ల 94 లక్షల రూపాయలు విడుదల చేయడం జరిగింది.13. భూ భారతి:జిల్లాలో భూ భారతి ద్వారా 72 వేల 994 దరఖాస్తులు అందగా, అందులో 71 వేల 249 పరిష్కరించ బడ్డాయి మిగిలిన 1,745 దరఖాస్తులు విచారణ దశలో కలవు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి భూముల 'రీ సర్వే' లో బాగంగా మన జిల్లా నందు మొదటగా (70) గ్రామములను ఎంపిక చేయనైనది. 22 గ్రామముల యందు 'రీ సర్వే' అవగాహన గ్రామ సభలు నిర్వహించనైనది మరియు 18 గ్రామముల యందు 'రీ సర్వే' పనులు కొనసాగుచున్నవి.14. శాంతి భద్రతలు:శాంతి భద్రతల పరిరక్షణతో పాటు పోలీస్ శాఖ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు పరుస్తున్న ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్ళటానికి కృషి చేస్తుంది. జిల్లాలో మహిళల రక్షణకు షిటీంలు సమర్ధవంతంగా పనిచేస్తున్నాయి.జిల్లాలో ఎక్కడ కూడా అవాం ఛనీయ సంఘటనలు జరగకుండ చర్యలు తీసుకున్నందుకు జిల్లా పోలీస్ యంత్రాంగానికి అభినందనలు. ప్రజా ప్రభుత్వానికి అండగా ఉంటారని ఆశిస్తూ... అందరికీ ధన్యవాదాలు. తెలియజేశారు.

## ఎస్ఐఆర్ పై కాటేపల్లిలో ప్రత్యేక శిబిరం



పెద్ద కొడప్గల్ సెప్టెంబర్ 17 (జనంసాక్షి): ఓటరు ఇచ్చే ఆధారాలను వెంటవెంటనే ఆన్లైన్ లో నమోదు చేయాలని పెద్ద కొడప్గల్ తహశీల్దార్ రాజశేఖర్ తెలిపారు. మండలంలోని కాటేపల్లి గ్రామంలో గురువారం ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై (ఎస్ఐఆర్) ప్రత్యేక శిబిరం నిర్వహించారు. తహశీల్దార్ రాజశేఖర్ ఎస్ఐఆర్ శిబిరాన్ని పరిశీలించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా పలువురికి తండ్రి పేరు సరిపోకపోవడం, పేరులో తప్పులు ఉండడంతోపాటు పలు కారణాలతో నోటీసులు అందాయి. నోటీసులపై గ్రామస్తులకు అవగాహన కల్పించేందుకు అదేవిధంగా వారిచ్చే ఆధారాలను నమోదు చేయడానికి ఈ శిబిరం ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ తెలిపారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా ఓటరు ఇచ్చే ఆధారాలను క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాజశేఖర్, డిప్యూటీ తహశీల్దార్ షరీఫ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామ్ పటేల్, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ముషీర్నగర్లో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



సిరికొండ సెప్టెంబర్ 17(జనం సాక్షి ) సిరికొండ మండలం ముషీర్ నగర్ గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చిత్రపటానికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కేసీఆర్ ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంతాలు, తండాల అభివృద్ధికి తీసుకున్న నిర్ణయాలను నాయకులు గుర్తు చేసుకున్నారు.కేసీఆర్ ప్రభుత్వ హయాంలో తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 3,146 గ్రామ పంచాయతీలు ఏర్పాటయ్యాయని నాయకులు పేర్కొన్నారు. తద్వారా సుమారు 3 వేల మంది సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులుగా ప్రజాప్రతినిధులుగా అవకాశం పొందారని తెలిపారు. . గ్రామీణ, గిరిజన ప్రాంతాల అభివృద్ధి, సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాలను ప్రజలు గుర్తుంచుకుంటారని నాయకులు తెలిపారు.కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ దుమల శుభాష్, పీపావత్ రాజు నాయక్, దుంపల సాయిలు, నాయకపోడ్ నిత్యానందు, బట్టు పాపాసింగ్, బట్టు లక్ష్మణ్, బట్టు బలిరామ్, బట్టు కైలాష్, దేవుడు, సుధీర్ తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి



జక్రాన్పల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన నిజాంపురం సాయన్న గేదెలను మేపేందుకు అప్పల చెరువుకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయారు. బుధవారం మధ్యాహ్నం నుంచి గాలింపు చేపట్టగా, గురువారం ఉదయం 5:30 గంటలకు ఈతగాళ్లు సాయన్న మృతదేహాన్ని చెరువులో నుంచి వెలికితీశారు. మృతదేహాన్ని పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు జక్రాన్పల్లి పోలీసులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేశారు.

# ఆర్జీ-2 జీఎం కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

**యైటింక్లైన్ కాలనీ,(జనంసాక్షి) సెప్టెంబర్ 17:** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (రాజజూ) రామగుండం ఏరియా-2 జనరల్ మేనేజర్ కార్యాలయ ప్రాంగణంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ.. రాచరిక పాలనకు ముగింపు పలికి ప్రజాస్వామిక వ్యవస్థకు నాంది పలికిన చారిత్రక సెప్టెంబర్ 17ను పురస్కరించుకుని తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని నిర్వహించు కుంటు న్నామని తెలిపారు. నిరంకుశ పాలనకు వ్యతిరేకం గా పోరాడి ప్రాణాలర్పించిన తెలంగాణ సాయుధ పోరాట వీరుల త్యాగాలను స్మరించుకున్నారు. వారి పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ కొనసాగించాలని పిలుపునిచ్చారు. సింగరేణి సంస్థ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల సాధనలో ఆర్జీ-2 ఏరియాలోని ఓపెన్‌కాస్ట్, భూగర్భ గనుల్లో పనిచేస్తున్న అధికారులు, కార్మికులు అంకితభావంతో కృషి చేస్తున్నారని అభినందించారు. రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించడమే ప్రతి ఒక్కరి ప్రాథమిక కర్తవ్యమని స్పష్టం చేశారు. కార్మికుల సంక్షేమం,




ఆరోగ్యం, కాలనీల అభివృద్ధికి యాజమాన్యం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. పని ప్రదేశాల్లో భద్రతా ప్రమాణాలను ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా పాటించాలని సూచించారు. "భద్రతతో కూడిన బొగ్గు ఉత్పత్తే సింగరేణి మనుగడకు మూలస్తంభం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ గంధం సాంబశివరావు, అధికార ప్రతినిధి ఎన్. వేణుగోపాల్, ఎస్ఓ టు జీఎం మాలోతు రాముడు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ బీవీ సత్యనారాయణ, ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్, డీజీఎం (పర్చేస్) వెంకట రామచంద్ర, సీనియర్ సర్వే ఆఫీసర్ ఉజ్వల్ బందోపాధ్యాయ, సివిల్ ఎస్ఈ బాలరాజు, క్వాలిటీ మేనేజర్ సుభాష్, అకౌంట్స్ మేనేజర్ తిరుపతి రెడ్డి, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహ్మద్, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ సునీల్ ప్రసాద్, ఎన్విరాన్‌మెంట్ ఆఫీసర్ వేణు కుమార్, జూనియర్ ఇన్‌స్పెక్టర్ కలవేన రాజమౌళితో పాటు కార్యాలయ ఉద్యోగులు, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ ఈ పి లో జెడ్ ఎమ్ ఆర్ సి -2026 ఏర్పాట్లను పరిశీలించిన డి జీ ఎం ఎస్ అధికారులు

**యైటింక్లైన్ కాలనీ,(జనంసాక్షి) సెప్టెంబర్ 17:** గోదావరిఖని 7 ఎల్ ఈ పి గని, ఆర్జీ-2 ఏరియా మైన్స్ రెస్క్యూ స్టేషన్ ( ఎం ఆర్ ఎస్ )ను డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ( డి జి ఎం ఎస్ ) డా. సాగేశ్ కుమార్, శ్రీ దీపక్ ప్రభాకర్, రెస్క్యూ జీఎం శ్రీ శ్రీనివాస్ రెడ్డి బుధవారం సందర్శించారు. ఈ నెల 22, 23 తేదీల్లో 7 ఎల్ ఈ పి గనిలో నిర్వహించనున్న 55వ జోనల్ మైన్స్ రెస్క్యూ కాంపిటీషన్ ( జెడ్ ఎమ్ ఆర్ సి -2026) ఏర్పాట్లు, సన్నద్ధతను అధికారులు సమీక్షించారు. మైన్స్ రెస్క్యూ స్టేషన్‌లోని మౌలిక సదుపాయాలు, రెస్క్యూ పరికరాలు, పోటీలో పాల్గొనే బృందాల శిక్షణ, ప్రాక్టీస్ తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డా. సాగేశ్ కుమార్ మాట్లాడుతూ.. పోటీలో పాల్గొనే బృందాల నైపుణ్యం, సామర్థ్యం, పనితీరును సమగ్రంగా అంచనా వేసేందుకు మహిళా జడ్జీలను కూడా డిప్యూట్ చేయాలని సూచించారు. రెస్క్యూ సేవల్లో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం



అభినందనీయమన్నారు. అనంతరం రెస్క్యూ బృందాలతో మాట్లాడిన ఆయన.. మరింత కఠినంగా, క్రమబద్ధంగా ప్రాక్టీస్ చేసి జెడ్ ఎమ్ ఆర్ సి లో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని సూచించారు. ఛాంపియన్‌షిప్ సాధించడంతో పాటు నవంబర్/డిసెంబర్ 2026లో రాంచీలో నిర్వహించనున్న ఆల్ ఇండియా మైన్స్ రెస్క్యూ కాంపిటీషన్ ( ఏఐఎంఆర్సి)-2026కు ఎంపి కయ్యేలా కృషి చేయాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ శ్రీ బి.వి. సత్యనారాయణ, రెస్క్యూ సూపరింటెండెంట్ శ్రీ జి. రాజేందర్ రెడ్డి, 7 ఎల్ ఈ పి గని మేనేజర్ శ్రీ వేణుకుమార్, హెడ్ ఓవర్‌మెన్ శ్రీ కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాల్లో భక్తి భద్రత బాధ్యతతో ముందుకు సాగాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధిసెప్టెంబర్ 17 (జనం సాక్షి)** గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరిం చుకుని కామారెడ్డి పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్ర`మాన్ని ప్రారంభించి భక్తులకు స్వయంగా అన్నప్ర సాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీస్ అధికారులు, గణేష్ ఉత్సవ నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజలు, మున్సిపల్ చైర్మన్, సిబ్బందితో కలిసి భోజనం చేశారు. ప్రజలతో





పోలీసు అధికారులు స్నేహపూర్వకంగా మమేకమై ఉత్సవాల నిర్వహణలో పరస్పర సహకారం, సమన్వయం అవసరమని చాటిచె ప్పారు. ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో ప్రజల మధ్య ఉన్న ఆత్మీయత, పరస్పర సహకారం, ఐకమత్యం జిల్లాకు ప్రత్యేక గుర్తింపును తీసుకొస్తున్నాయని అన్నారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో, అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలని సూచించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, సోదరభావంతో ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్పీ కోరారు. గణేష్ మండపాల నిర్వాహకులు పోలీస్ శాఖ జారీ చేసిన మార్గదర్శకాలు, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రజలు, ఉత్సవ నిర్వాహకులు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. భక్తి, భద్రత, బాధ్యత" అనే సూత్రాన్ని పాటిస్తూ గణేష్ ఉత్సవాలను ప్రశాంతమైన, ఆనందదాయకమైన వాతావరణంలో విజయవం తంగా నిర్వహిం చుకోవాలని ఎస్పీ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కామారెడ్డి డీఎస్పీ ఎస్. మధుసూదన్, పట్టణ ఎస్‌హెచ్ఓ బి. నరహరి, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, పోలీస్ ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ భవనానికి భూమి పూజ



**పెద్ద కొడప్గల్ సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** మండలంలోని కాటేపల్లి గ్రామంలో 20 లక్షల రూపాయల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించనున్న నూతన గ్రామ పంచాయతీ భవనానికి గురువారం తహశీల్దార్ రాజశేఖర్ భూమి పూజ చేశారు. ప్రభుత్వం సూచించిన కొలతల ప్రకారం నాణ్యతతో గ్రామ పంచాయతీ భవనం నిర్మించాలని తహశీల్దార్ కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ షరీఫ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామ్ పటేల్, పీఆర్ వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కాంత్, ఉప సర్పంచ్ బాలప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు ప్రదీప్, ఇమ్రాన్, వార్డు సభ్యులు అఫ్రోజ్, నాగయ్య, నాయకులు శివకుమార్ పటేల్, జానీ పటేల్, మొహిద్దిన్ పటేల్, తదితరులు ఉన్నారు

## అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాద్‌ను అరెస్టు చేయాలి




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17( జనం సాక్షి)**భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాద్‌ను వెంటనే అరెస్టు చేసి, రాష్ట్ర ప్రజలకు బహిరంగంగా క్షమాపణ చెప్పించాలని తెలంగాణ మాల మహానాడు కామారెడ్డి జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు హమారా ప్రసాద్‌ను అరెస్టు చేయాలని కోరుతూ నాయకులు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ మాల మహానాడు కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కంకణాల రమేష్ మాట్లాడుతూ.. డా. బి.ఆర్. అంబేద్కర్ దేశ ప్రజలకు సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం, హక్కులను అందించేందుకు విశేష కృషి చేశారని తెలిపారు. అంబేద్కర్‌పై అవమానకరమైన వ్యాఖ్యలు చేయడం కోట్లాది మంది ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందని పేర్కొన్నారు. హమారా ప్రసాద్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుని వెంటనే అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆయన చేసిన వ్యాఖ్యలకు రాష్ట్ర ప్రజలకు బహిరంగంగా క్షమాపణ చెప్పించాలని కోరారు. హమారా ప్రసాద్‌ను అరెస్టు చేసే వరకు తమ నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాల మహానాడు జనరల్ సెక్రటరీ పెరుమాడ్ల రాజా నర్సింలు, ఆడప శ్యామ్, గోనుగొప్పుల లింగం, నాలుక స్వామి, కంకణాల జగన్, మనోజ్, చెవుల రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు

**మల్యాల సెప్టెంబర్ 17 (జనం సాక్షి)**మల్యాల మండల బీజేపీ అధ్యక్షుడు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో గురువారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు కార్యకర్తలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. మోదీ సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా "సేవా సంకల్ప్ అభియాన్ "కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. పిల్లల భవిష్యత్తు కోసం,ఆత్మ నిర్భర్ భరత్ ప్రధాని సేవలకు,దేశ ఉజ్వలత కోసం,వికసిత్ భరత్ లక్ష్యంగా మోదీ పనిచేస్తున్నారని, ఆయురారోగ్యాలు,విజయాలను ఆకాంక్షిస్తూ సాయంత్రం 6గంటల కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధిలో ఆశీస్సుల దీపం కార్యక్రమం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు,మద్దుట్ల సర్పంచి సంకుర్తి తిరుపతి,ప్రధాన కార్యదర్శులు పొన్నం సాయికుమార్,పిల్లి రాజశేఖర్,బొబ్బిలి వెంకటస్వామి యాదవ్,బీజేవైఎం మండల అధ్యక్షుడు పొన్నగంటి గౌతం కుమార్,నులుగొండ సురేష్,గడ్డం నాగరాజ్,జనగం రాములు, వంశీ, రాజు,శంకర్,పంబాల గంగాధర్, హరీష్, గోవర్ధన్, గుండేటి గంగారం,బూత్ అధ్యక్షులు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## మండలం లో తెలంగాణ యోజన దినోత్సవం వేడుకలు

మల్లాపూర్, సెప్టెంబర్ 17,(జనం సాక్షి)
తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా గురువారం మండల కేంద్రంతో మండల రెవెన్యూ ఆఫీసులతో పాటు అన్ని ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలలో మరియు గ్రామపంచాయతీ కార్యాలయాలలో సర్పంచులు జెండా ఆవిష్కరించి వందనం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం చేపడుతున్న వివిధ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. తెలంగాణ ఏర్పాటుతో రాష్ట్రంలో విద్య, వైద్యం, వ్యవసాయం, సాగునీరు, మౌలిక వసతులు తదితర రంగాల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను పలువురు గుర్తుచేశారు. రాష్ట్ర ప్రగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, గ్రామాల అభివృద్ధికి ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, యువత, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం అందరూ సమష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా వక్తలు కోరారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



యైటింక్లైన్ కాలనీ(జనంసాక్షి) సెప్టెంబర్ 17: విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని బీఎంఎస్ (ఆఆఐటూ) ఆధ్వర్యంలో ఆఅఖ-3 కృషి భవన్, వకీల్‌పల్లి గని, బేస్ వర్క్‌షాప్‌లలో విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్జీ-2 ఏరియా ఉపాధ్యక్షులు గట్టు శ్రీనివాస్, ఏరియా కార్యదర్శి యాదగిరి నరేష్ మాట్లాడుతూ.. విశ్వకర్మను భారతదేశపు మొట్టమొదటి శిల్పిగా, ప్రథమ కార్మికుడిగా భావిస్తారని తెలిపారు. ఆయన రూపొందించిన పనిముట్లు, పరికరాల స్ఫూర్తితోనే నేటి కార్మికులు, ఇంజనీర్లు, కళాకారులు, మెకానిక్‌లు తదితరులు వివిధ రంగాల్లో తమ విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. విశ్వకర్మ జయంతిని నిర్వహించడం ద్వారా ఆయనకు గౌరవం అందిస్తున్నామని అన్నారు. అదేవిధంగా జేబీసీసీఐ-12వ వేతన ఒప్పందం అమలు చేయడంతో పాటు పీఎల్ఆర్ బోనస్ సాధించాలని, సింగరేణి కార్మికులకు 40 శాతం లాభాల వాటా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అబ్బోజు శివాజీ, ఆఅఖ-3 ఫిట్ సెక్రటరీ చల్ల మల్లారెడ్డి, వకీల్‌పల్లి సెక్రటరీ శ్రీకాంత్, కుమార్, జువ్వ కృష్ణ, నరేందర్, రవి, శ్రీనివాస్, అజయ్, శివ, రాకేష్, అభిలాష్, వెంకటేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జన వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి

చొప్పదండి, సెప్టెంబర్ 17( జనం సాక్షి):
గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఈనెల 23వ తేదీన నిర్వహించే నిమజ్జన వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలాం పిలుపునిచ్చారు. చొప్పదండి పట్టణంలో ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాలను ఆయన సందర్శించి స్వామివారికి పూజలు చేశారు. ఈ సందర్భంగా మండప నిర్వాహకులు కమిషనర్ ను సన్మానించారు. అనంతరం నిమజ్జనం కు వెళ్లే దారులను పరిశీలించి నిమజ్జనం చేసే ఘాట్లను పరిశీలించారు. గాట్ల వద్ద నిమజ్జనం కు చేసే ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ నాగరాజును అడిగి తెలుసుకున్నారు. నిమజ్జన వేడుకలలో ఎలాంటి అపస్కృతులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సిఐ ప్రదీప్ కుమార్, ఎస్సై నరేష్ రెడ్డి లకు సూచించారు .ఆయన వెంట ఏసిపి విజయ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ వద్దూరి సరిత- శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమళ్ళ మానస - గంగయ్య ,కౌన్సిలర్లు పిట్టల వెంకటేష్, ఒలగొత్తుల సురేష్, నాయకులు కొత్త గంగారెడ్డి, శ్రావణ్ కుమార్, జిట్ట కుమార్ తదితరులు ఉన్నారు.





## వీణవంక లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

వీణవంక సెప్టెంబర్ 17( జనంసాక్షి)
వీణవంక మండల కేంద్రంలో గురువారం ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండాను ఆవిష్కరించి, ప్రజాపాలన దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రజాపాలన దినోత్సవ వేడుకల సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ముద్దసాని రమేష్,ఎంపీడీవో కార్యాలయంలో ఇంచార్జ్ ఎంపీడీవో ప్రభాకర్,స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ ఆవుల తిరుపతి,లు జాతీయ జెండాను ఆవిష్కరించి,జనగణమన జాతీయ గీతాన్ని ఆలపిస్తూ,జెండా వందనాన్ని స్వీకరించారు. మండలంలోని 26 గ్రామపంచాయతీలలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ జెండా ఆవిష్కరణలో తహసిల్దార్ రమేష్, ఎంపీడీవో ప్రభాకర్,ఎస్ఐ ఆవుల తిరుపతి,ఆర్ఐ లు రేవెల్లి సతీష్, నరసయ్య,గ్రామాల జిపిఓలు, కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాదాడి ప్రభాకర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

మంథని, సెప్టెంబర్ 17, (జనంసాక్షి ) :
పెద్దపల్లి జిల్లామంథని మండలం సూరయ్యపల్లి గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాది మాదాడి ప్రభాకర్ రెడ్డి సతీమణి మాణిక్యమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను హైదరాబాద్ లో గురువారం రాష్ట్ర ఐటీ,పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



## మాజీ ఎంపీపీ నల్ల రాజన్నపై కేసు నమోదు

### జర్నలిస్టుల ఫిర్యాదుతో మల్లాపూర్ పోలీసుల చర్య

మల్లాపూర్, సెప్టెంబర్ 17(జనం సాక్షి )
ఓబులాపూర్, ఓబులాపూర్ తండా అటవీ ప్రాంతంలో అక్రమ టేకు కలప నరికివేతపై వార్తలు రాసినందుకు జర్నలిస్టులను ఫోన్‌లో బెదిరించి, బూతులు తిట్టిన మాజీ ఎంపీపీ నల్ల రాజన్నపై మల్లాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.గ్రామస్థులు ఇచ్చిన ప్రెస్ నోట్ ఆధారంగా జర్నలిస్ట్ రుద్ర రాంప్రసాద్ పత్రికలో వార్త ప్రచురించారు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ నల్ల రాజన్న మరో పాత్రికేయుడు మోర సతీష్ ఫోన్‌కు కాల్ చేసి తీవ్రంగా దూషించారు. బెదింపులు, బెదిరింపులపై జర్నలిస్టులు ఆడియో రికార్డింగ్ ఆధారాలతో ఫిర్యాదు చేయడంతో, పోలీసులు నల్ల రాజన్నపై బీఎన్‌ఎస్ సెక్షన్ 292 (పబ్లిక్ న్యూసెన్స్) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అనిల్ తెలిపారు.

## తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి



బోయినపల్లి సెప్టెంబర్ 17( జనం సాక్షి )
సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలని బీజేపీ మండల అధ్యక్షుడు ఎడపల్లి పరశురామ్ డిమాండ్ చేశారు. తెలంగాణ విమోచన కోసం పోరాడిన యోధులు, అమరుల త్యాగాలను స్మరించుకోవడం చారిత్రక బాధ్యత అన్నారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి సైతం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారని గుర్తుచేశారు. తెలంగాణ చరిత్ర, పోరాట స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు తెలియజేసేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉడారి నరసింహచారి, గుడి రవీందర్‌రెడ్డి, బొంగాని అశోక్‌గౌడ్, రాజేంద్రప్రసాద్, మెరుపుల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట మున్సిపాలిటీ సానిటరీ విభాగంలో అవినీతి ఆరోపణలు



జమ్మికుంట, సెప్టెంబర్ 17 (జనం సాక్షి):
జమ్మికుంట మున్సిపాలిటీలో శానిటేషన్ విభాగంలో అవినీతి జరిగిందని గురువారం పాత మున్సిపల్ కార్యాలయంలో విలేకరుల సమావేశం లో కౌన్సిలర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒగ్గు రమేష్,పాతకాల మౌనిక అనిల్,యాట్ల సునీత అశోక్,శ్రీపతి స్వర్ణలత నరేష్ లు మాట్లాడుతూ సానిటరీ విభాగంలో గత కొద్దికాలంలో 32 లక్షల అవినీతి కుంభకోణం ఒక ఉద్యోగి ని డిస్మిస్, ఏడుగురిపై క్రమశిక్షణ చర్య పై నోటీసులు జారీ చేసినప్పటికీ ఇప్పట వరకు రికవరీ కాలేదన్నారు. అయినప్పటికీ ఆ విభాగంలో అవినీతి కుంభకోణం ఆగడం లేదని ఇదేచ్ఛగా సంబంధిత అధికారులు అక్రమాలకు అవినీతికి పాల్పడుతున్నారని తెలిపారు. 27 చెత్త తరలించే బండ్లు,7 ట్రాక్టర్లు ఉన్నప్పటికీ వాటిని సక్రమంగా ఉపయోగించకుండా పూర్తి స్థాయిలో పనికిరాని బండ్లకు టైర్లు బిగించి నిధులను దుర్వినియోగం చేస్తున్నారన్నారు. డీజిల్, బ్లీచింగ్ పౌడర్,గడ్డి మందు వీటన్నిటిపై అవినీతి కి పాలు పడుతున్నారని వారు తెలిపారు. ఈ విషయంపై సానిటరీ ఇన్స్పెక్టర్ రమేష్ పై గత రెండు రోజుల క్రితం శ్రీపతి స్వర్ణలత నరేష్ లు ప్రెస్ మీట్ పెట్టగా రాత్రికి రాత్రే బయటికి తరలించినారని పేర్కొన్నారు. ఈ విషయాలు ఎక్కడ బయటపడతాయో అని తెలియకుండా ఉండడానికి పాత మున్సిపల్ ఆఫీస్ కు తాళం వేసి ఎవరూ రాకుండా జాగ్రత్త పడుతున్నారన్నారు. ఈ విషయంపై గురువారం కమిషనర్ ని అడగగా శానిటరీ ఇన్స్పెక్టర్ రమేష్ ను పిలిపించి విషయము తెలుసుకొనే ప్రయత్నం చేయగా నా ఇష్టం తాళం వేసుకుంటాను తాళం వెయ్యమని చైర్మన్ చెప్పితే వేశానని మీరు ఎవరు అడగడానికి మీపై ఎస్సీ ఎస్టీ కేసు పెడతానని మమ్మల్ని భయభ్రాంతులకు గురిచేశాడన్నారు. ఈ విషయంపై కమిషనర్ మౌనం వహించాడని వారు తెలిపారు. ఈ విషయంపై సంబంధిత అధికారులకు త్వరలోనే ఫిర్యాదు చేసి సానిటరీ అవినీతి,ఆరోపణలు బట్టబయలు చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మాచర్ల రాజు,పొనగంటి విష్ణు,ఎగిత సుజాత అశోక్, కుతాడి తిరుపతి,దిడ్డి కోమల,దిడ్డి రాము తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు ఘనంగా నిర్వహణ

**యైటింక్లైన్ కాలనీ,(జనంసాక్షి) సెప్టెంబర్ 17:**
భారత కమ్యూనిస్టు పార్టీ (అఖిఎ) కమాన్‌పూర్ మండల శాఖ ఆధ్వర్యంలో 78వ తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కాలనీలోని ఏఐటీయూసీ కార్యాలయం వద్ద మండల కార్యదర్శి కామ్రేడ్ కందుకూరి రాజరత్నం అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. సీపీఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ ఎల్. ప్రకాష్ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ గౌతమ్ గోవర్ధన్ మాట్లాడుతూ.. 1947 ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం కాలేదన్నారు. అప్పటి నిజాం పాలనలో రజాకార్ల దౌర్జన్యాలు, వెట్టిచాకిరీ, రైతులపై దోపిడీ కొనసాగాయని తెలిపారు.ఈ పరిస్థితులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో ప్రజలు తిరుగుబాటు చేశారని, ఈ పోరాటంలో కామ్రేడ్ దొడ్డి కొమురయ్య అమరుడయ్యారని పేర్కొన్నారు. బద్దం ఎల్లారెడ్డి, రావి నారాయణరెడ్డి, మఖ్దూం మొహియుద్దీన్ తదితర కమ్యూనిస్టు నాయకుల పిలుపుతో తెలంగాణలో సాయుధ పోరాటం విస్తరించిందన్నారు. వేలాది గ్రామాలను నిజాం పాలన నుంచి విముక్తి చేయడంతో పాటు భూమి కోసం జరిగిన పోరాటంలో ప్రజలు కీలక పాత్ర పోషించారని వివరించారు.హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం కావడానికి దారితీసిన చారిత్రక పరిణామాలను వక్రీకరించకుండా వాస్తవ చరిత్రను ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు అన్నారావు, సహాయ కార్యదర్శి రవికుమార్, నాయకులు అక్రమ్, సదయ్య, అశోక్, రాజ్‌కుమార్, శ్రీనివాస్, రాజు, రాము తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్.జి.ఎఫ్.ఐ పోటీల్లో పారమిత విద్యార్థుల సత్తా

### జిల్లా స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

కరీంనగర్ కల్చరల్,సెప్టెంబర్ 17(జనం సాక్షి):
కరీంనగర్ అర్బన్ పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఇటీవల రేకుర్తిలోని తేజస్ డిఫెన్స్ అకాడమీలో నిర్వహించిన ఖో-ఖో ఛాంపియన్‌షిప్,కోట విద్యాసంస్థలో నిర్వహించిన వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు.అండర్-14 బాలుర విభాగంలో ఖో-ఖో,వాలీబాల్ పోటీల్లో పారమిత హెరిటేజ్ పాఠశాల ప్రథమ స్థానాన్ని సాధించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపికృష్ణ తెలిపారు.ఈ విజయంతో పాఠశాలకు చెందిన విద్యార్థులు ఈ నెల 19న అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించనున్న 70వ ఎస్.జి.ఎఫ్.ఐ. అండర్-14 కరీంనగర్ జిల్లా స్థాయి బాలుర ఖో-ఖో,వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికయ్యారు.ఖో-ఖో విభాగంలో 7వ తరగతి విద్యార్థులు పి.సూర్యతేజ,జి. మణిచరణ్,8వ తరగతి విద్యార్థి బి. హర్ష జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. వాలీబాల్ విభాగంలో 8వ తరగతి విద్యార్థులు ఇ. రక్షిత్,కె.అశ్వత్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ డా. ఇ.ప్రసాదరావు,డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు,రశ్మిత,రాకేశ్, వి.యు.యం. ప్రసాద్,కె. హన్మంతరావు అభినందించారు. జిల్లా స్థాయిలోనూ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గోపికృష్ణ, సమన్వయకర్తలు రబీంద్ర పాత్రో, నాగరాజు,రాము,భవానీ,నిఖిత వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్. రాజు,సాజన్,రాజబాపు,సంతోష్, గౌతమ్,జె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.







## హుజురాబాద్ గణపతి నిమజ్జన ఉత్సవ సమితి నూతన కార్యవర్గం ఎన్నిక

**హుజురాబాద్, సెప్టెంబర్ 17 (జనం సాక్షి) :**
హుజురాబాద్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో 2026 సంవత్సరానికి గణపతి నిమజ్జన ఉత్సవ సమితి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గణపతి నవరాత్రులు, నిమజ్జన కార్యక్రమాలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా నిర్వహించేందుకు సమితి ప్రభుత్వ అధికారులకు, గణపతి మండపాల నిర్వాహకులకు వారధిగా పనిచేయనుంది.పురపాలక, పోలీస్,విద్యుత్, అగ్నిమాపక, రెవెన్యూ శాఖల అధికారులతో సమన్వయం చేస్తూ అవసరమైన ఏర్పాట్లపై సమీక్షలు నిర్వహించి, నవరాత్రులు మరియు నిమజ్జన కార్యక్రమాలు సజావుగా జరిగేలా సమితి తనవంతు బాధ్యతలు నిర్వర్తించనుంది.అధ్యక్షులు గా బుర్ర నటరాజ్, ఉపాధ్యక్షులు గా కన్నన్ దురైరాజ్, నల్లగొని రాకేష్, కోరపల్లి సురేష్ ,ప్రధాన కార్యదర్శి డాక్టర్ .విష్ణుదాసు. గోపాల్ రావు, సహకార్య దర్శులు సందీప్ ఐత, పంజాల సతీష్,కోశాధికారి కొమురవెల్లి సంతోష్, కార్యవర్గ సభ్యులుగా బుసారపు శ్రీనివాస్,ఆకుల సదానందం, నూనె సదానందం,కందుల సందీప్,నాగ కోయల్కర్ సుమన్, మేకల మల్లేష్ ఉన్నారు.



## పోషణ మాసం.. పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

### తల్లీబిడ్డల ఆరోగ్య పరిరక్షణపై విస్తృత అవగాహన

**మల్లాపూర్,సెప్టెంబర్ 17(జనంసాక్షి)**
మల్లాపూర్ మండలం సంగెం శ్రీరాంపూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసం సందర్భంగా తల్లులు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సమతుల్య ఆహారం తీసుకోవడం, చిన్నారులకు పౌష్టికాహారం అందించడం, రక్తహీనత నివారణ, వ్యక్తిగత పరిశుభ్రత వంటి అంశాలపై అవగాహన కల్పించారు.చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదలకు పోషకాహారం ఎంతో కీలకమని అంగన్‌వాడీ సిబ్బంది తెలిపారు. ప్రతిరోజూ ఆకుకూరలు, పప్పులు, కూరగాయలు, పండ్లు, చిరుధాన్యాలు వంటి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు తమ ఆరోగ్యంతో పాటు శిశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శోభారాణి, ఉపాధ్యాయురాలు గాదే రజిత ఆశా కార్యకర్తలు భూదేవి, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా పిఎసిఎస్ జమ్మికుంటలో జెండా ఆవిష్కరణ

**జమ్మికుంట, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):**
తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జమ్మికుంట లొ సంఘం చైర్మన్ పొనగంటి సంపత్ ఆధ్వర్యంలోసంఘ సభ్యులు,సంఘం సిబ్బంది గురువారం సొసైటీ ఆవరణలో జాతీయ జెండా ను ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లొ వైస్ చైర్మన్ మామిడి తిరుపతిరెడ్డి,సీఈఓ ఓజ్జ రవీందర్,అకౌంటెంట్ దుగ్గినాల తిరుపతి,డైరెక్టర్లు పోల్సాని లింగారావు,ఎజ్జ తిరుపతి,పింగిలి సతీష్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు మంద రాజేష్ ,సహకార సంఘం సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ పతకంతో సౌత్‌జోన్ ఛాంపియన్‌షిప్‌లో సత్తాచాటిన నల్లవెల్లి ఆనంది



**కమాన్‌పూర్, సెప్టెంబర్ 17, (జనంసాక్షి) :**
పుదుచ్చేరిలోని ఇందిరాగాంధీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో గురువారం నిర్వహించిన 37వ సౌత్‌జోన్ ఛాంపియన్‌షిప్‌లో అండర్?18 విభాగం 400 మీటర్ల పరుగు పందెంలో కమాన్‌పూర్ మండల కేంద్రానికి చెందిన నల్లవెల్లి ఆనంది బంగారు పతకం సాధించి తెలంగాణకు, కమాన్‌పూర్‌కు కీర్తి తీసుకొచ్చింది. గతంలోనూ ఆనంది జాతీయ స్థాయి పోటీల్లో పతకాలు సాధించడంతో పాటు గత ఏడాది సౌత్‌జోన్ పోటీల్లోనూ బంగారు పతకం సాధించింది. ప్రస్తుతం ఆనంది కమాన్‌పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీఈసీ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. కమాన్‌పూర్‌కు చెందిన నల్లవెల్లి భారతి?శంకర్ దంపతుల రెండో కుమార్తె అయిన ఆనంది చిన్ననాటి నుంచే పరుగుపందెంలో ప్రతిభ కనబరుస్తోంది. క్రీడలతో పాటు చదువులోనూ రాణిస్తూ ప్రథమ సంవత్సరం సీఈసీలో కళాశాల టాపర్‌గా నిలిచింది. క్రీడలు, విద్య రెండింటిలోనూ ప్రతిభ చాటుతున్న ఆనందిని స్థానికులు అభినందిస్తూ, మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నారు.

## మంథని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన మున్సిపల్ చైర్మన్

**మంథని, సెప్టెంబర్ 17, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని గురువారం మంథని మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, పారిశుధ్య నిర్వహణకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రులకు ప్రధానంగా పేద, సామాన్య ప్రజలు వైద్యం కోసం వస్తుంటారని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అలాగే ఆసుపత్రి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి సూచించారు.



ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్, పాలక వర్గ సభ్యులు పెంటరి రాజు తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్‌తో బీజేపీ చీకటి ఒప్పందం

- కాళేశ్వరం పై సిబిఐ విచారణ జాప్యానికి సెట్టింగే కారణమా?
- బీఆర్ఎస్ నేతల భూదాహాన్ని సీఎం రేవంత్ రెడ్డి బయటపెడితే బండి సంజయ్ ఎందుకు వక్రీకరిస్తుండు
- బిఆర్ఎస్ పాలనలో కరీంనగర్ స్మార్ట్ సిటీ పనుల అవకతవకల పై బండి సంజయ్ ఏనాడు మాట్లాడలేదు
- గణేష్ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు జరుగుతుంటే బీజేపీ, బీఆర్ఎస్ నీటి విడుదల పై వివాదం చేయాలని చూస్తుంది
- సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఫైర్




కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 17 (జనంసాక్షి) : బీఆర్ఎస్ నేతల, కేసీఆర్ కుటుంబ భూదాహాన్ని అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి బయట పెడుతే కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ దాన్ని వక్రీకరించి మాట్లాడడమేంటని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకల పై అసెంబ్లీలో తీర్మానం చేసి సీబీఐ విచారణకు పంపిస్తే సం వత్సరమైనా విచారణ ఎందుకు ముందుకు జరుగుతలేదని, బిఆర్ఎస్ తో సెట్టింగ్ వల్లేనా? ముందు దీనికి సమాధానం చెప్పాలని నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. స్మార్ట్ సిటీ పనుల అవకతవకల పై ఆనాడు కాంగ్రెస్ పార్టీగా మేము ఎంత మొత్తుకున్నా ఎంపీగా ఒక్కనాడన్న బండి సంజయ్ స్పందించలేదు. ఆనాటి నుండి బీఆర్ఎస్ తో ఉన్న సెట్టింగ్ వల్లనే కదా అని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు. కరీంనగర్ అభివృద్ధికి నిధులు మొత్తం మేమే తీసుకొస్తున్నామని బీజేపీ నేతలు కొబ్బరికాయలు కొట్టి ప్రచారం చేసుకుంటున్నారని, రాష్ట్ర ప్రభుత్వ వాటా ఇతర అభివృద్ధి పనుల విషయంలో మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక దృష్టి సారించారని మున్సిపల్ జనరల్ ఫండ్ తో పాటు అన్ని కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చినట్లు బీజేపీ నాయకులు భ్రమలు కల్పిస్తున్నారని నరేందర్ రెడ్డి ఆరోపించారు. గణేష్ నిమజ్జన ఏర్పాట్ల విషయంలో నిమజ్జనానికి నీటి విడుదల విషయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులతో మాట్లాడారని, నీళ్లు వదలేరేమో బీఆర్ఎస్, బీజేపీ నాయకులు వివాదం చేయాలని చూడడం విడ్డూరంగా ఉందని నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో కార్పొరేటర్లు పర్వతం మల్లేశం, జగన్ రెడ్డి, నాయకులు గుండాటి శ్రీనివాస్ రెడ్డి, కల్వల రాంచంద్రం, దన్న సింగ్, మహాలక్ష్మి, ఆస్తపురం తిరుమల, రాజ్ కుమార్, మాసుం ఖాన్, అంజయ్య, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# భూ సర్వే పనులను పరిశీలించిన తాసిల్దార్ పుష్పలత



రుద్రంగి, సెప్టెంబర్ 17 (జనంసాక్షి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీ-సర్వే కార్యక్రమంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో రుద్రంగి మండల కేంద్రాన్ని పైలట్ గ్రామంగా ఎంపిక చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గురువారం రుద్రంగిలో కొనసాగుతున్న భూ సర్వే పనులను తాసిల్దార్ పుష్పలత క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి మండలానికి ఒక గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకొని రీ-సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. గతంలో జరిగిన తప్పులకు ఆస్కారం లేకుండా, అత్యంత పక్కాగా ఈ సర్వేను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. సర్వేలో భాగంగా గ్రామాన్ని బ్లాకులుగా విభజించి, ప్రతి 200 నుంచి 250 ఎకరాలకు ఒక ప్రత్యేక సర్వే బృందాన్ని ఏర్పాటు చేశారు. ప్రతి బృందంలో సచివాలయ సర్వేయర్లు, వీఆర్వో,వీఆర్ఏ ఉంటారని, వారికి సపోర్ట్ గా అదనంగా వీఆర్వో,విలేజ్ సర్వేయర్ ను నియమించినట్లు తెలిపారు. రైతులకు ముందస్తుగా సమాచారం అందజేసి, రైతుల సమక్షంలోనే రెవెన్యూ రికార్డుల ఆధారంగా రోవర్ డి.జి.పి.ఎస్ యంత్రాల సహాయంతో కొలతలు చేపడుతున్నామని తెలిపారు. మొత్తం రీ-సర్వే ప్రక్రియ భూ హక్కుదారుల సమక్షంలోనే పారదర్శకంగా జరుగుతుందని, రైతుల హక్కులకు ఎలాంటి నష్టం కలగకుండా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తామని తాసిల్దార్ స్పష్టం చేశారు. సర్వే అనంతరం గ్రామాల్లో భూ వివరాలను ప్రకటించి, గ్రామ పంచాయతీ, తహసీల్దార్ కార్యాలయాల్లోని నోటీస్ బోర్డులపై ప్రదర్శిస్తామని, అభ్యంతరాలకు నిర్దిష్ట గడువు కల్పించి, వాటిని పరిష్కరించిన అనంతరం తుది భూ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసి భూధార్ కార్డులు జారీ చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్వే అధికారులు, సిబ్బంది,రెవెన్యూ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ 76వ జన్మదిన వేడుకలు





సైదాపూర్ సెప్టెంబర్ 17 (జనంసాక్షి) భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు దంచనాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి 76వ జన్మదిన పురస్కరించుకొని వెంకీపెల్లి హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు మండల అధ్యక్షులు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు ఆయన ప్రజాసేవలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్నారు మోది జన్మదినాన్ని సేవ దివాస్ గా సామాన్య కుటుంబం నుంచి వచ్చి చాయ్ వాలాగా జీవితాన్ని ప్రారంభించి దేశ ప్రధానిగా మూడుసార్లు బాధ్యతలు చేపట్టి ఎన్నో రికార్డులను సొంతం చేసుకున్నారు అని అన్నారు. నిజాం నియంతృత్వం నుండి తెలంగాణ మట్టి స్వేచ్ఛ పొందిన రోజు ఈ నేల విమోచనం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులకు నివాళులు అర్పిస్తూ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు బిజెపి మండల కార్యాలయం ముందు తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మదన్మోహన్ రెడ్డి బిజెపి సీనియర్ నాయకులు జంపాల సంతోష్ భైర శ్రీనివాస్ కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు రవీందర్ రెడ్డి బిజెపి మండల ఉపాధ్యక్షులు గొర్రెల అశోక్ రెడ్డి దొమ్మడి వీరన్న పోతురాజు సుధాకర్ దొడ్డి శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శిలు పెరుమల్ల భరద్వాజ మునిపల అశోక్ బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు తోటి రమ్య శ్రీనాథ్ దళిత మూర్చ మండల అధ్యక్షులు తలారి యాదగిరి ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు వజ్జా రాజు బిజెపి మండల కార్యదర్శిలు సాగర్ కిరణ్ నరేష్ బిజెపి నాయకులు నెల్లి శ్రీనివాస్ సతీష్ కృష్ణ ప్రసాద్ వినోద్ కిరణ్ రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్‌లో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ



సైదాపూర్ సెప్టెంబర్ 17 (జనంసాక్షి) తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17వ తేదీకి ప్రత్యేక స్థానం ఉందని గుర్తుచేస్తూ రాయికల్ గ్రామంలో యువకుల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వంగ వంశీ మాట్లాడుతూనాటి నిజాం నిరంకుశ పాలనలో తెలంగాణ ప్రజలు ఎదుర్కొన్న అణచివేత, దురాగతాలు, పోరాటాలు నేటి తరానికి తెలియాల్సిన అవసరం ఉంది. రాయికల్ పోలీస్ స్టేషన్ వంటి చారిత్రక ప్రదేశాలు కూడా ఆనాటి పరిస్థితులకు సాక్ష్యాలుగా నిలిచాయి. తెలంగాణ ప్రజల త్యాగాలు, మన పూర్వీకులు ఎదుర్కొన్న కష్టాలు, స్వేచ్ఛ కోసం సాగించిన పోరాటాన్ని గుర్తు చేసుకునే రోజే సెప్టెంబర్ 17. ఈ చరిత్రను రాజకీయాలకు అతీతంగా భావితరాలకు తెలియజేయాలి. సెప్టెంబర్ 17ను ఏ పేరుతో పిలవాలనే విషయంలో భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ, ఈ రోజు వెనుక ఉన్న ప్రజల పోరాటం, త్యాగం, స్వేచ్ఛా ఆకాంక్షను మాత్రం ఎవరూ మరచిపోకూడదు. తెలంగాణ ఆత్మగౌరవం, చరిత్ర, త్యాగాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది. మన పూర్వీకుల పోరాటాలను స్మరించుకుంటూ, జాతీయ సమైక్యతను కాపాడుతూ ఈ చారిత్రక దినాన్ని గౌరవంగా జరుపుకోవాలి. ఈ కార్యక్రమంలో దాడి రాజు, పైడాకుల శ్రీనివాస్, రావుల వివేక్ రెడ్డి, గుంపుల రాజు, నల్లబింగి మహేందర్, చెప్పాల రవితేజ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హరిహరక్షేత్రంలో సీల్డ్ టెండర్ కమ్ బహిరంగ వేలం

కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 17, ( జనం సాక్షి) భగత్‌నగర్‌లోని శ్రీ వేంకటేశ్వరస్వామి, శ్రీ అయ్యప్పస్వామి, శ్రీ శివాలయం, శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం (హరిహరక్షేత్రం)లో వివిధ హక్కులకు సీల్డ్ టెండర్ కమ్ బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి తెలిపారు. 2026 అక్టోబర్ 1 నుంచి 2027 సెప్టెంబర్ 30 వరకు ఏడాది కాలానికి సంబంధించిన వేలాన్ని సెప్టెంబర్ 22న మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వేలంలో కొబ్బరికాయలు, పూజా సామగ్రి విక్రయ హక్కుకు రూ. 1.50 లక్షలు, టీ స్టాల్‌కు రూ. 20 వేలు, స్వీట్లు, లడ్డూలు, పులిహోర విక్రయ హక్కుకు రూ. 20 వేలు, కొబ్బరి ముక్కలు ప్రోగు చేసుకునే హక్కుకు రూ. 20 వేలు, చీరలు ప్రోగు చేసుకునే హక్కుకు రూ. 5 వేలు డిపాజిట్‌గా నిర్ణయించారు. వేలంలో పాల్గొనదలచిన వారు ఒక్కో హక్కుకు ప్రత్యేకంగా రూ. 200 చెల్లించి టెండర్ దరఖాస్తు ఫారం పొందాలని, సంబంధిత డిపాజిట్‌ను నగదు లేదా డీడీ రూపంలో సమర్పించి వేలంలో పాల్గొనవచ్చని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు నిర్ణీత సమయానికి హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆలయ అధికారులు కోరారు.




# తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ

యైటింక్లైన్ కాలనీ,(జనంసాక్షి) సెప్టెంబర్ 17: రామగుండం శాసనసభ్యులు గౌరవ ఎమ్మెల్యే శ్రీ మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారి ఆదేశాల మేరకు, 8వ కాలనీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండేటి రాజేష్ గారి ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం సాగించిన పోరాటాలను స్మరించుకోవడం గర్వకారణమన్నారు. అమరవీరుల త్యాగాలను గుర్తుచేసుకుంటూ వారి ఆశయాలకు అనుగుణంగా ప్రజాసేవకు అంకితమై పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దేవనపల్లి చక్రపాణి, అనుము స్వరూప రాములు, డివిజన్ అధ్యక్షులు మార్కరాజు, ఐఎన్‌టీయూసీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు మోతుకు అవినాష్, బాదే ధోని, పూజారి రాకేష్, మారం కుమార్, నాగవెల్లి శంకర్, బుర్ల సంపత్, గరిగంటి సతీష్, మల్లేష్, దుర్గం శంకర్, జీ. రమేష్, ఆరెల్లి ప్రశాంత్, పాషా తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధార్థ నగర్‌లో వెలుగులు.. ప్రజల ముఖాల్లో ఆనందం

## 17వ డివిజన్‌లో స్ట్రీట్ లైట్లకు విద్యుత్ సరఫరా



యైటింక్లైన్ కాలనీ (జనంసాక్షి) 17వ డివిజన్ పరిధిలోని సిద్ధార్థ నగర్ కాలనీలో ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న విద్యుత్ వెలుగులు ఎట్టకేలకు సాకారమయ్యాయి. కొత్తగా విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి స్ట్రీట్ లైట్లకు విద్యుత్ సరఫరా అందుబాటులోకి రావడంతో కాలనీ రాత్రివేళల్లో వెలుగులతో కళకళలాడుతోంది. కాలనీ ప్రజల సమస్యను గుర్తించి, ఎన్నో రోజులుగా చీకటిలో ఉన్న సిద్ధార్థ నగర్‌కు వెలుగులు తీసుకురావడానికి కృషి చేసిన 17వ డివిజన్ కార్పొరేటర్ అనుము స్వరూప రాములుకు స్థానిక ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ అభివృద్ధి పనికి సహకరించిన ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, మేయర్ మహంకాళి స్వామితో పాటు సంబంధిత అధికారులకు సిద్ధార్థ నగర్ ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. "ఏళ్ల తరబడి చీకటిలో ఉన్న మా కాలనీకి ఇప్పుడు వెలుగులు రావడం ఎంతో సంతోషంగా ఉంది" అని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.



# కరీంనగర్‌లో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

## ప్రధాని మోదీ జన్మదినం, విశ్వకర్మ జయంతి వేడుకలు నిర్వహించిన బీజేపీ



కరీంనగర్, క్రైమ్ సెప్టెంబర్ 17 ( జనంసాక్షి ) : కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు, దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్సవ వేడుకలు,విశ్వకర్మ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా, వైభవంగా నిర్వహించారు. కరీంనగర్లో జరిగిన వేడుకలకు బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా కరీంనగర్లోని పార్లమెంట్ కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. నిజాం రజాకారుల రాక్షస పాలన నుండి తెలంగాణ ప్రజలకు విముక్తి లభించిన చారిత్రక దినం సెప్టెంబర్ 17 అని ఆయన గుర్తుచేశారు. ఎంతో మంది అమరుల త్యాగాల ఫలితంగానే విముక్తి సాధ్యమైందని, నాటి పోరాటయోధులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అధికారికంగా విమోచన దినోత్సవాన్ని నిర్వహిస్తున్న, రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించకపోవడం బాధాకరమన్నారు. రజాకర్ వారసుల పార్టీ కి భయపడే కాంగ్రెస్ సర్కార్ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడం లేదని ఆయన ఆరోపించారు.

**ఘనంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్సవ వేడుకలు..**

ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేయర్ కోలగని శ్రీనివాస్ ఆధ్వర్యంలో నగరంలోని శ్రీ మహాశక్తి దేవాలయంలో ఆయుష్మ హోమం, గణపతి హోమం ప్రత్యేక పూజలు జరిగాయి. ప్రధాని మోదీ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం మాట్లాడుతూ దేశ ప్రజల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించి , దేశానికి మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ దేశాల సరసన అగ్రగామిగా నిలుస్తోందని కొనియాడారు.

**బిజెపి ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలు..**

బిజెపి ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో గురువారం రోజున కరీంనగర్లో విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సాయిని మల్లేశం విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి మాట్లాడారు. .శ్రామిక లోకానికి ఆరాధ్య దైవమైన భగవాన్ విశ్వకర్మ జయంతి సందర్భంగా దేశంలోని సమస్త కార్మిక లోకానికి, చేతివృత్తిదారులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.. దేశ నిర్మాణంలో శిల్పులు, చేతివృత్తి నిపుణుల పాత్ర ఎనలేనిదన్నారు. ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యదర్శి అడిచర్ల రాజు మాట్లాడుతూ సమాజానికి విశ్వకర్మలు దిక్సూచిగా ఉన్నారని, విశ్వకర్మలు లేని సృష్టి లేదన్నారు. ఈ వేడుకల్లో మేయర్ కోలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, పార్లమెంటు కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, బిజెపి సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాసరావు, కార్పొరేటర్ లు బండ రమణారెడ్డి , బండారి వేణు , కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు మోతే గంగారెడ్డి , ఆడిచర్ల రాజు, పుప్పాల రఘు, కనుమల్ల గణపతి, కటకంలోకేష్, దురిశెట్టి సంపత్, జాన పట్ల స్వామి , కోలా అశోక్, వైద రామానుజమ్, కడార్ల రతన్, గర్దాస్ సతీష్, గుంజేటి శివకుమార్, గాజుల సప్న, సుధాకర్ పటేల్, వాసు, కైలాస నవీన్, కందుల వెంకటేష్ వెంగళ రవిగోపాల్, కొమ్ము మధుకర్, దయ్యాల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం.. మోదీ జన్మదిన వేడుకలు

**గంభీరావుపేట సెప్టెంబర్ 17 జనంసాక్షి;**
బీజేపీ గంభీరావుపేట మండల అధ్యక్షుడు కోడె రమేశ్ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ వీరులు, అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు.1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రక ఘట్టాన్ని గుర్తుచేసుకున్నారు.సర్దార్ వల్లభభాయ్ పటేల్ నాయకత్వంలో జరిగిన ఆపరేషన్ పోలోను ప్రస్తావిస్తూ విమోచన స్ఫూర్తిని తరతరాలకు చాటాలని పిలుపునిచ్చారు.అనంతరం భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను నిర్వహించి కేక్ కట్ చేశారు.గంభీరావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేసి సేవా కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా కోడె రమేశ్ మాట్లాడుతూ ప్రజాసేవే బీజేపీ కార్యకర్తల ప్రధాన లక్ష్యమన్నారు.మోదీ సంకల్పంతో వికసిత్ భారత్ లక్ష్యంగా దేశ ప్రగతి కొనసాగుతోందన్నారు.కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, ధార్మిక సెల్ జిల్లా కన్వీనర్ డాక్టర్ సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.
బీజేపీ నాయకులు బండ దేవయ్య, శ్రీనివాస్ చారి, సర్వోత్తమ్, రవీందర్ నాయక్, దేవేందర్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, రమేష్, రాజేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

## రుద్రంగిలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

**రుద్రంగి సెప్టెంబర్ 17 (జనంసాక్షి)**



రుద్రంగి మండలకేంద్రంలో తెలంగాణ రాష్ట్రం నిర్వహిస్తున్న ప్రజాపలన దినోత్సవంలో భాగంగా తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ పుష్పలత, ఏఎంసీ కార్యాలయంలో చైర్మన్ చెలుకల తిరుపతి,గ్రామ పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ గండి నారాయణ ఇందిరా చౌక్ లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రం గంగానర్సయ్య జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా ప్రజాపలన దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజాపాల వచ్చిందని ప్రజాపలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందు చూపుతో రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని అలాగే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రజాపలన చేపట్టిన ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో, ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## అమరుల స్ఫూర్తితో తెలంగాణను కాపాడుకోవాలి

### జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకల్లో నారదాసు లక్ష్మణరావు, పొన్నం అనిల్‌కుమార్ గౌడ్

**కరీంనగర్, సెప్టెంబర్ 17, ( జనంసాక్షి)**
అమరుల పోరాట స్ఫూర్తితో తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్ గౌడ్ అన్నారు. సెప్టెంబర్ 17 సందర్భంగా చింతకుంటలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో గురువారం జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకలు నిర్వహించారు.
ఈ సందర్భంగా నారదాసు లక్ష్మణరావు జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం జై తెలంగాణ నినాదాలు చేశారు. వారు మాట్లాడుతూ నిజాం పాలన నుంచి తెలంగాణ విముక్తి కోసం ఎందరో అమరులు పోరాడారని గుర్తుచేశారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో భారత సైన్యం హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసిన చారిత్రక ఘట్టాన్ని వివరించారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, సెక్యులర్ రాష్ట్రంగా తెలంగాణ వర్ధిల్లిందని పేర్కొన్నారు.కార్యక్రమంలో కార్పొరేటర్ గడ్డి ప్రదీప్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్, మాజీ కార్పొరేటర్లు గందె మాధవి మహేష్, మాజీ అర్బన్ బ్యాంకు డైరెక్టర్ కర్ర సూర్యశేఖర్, నారదాసు వసంతరావు, గంటల రేణుక, డివిజన్ అధ్యక్షులు ఆరే రవి గౌడ్, పటేల్ సుధీర్‌రెడ్డి, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు గంగాధర చందు, నగర బీఆర్ఎస్వీ అధ్యక్షుడు బొంకూరి మోహన్, మిడిదొడ్డి నవీన్, బోనాల శ్రవణ్, కలర్ సత్తన్న, కమల్ గౌడ్, నిజమొద్దిన్, సర్వర్, అన్వేష్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వర్షానికి ఇల్లు కూలి నిలువ నీడ కోల్పోయిన నిరుపేద కుటుంబం

### ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు



రుద్రంగి, సెప్టెంబర్ 17 (జనం సాక్షి)
రుద్రంగి మండల కేంద్రంలో బుధవారం కురిసిన వర్షానికి ఒక నిరుపేద కుటుంబం నిరాశ్రయులయ్యారు. మండల కేంద్రంలోని 9వ వార్డు, సార్గమ్మ గుడి పక్కన నివాసం ఉంటున్న మంచె బుచ్చిలింగం ఇల్లు వర్షం ధాటికి పూర్తిగా కూలిపోయింది.మట్టి గోడలతో నిర్మించిన పాత ఇల్లు వర్షపు నీటికి నాని ఒక్కసారిగా కుప్పకూలింది. ప్రమాద సమయంలో కుటుంబ సభ్యులు బయటకు పరుగులు తీయడంతో పెను ప్రమాదం తప్పింది. అయితే ఇంట్లోని సామానులు, నిత్యవసర సరుకులు, బియ్యం, బట్టలు అన్నీ వర్షంలో తడిసి పూర్తిగా ధ్వంసమయ్యాయి. నిలువ నీడ లేకుండా కుటుంబం వీధిన పడింది.రోజు కూలీ చేసుకుని జీవనం సాగించే బుచ్చిలింగం కుటుంబం అత్యంత నిరుపేద కుటుంబం గత కొన్ని రోజుల వరకు ఆలయంలో అర్చకుడిగా పనిచేస్తు జీవనం కొనసాగిస్తున్నారు. ఇటీవల పక్షవాతం రావడంతో ఉపాధి కోల్పోయి బ్రతకడమే కష్టంగా ఉన్న సమయంలో వర్షానికి ఇల్లు కూలడంతో దిక్కు తోచని స్థితిలో పూజారి కుటుంబం ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు.సొంత స్థలం ఉన్నా పక్కా ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్నారు.కావున ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు. తక్షణ సహాయంగా తాత్కాలిక పునరావాసం, ఆర్థిక సహాయం అందించడంతో పాటు, శాశ్వత పరిష్కారంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.రెవెన్యూ అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి నష్టాన్ని అంచనా వేసి న్యాయం చేయాలని కోరుతున్నారు.



## బీఆర్ఎస్ పింక్ స్తంభంపై జాతీయ జెండా.. వ్యక్తిపై కేసు నమోదు

**గన్నేరువరం, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):**



గన్నేరువరం గ్రామపంచాయతీ పరిధిలోని జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ కాంప్లెక్స్ దగ్గర ఉన్న బీఆర్ఎస్ పార్టీకి చెందిన పింక్ రంగు స్తంభంపై జాతీయ జెండాను ఎగురవేసిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఖాసీంపేట గ్రామానికి చెందిన గంప వెంకన్న అనే వ్యక్తి రాజకీయ పార్టీ రంగు ఉన్న స్తంభంపై జాతీయ జెండాను ఎగురవేశాడు. ఒక రాజకీయ పార్టీకి చెందిన జెండా స్తంభంపై జాతీయ జెండాను ఎగురవేయడం ఫ్లాగ్ కోడ్ ఆఫ్ ఇండియా, 2002 (పార్ట్–ఎఎఎ) ప్రకారం నిబంధనల ఉల్లంఘన అని, ఇది జాతీయ జెండాను అవమానించినట్లుగా పరిగణించబడుతుందని అధికారులు తెలిపారు.ఈ మేరకు గన్నేరువరం గ్రామ పంచాయతీ కార్యదర్శి జి. వెంకటరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు గన్నేరువరం ఎస్సై జి. నరేందర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 (జనం సాక్షి)**
తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ ఎం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసు అధికారులు, సిబ్బందికి ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రక ఘట్టాన్ని స్మరించుకుంటూ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షిస్తూ ప్రజల భద్రతకు భరోసా కల్పించడం పోలీసుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. విధి నిర్వహణలో అంకితభావం, క్రమశిక్షణతో పనిచేస్తూ ప్రజలకు మరింత మెరుగైన పోలీసింగ్ సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను సత్వరం పరిష్కరించేలా కృషి చేయాలని అన్నారు. తెలంగాణ అభివృద్ధిలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, సమిష్టి కృషితో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ఎస్పీ ఆకాంక్షించారు. ప్రజల్లో పోలీసు శాఖపై





ఉన్న విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసేలా అధికారులు, సిబ్బంది తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ అడ్మిన్ కె. నరసింహారెడ్డి, కామారెడ్డి డీఎస్పీ ఎస్. మధుసూదన్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్, ఆర్ఎస్ఐలు, పోలీసు అధికారులు, సిబ్బంది, డీపీఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రూ.1.93 కోట్ల గంజాయి అక్రమ రవాణా కేసులో మరో ఇద్దరిపై పీడీ యాక్ట్

## పనసపండ్ల మాటున 387.128 కిలోల గంజాయి తరలింపు.. ఇప్పటివరకు నలుగురిపై పీడీ యాక్ట్ కిందచర్యలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు కామారెడ్డి జిల్లా పోలీసులు కఠిన చర్యలు చేపడుతున్నారు. రూ.1.93 కోట్ల



విలువైన 387.128 కిలోల గంజాయి అక్రమ రవాణా కేసులో తాజాగా మరో ఇద్దరు నిందితులపై పీడీ యాక్ట్ కింద నిర్బంధ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఈ కేసులో ఇప్పటివరకు మొత్తం నలుగురిపై పీడీ యాక్ట్ కింద చర్యలు తీసుకున్నట్లు జిల్లా పోలీసులు తెలిపారు. జూన్ 20న ఒడిశా రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల నుంచి మహారాష్ట్రలోని నాసిక్‌కు భారీగా గంజాయి తరలిస్తున్నారన్న సమాచారంతో దేవునిపల్లి పోలీసులు జాతీయ రహదారి–44పై తనిఖీలు చేపట్టారు. క్యాసంపల్లి గ్రామ శివారులోని రాయల్ ధాబా సమీపంలో అనుమానాస్పదంగా కనిపించిన అశోక్ లేలాండ్ బడా దోస్త్ వాహనాన్ని తనిఖీ చేయగా, వాహనం పైభాగంలో పనసపండ్లు ఉంచి వాటి కింద సంచుల్లో గంజాయిని దాచినట్లు గుర్తించారు. మొత్తం 387.128 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోగా, దాని విలువ సుమారు రూ.1,93,56,400గా పోలీసులు వెల్లడించారు. ఈ కేసులో ఎనిమిది మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. దర్యాప్తులో గంజాయి సరఫరా గొలుసు, ముఠాలోని ఇతర సభ్యుల పాత్ర, అక్రమ రవాణాకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలపై పోలీసులు దృష్టి సారించారు. ఇందులో భాగంగా సెప్టెంబర్ 15న ఒడిశాకు చెందిన రాజు ఏ రాజ్‌కిషోర్ ప్రధాన్, దీపక్ ఏ దీపక్ ప్రధాన్‌లపై పీడీ యాక్ట్ కింద నిర్బంధ ఉత్తర్వులు జారీ చేశారు. తాజాగా మహారాష్ట్రకు చెందిన మెహ్రున్నీసా, మొహిద్దిన్ ముస్తాక్ సయ్యద్లపై కూడా పీడీ యాక్ట్ కింద నిర్బంధ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఈ కేసులో పీడీ యాక్ట్ కింద చర్యలు ఎదుర్కొంటున్న వారి సంఖ్య నాలుగుకు చేరింది. ప్రజా శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, నిల్వలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ స్పష్టం చేశారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా, వాహన తనిఖీలు, నాకాబందీలు, ప్రత్యేక ఆపరేషన్లు కొనసాగుతున్నాయని తెలిపారు.

# లక్ష్యమే మార్గం.. కృషే విజయ సూత్రం: డా. మల్లారెడ్డి

కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 17, ( జనం సాక్షి) విద్యార్థినులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకుని ఉన్నత విద్యను అభ్యసించాలని ఎస్ఆర్ఆర్ డిగ్రీ, పీజీ కళాశాల కామర్స్ ప్రొఫెసర్ డా. మల్లారెడ్డి సూచించారు.



మహాత్మా జ్యోతిబా పూలే మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినుల కోసం నిర్వహించిన కెరీర్ గైడెన్స్ అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉన్నత విద్య, ప్రభుత్వ ఉద్యోగాలు, పోటీ పరీక్షల అవకాశాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. వివిధ పోటీ పరీక్షల అర్హతలు, పరీక్షా విధానం, సిలబస్, ప్రిపరేషన్‌కు అవసరమైన పుస్తకాలు, చదువుకోవాల్సిన విధానం తదితర అంశాలను వివరించారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, విద్య ద్వారా ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. సమాజం పట్ల బాధ్యత కలిగిన పౌరులుగా ఎదిగి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. వనజ, కామర్స్ అధ్యాపకురాలు నీలిమ స్టెల్లా, ఇతర అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఎర్రకుంటలో వినాయక నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

**ఇల్లంతకుంట సెప్టెంబర్ 17(జనంసాక్షి )** వినాయక నవరాత్రి ఉత్సవాల ముగింపు సంద



ర్భంగా నిర్వహించనున్న వినాయక నిమజ్జన కార్య క్రమానికి సంబంధించి ఎర్రకుంటలో చేపట్టిన ఏర్పాట్లను గురువారం స్థానిక ఎస్సై ఉపేంద్ర చారి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఎం.రాజు పరిశీలించారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరిగేలా చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిమజ్జనం కోసం క్రేన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు యువజన సంఘాలు, భక్తులు పోలీసు, అధికారులకు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రాజయ్య, వార్డు సభ్యులు, యువజన సంఘాల అధ్యక్షులు రేగుల కార్తీక్, అంతటి శ్రీకాంత్, కూనబోయిన రఘు, పాక్స్ డైరెక్టర్ ఒగ్గు రమేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు దాసరి శివ, నాయకులు కొట్టే వెంకన్న, ఎన్పిడిసిఎల్ సిబ్బందిట తిరుపతి, సంజీవ్ రెడ్డితో పాటు యువజన సంఘాల నాయకులు కునబోయిన సుధాకర్, ఒగ్గు మధు, యాస నిఖిల్, గోల్కొండ నాగరాజు, నార్ల సాయి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# గన్నేరువరం మండల కేంద్రంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

## జాతీయ జెండా ఆవిష్కరించిన తహసీల్దార్ ఇప్ప నరేందర్

**గన్నేరువరం, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):**
గన్నేరువరం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సెప్టెంబర్ 17 – తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గన్నేరువరం ఎమ్మార్వో ఇప్ప నరేందర్ జాతీయ జెండాను ఆవిష్కరించి, జెండా వందనం చేశారు. అనంతరం జాతీయ గీతం ఆలపించారు. ఎమ్మార్వో ఇప్ప నరేందర్ మాట్లాడుతూ.. “సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో మరువలేని రోజు. నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణ విమోచన పొందిన రోజు. ఆనాటి పోరాట యోధుల త్యాగాలను స్మరించుకోవాలి” అని అన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ ప్రణీత్ కుమార్, ఆర్ఐ రఘు రెవెన్యూ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

**గంగాధర సెప్టెంబర్17 (జనంసాక్షి):**
తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం గంగాధర పోలీస్ స్టేషన్‌లో మరియు ప్రభుత్వ కార్యాలయాలలో ఆయా గ్రామాలలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్సై బి వంశీకృష్ణ ఆయా గ్రామాలలో సర్పంచులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొని జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు.

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

**ఇల్లంతకుంట సెప్టెంబర్ 17(జనంసాక్షి )**
ఇల్లంతకుంట మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు, గ్రామపంచాయతీల్లో సెప్టెంబర్ 17న ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇల్లంతకుంట గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ మామిడి రాజు ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజా పాలన దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమ కారులను గుర్తుచేసుకుంటూ వారికి ఘనంగా సన్మానం చేశారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లోనూ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రైవేట్ విద్యాసంస్థల్లో కూడా వేడుకలు నిర్వహించి ప్రజా పాలన దినోత్సవ ప్రాముఖ్యతను తెలియజేశారు. ఇల్లంతకుంట గ్రామపంచాయతీలో జరిగిన కార్యక్రమంలో వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్లు,



గ్రామపంచాయతీ సిబ్బంది, ఉద్యమకారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.

# రైల్వే స్టేషన్ ఎదుట శివాజీ విగ్రహం వద్ద ముమ్మరంగా బయోమెట్రిక్ తనిఖీలు

◆శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా వన్‌టౌన్ పోలీసుల ఆకస్మిక తనిఖీలు..

◆పాత నేరస్థుల గుండెల్లో రైళ్లు పరిగెట్టిస్తున్న టెక్నాలజీ ఆధారిత నిఘా..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 జనంసాక్షి:** నిజామాబాద్ జిల్లా కేంద్రంలో శాంతిభద్రతల పరిరక్షణను మరింత పటిష్టం చేసే దిశగా పోలీస్ శాఖ అత్యంత కీలకమైన ముందడుగు వేసింది. నగరానికి ప్రధాన రాకపోకల కేంద్రంగా ఉన్న రైల్వే స్టేషన్ ఎదుట ఉన్న ఛత్రపతి శివాజీ విగ్రహం ప్రాంగణంలో వన్‌టౌన్ పోలీసులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఆకస్మిక బయోమెట్రిక్ తనిఖీలను నిర్వహించారు. రద్దీగా ఉండే ఈ కీలక ప్రాంతంలో ప్రయాణికులు, దారిన పోయేపోయే వ్యక్తులు అలాగే అనుమానాస్పదంగా సంచరించే వారిని లక్ష్యంగా చేసుకుని ఈ ప్రత్యేక తనిఖీల పర్వానికి శ్రీకారం చుట్టారు. ఈ తనిఖీల సమయంలో శివాజీ విగ్రహం కూడలి వద్ద పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. అక్కడ సంచరిస్తున్న పలువురిని ఆపి, వారి నుంచి వేలి ముద్రలు తదితర బయోమెట్రిక్ వివరాలను సేకరించారు. ఆ క్షణంలోనే అత్యాధునిక సాంకేతిక పరికరాల ద్వారా జాతీయ నేరస్థుల డాటాబేస్‌తో ఆ వివరాలను సరిపోల్చి, వారిపై రాష్ట్రంలో లేదా ఇతర ప్రాంతాల్లో ఏమైనా పాత కేసులు, పెండింగ్ వారెంట్లు, లేదా హిస్టరీ షీట్లు ఉన్నాయా అనే కోణంలో కూలంకషంగా ఆరా తీశారు. మాములు విచారణ కంటే బయోమెట్రిక్ విధానం అత్యంత పకడ్బందీగా ఉండటంతో, తప్పు చేయడానికి లేదా తలదాచు కోవడానికి ప్రయత్నించే నేరగాళ్లకు ఇది గట్టి చెక్ పెట్టేలా మారింది.

**పోలీస్ శాఖ ఈ చర్యలు ఎందుకోసం చేపడుతోంది?**

**నేరస్థుల కదలికలకు అడ్డుకట్ట వేయడానికి.**

రైల్వే స్టేషన్లు మరియు దానికి ఆనుకుని ఉండే రద్దీ ప్రాంతాలు నేరస్థులు ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి సులభంగా రాకపోకలు సాగించడానికి ప్రధాన మార్గాలుగా మారుతుంటాయి. దీన్ని గమనించిన పోలీస్ శాఖ, వ్యూహాత్మకంగా శివాజీ విగ్రహం వంటి రద్దీ కూడళ్ల వద్ద నిఘాను తీవ్రం చేసింది. బయోమెట్రిక్ ద్వారా క్షణాల వ్యవధిలో వ్యక్తి అసలు చరిత్ర బయటపడుతుండటంతో నేరస్థులు సులభంగా పోలీసుల చిక్కుతున్నారు.

**భద్రత మరియు నిఘా పటిష్టత**

రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు నిత్యం వేలాది మంది ప్రయాణికులు, స్థానికులతో రద్దీగా ఉంటాయి. ఇటువంటి ప్రధాన ప్రాంతాల్లో అసాంఘిక శక్తులు సంచరించకుండా ముందస్తు నివారణ చర్యల్లో భాగంగా ఈ తనిఖీలు అత్యంత కీలకం. ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు సంపూర్ణ రక్షణ కల్పించడమే పోలీసుల ప్రధాన ధ్యేయం.

**సాంకేతికతతో కూడిన పారదర్శక దర్యాప్తు**

కేవలం అనుమానంతో సాధారణ ప్రజలను ఇబ్బంది పెట్టకుండా, ఆధునిక టెక్నాలజీ (బయోమెట్రిక్) ఆధారంగా శాస్త్రీయ పద్ధతిలో నేర చరిత్రను నిర్ధారించుకోవడం ద్వారా పోలీసుల తనిఖీ విధానం మరింత పారదర్శకంగా మారుతుంది. ఇది నేరస్థులను తక్షణమే గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి దోహదపడుతుంది. మొత్తమ్మీద, నిజామాబాద్ వన్‌టౌన్ పోలీసులు రైల్వే స్టేషన్ ఎదుట ఉన్న శివాజీ విగ్రహం వద్ద చేపట్టిన ఈ బయోమెట్రిక్ తనిఖీలు నగరంలో శాంతిభద్రతల పరిరక్షణపై వారి ఉన్నత నిబద్ధతను చాటుతున్నాయి. భవిష్యత్తులోనూ ఇటువంటి ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిని ఉపేక్షించే ప్రసక్తే లేదని పోలీస్ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.



## ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం, విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

**కరీంనగర్, క్రైమ్ సెప్టెంబర్ 17 ( జనంసాక్షి ) :** భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం మరియు విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఆడిచర్ల రాజు హాజరయ్యారు. అభినందనీయమైన రోజు భారత్‌ను ప్రపంచ దేశాల సరసన అగ్రగామిగా నిలబెడుతున్న నరేంద్ర మోడీ జన్మదినం, విశ్వకర్మ జయంతి ఒకే రోజు రావడం ఎంతో శుభపరిణామమని, అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, ఓబీసీ మోర్చా నాయకులు గుజ్జ శ్రీనివాసరావు, పుప్పాల రఘు, కనుమల్ల గణపతి, కటకం లోకేష్, దురిశెట్టి సంపత్, కోలా అశోక్, వైద్య రామాంజనేయం, కదార్ల రతన్, గర్దాస్ సతీష్, గుండేటి శివకుమార్, గాజుల సప్ప, సుధాకర్ పటేల్, వాసు, కైలాస నవీన్, కందుల వెంకటేష్, వెంగళ రవిగోపాల్, కొమ్ము మధుకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

◆ప్రజా పాలనలో పారదర్శకత, సామాజిక న్యాయం, సమాన అవకాశాలే ప్రభుత్వ లక్ష్యం: నేరెళ్ల శారద ◆ సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.. ◆ దేశభక్తి గేయాలు, తెలంగాణ సాంస్కృతి కళాకారుల ప్రదర్శన ప్రజలను ఆకర్షించాయి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 (జనంసాక్షి)** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం కామారెడ్డి కలెక్టరేట్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కలెక్టరేట్‌కు చేరుకున్న నేరెళ్ల శారదకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. అనంతరం పోలీసు సిబ్బంది నుంచి ఆమె గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి అమరవీరుల స్తూపం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కళాకారులు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక నేపథ్యాన్ని ప్రతిబింబించేలా దేశభక్తి గీతాలు, తెలంగాణ జానపద నృత్యాలు, వివిధ సాంస్కృతిక కళారూపాలను ప్రదర్శించారు. కార్యక్రమానికి హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది కళాకారుల ప్రదర్శనలను ఆసక్తిగా తిలకించి అభినందించారు. ముఖ్య అతిథి నేరెళ్ల శారద మాట్లాడుతూ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం రాష్ట్ర చరిత్రలో ఎంతో ప్రాధాన్యత కలిగిన రోజని అన్నారు. నిజాం పాలన నుంచి ప్రజాస్వామ్య వ్యవస్థకు పరివర్తన చెందిన చారిత్రక ఘట్టాన్ని స్మరించుకోవడంతో పాటు ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రజా పాలనలో పారదర్శకత, అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి, సామాజిక సమానత్వం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను అధికారులు సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. కామారెడ్డి జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పురోగతిని కూడా ఆమె వివరించారు. ప్రభుత్వ పథకాలు, సేవలు ప్రజలకు సమర్థవంతంగా అందేలా అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, సాంస్కృతిక కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య విలువలను కాపాడాలి

**తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు చాడ కొండల్ రెడ్డి జెండా ఆవిష్కరణ**

**సైదాపూర్ సెప్టెంబర్ 17 (జనంసాక్షి)** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని సైదాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం జాతీయ జెండా ఆవిష్కరించారు జాతీయ గీతాన్ని తెలంగాణ గీతాన్ని ఆలపించారు అనంతరం అమరులైన వారిని స్మరించుకున్నారు ఈ సందర్భంగా చాడ కొండల్ రెడ్డి మాట్లాడుతూ రాచరిక వ్యవస్థనుండి తెలంగాణ సమాజం ప్రజాస్వామిక తెలంగాణ ప్రజా పాలన ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని అన్నారు అలాగే వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్ పిఏసిఎస్ సొసైటీల దగ్గర సింగిల్ విండో ఇంచార్జ్ చైర్పర్సన్ కొత్త తిరుపతి రెడ్డి, వెన్నంపల్లి సొసైటీ చైర్మన్ పంతంగి రవిందర్ జాతీయ జెండాలను ఎగురవేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుండారపు శ్రీనివాస్, బ్లాక్ అధ్యక్షులు మిట్టపల్లి కిష్టయ్య, సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ మరియు సొసైటీ డైరెక్టర్లు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సెల్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యూ ఐ, మహిళా కాంగ్రెస్, సోషల్ మీడియా విభాగ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రజాస్వామ్య విలువల పరిరక్షణే అమరవీరులకు నిజమైన నివాళి

**సత్యశోధక్ పాఠశాలలో తెలంగాణ ప్రజా పాలన, జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకలు**

**సిరికొండ, సెప్టెంబర్ 17 (జనంసాక్షి ):** నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు సాగించిన వీరోచిత పోరాటం స్వేచ్ఛ, సమానత్వం, ప్రజాస్వామ్య విలువలకు చిరస్మరణీయ ప్రతీకగా నిలిచిందని సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య అన్నారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం, జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం పాఠశాల ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం తెలంగాణ ప్రజలు సాగించిన మహోన్నత పోరాటం చరిత్రలో స్ఫూర్తిదాయక అధ్యాయంగా నిలిచిందన్నారు. నిరంకుశ పాలనలో అనేక అణచివేతలను ఎదుర్కొన్నప్పటికీ ప్రజలు ప్రదర్శించిన ధైర్యం, ఐక్యత, త్యాగం నేటి తరాలకు మార్గదర్శకమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం కేవలం పాలనా విధానం మాత్రమే కాదని, ప్రతి పౌరుడి హక్కులు, బాధ్యతలు, సమానత్వం, పరస్పర గౌరవం, సామాజిక బాధ్యతల సమాహారమని వివరించారు. ప్రజాస్వామ్య విలువలు బలపడినప్పుడే సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ముఖ్యంగా యువత చరిత్రను తెలుసుకోవడంతో పాటు ప్రజా స్వామ్య హక్కులు, బాధ్యతలపై అవగాహన పెంచుకుని చైతన్యంతో వ్యవహరించాలని సూచించారు. తెలంగాణ విముక్తి కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు సమాజంలో ఐక్యతను బలోపేతం చేయాలని, శాంతి, సౌభ్రాతృత్వం, సమానత్వ భావాలను పెంపొందించాలని పిలుపునిచ్చారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం మాత్రమే కాకుండా వారు ఆశించిన సమాజ



నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని అన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, సమానత్వం? సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడమే అమరవీరులకు మనమిచ్చే నిజమైన నివాళి అని ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య పేర్కొన్నారు. అనంతరం తెలంగాణ పోరాటంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళల హక్కుల సాదనే ధ్యేయం

**నేడు నిర్వహించే మహిళా సదస్సును జయప్రదం చేయాలి మాదిగ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుమ్ముట్ల పద్మ.**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 జనంసాక్షి: మాదిగ బిడ్డలకు ఉద్యోగాలైనా, రాజకీయ రంగంలోనైనా, చదువులైనా ఏ రంగంలోనైనా ఎదిగిన నాడే నాయకత్వ స్థానాల్లో నిలవగలమని, ఆనాడే సమాజంలో మన సమస్యలకు పరిష్కారం లభిస్తుందని మాదిగ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుమ్ముట్ల పద్మ పేర్కొన్నారు.మనం నాయకులుగా ఎదిగిన నాడే మన పనులు మనము చేసుకోవడంతో పాటు, మన జాతి సమస్యలను పరిష్కరించడానికి నడుము బిగించవచ్చని ఆమె పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ తమలో నాయకత్వ లక్షణాలను అలవర్చు కోవాలని, ఒకవేళ మనం నాయకులుగా ఎదగకపోతే భవిష్యత్తులో ఇతర నాయకుల ముంగిట్లోనే చేతులు కట్టుకొని నిలబడే దుస్థితి వస్తుందని ఆమె హెచ్చరించారు. ప్రతి గ్రామంలోనూ 'మహిళా కమిటీలు' ఏర్పాటైనప్పుడే మన హక్కుల కోసం గళం విప్పగలమని ఆమె స్పష్టం చేశారు. ఇటీవల కాలంలో మాదిగ మహిళలపై జరిగిన అన్యాయాలు, అత్యాచారాలపై ఆమె తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.కరోనా సమయంలో నలుగురు లారీ డ్రైవర్లను, క్లీనర్లుగా ఉన్న వారిని కాపాడే క్రమంలో జరిగిన సంఘటనలో లారీ వర్గీయులని చెప్పి వారిపై హత్య కేసులు బనాయించి అరెస్ట్ చేశారని, కానీ అదే మాదిగ మహిళలపై దాడులు జరిగినప్పుడు మాత్రం ఎలాంటి చట్టపరమైన కఠిన చర్యలు ఉండటం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. చట్టం ముందు అందరూ సమానులే. నిరుపేద మాదిగ మహిళలకు అన్యాయం జరిగితే స్పందించని అధికార వర్గాలు, బలహీన వర్గాల పట్ల ఒక రకమైన వివక్ష చూపుతున్నాయని ఆమె తీవ్రస్థాయిలో మండిపడ్డారు.రాష్ట్రంలో ఎక్కడైనా సరే మాదిగ బిడ్డలపై జరిగే అణచి వేతలను, అన్యాయాలను ఇకపై చూస్తూ ఊరుకోబోమని, మహిళల హక్కుల కోసం, రక్షణ కోసం మాదిగ మహిళా సమైక్య రాష్ట్రవ్యాప్తంగా మరింత గట్టిగా పోరాడుతుందని ఆమె ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈనెల19న నిజామాబాదు కేంద్రంలోని పులంగ్ చౌరస్తా సందీప్ గార్డెన్స్ లో నిర్వహించే మహిళా సదస్సుకు కుల మతాలకు కూ అతీతంగా మహిళలు అధికసంఖ్యలో పాల్గొనాలని ఆమే పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పెద్దోళ్ల యమున మాదిగ, కన్నూరు సుధ మాదిగ, సత్తెక్క లతో పాటు మాదిగ మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

## హిందీ దినోత్సవ వేడుకల్లో ప్రతిభ చాటిన విద్యార్థులు

**మండల స్థాయి వ్యాసరచన, చిత్రలేఖనం పోటీల్లో విజేతలకు బహుమతులు**



సదాశివనగర్, సెప్టెంబర్ 17 (జనంసాక్షి): సదాశివనగర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో హిందీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల స్థాయి వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.చిత్రలేఖనం పోటీలో మొదటి స్థానం భూమిక (10వ తరగతి), జెడ్పీహెచ్ఎస్ పద్మాజివాడి, రెండో స్థానం పి. గౌతమ్ (8వ తరగతి), జెడ్పీహెచ్ఎస్ మార్కల్ విద్యార్థులు సాధించారు. వ్యాసరచన పోటీలో మొదటి బహుమతి స్నేహ (10వ తరగతి), జెడ్పీహెచ్ఎస్ కల్వరాల్, రెండో స్థానం ప్రణీత (10వ తరగతి), జెడ్పీహెచ్ఎస్ పద్మాజివాడి విద్యార్థులు గెలుచుకున్నారు. విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేసి పంపించారు.కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శోభారాణి, హిందీ ఫోరం జిల్లా అధ్యక్షులు ఇంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి ఎస్. మహేందర్‌నాథ్, పీఆర్టీయూ మండల కార్యదర్శి జె. బసంత్‌రాజ్, హిందీ ఫోరం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇలియాజ్, రమేష్, ఉపాధ్యాయులు చంద్రమౌళి, శోభారాణి, సుకున, మెరున్నీసా బేగం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

**మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ - ఎంపీడీవో బింగి చిరంజీవి..**



రాయికల్ సెప్టెంబర్ 17 జనంసాక్షి : తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం రాయికల్ మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బింగి చిరంజీవి జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాలాపన చేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, సెప్టెంబర్ 17 నాటి చారిత్రక ప్రాధాన్యతను వివరించారు. 1948 సెప్టెంబర్ 17న నిజాం నిరంకుశ పాలన నుంచి తెలంగాణ ప్రాంతం విముక్తి పొంది భారతదేశంలో విలీనమైందని, అందుకే ఈ రోజును ప్రజా పాలన దినోత్సవంగా ప్రభుత్వం అధికారికంగా జరుపుతోందని అన్నారు. రజాకార్ల అరాచకాలను ఎదురించి, తెలంగాణ రైతాంగం, ప్రజలు చేసిన సాయుధ పోరాటం చరిత్రలో చిరస్మరణీయమని కొనియాడారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని, రాజ్యాంగ విలువలను కాపాడుతూ ప్రజా పాలనకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో సుష్మా, ఏపీవో దివ్య, సూపరింటెండెంట్, మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా బీజేవైఎం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహణ

**రక్తదాన శిబిరానికి హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు కులచారి దినేష్ కుమార్**



ఇందల్వాయి జనంసాక్షి ఇందల్వాయి మండల కేంద్రంలోని అందరి గ్రామంలో బీజేవైఎం మండల అధ్యక్షులు మోత్కూరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. దీనిలో రక్తదానం చేసిన యువకులు దాదాపు 100 వరకు యువకులు ముందుకు వచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కులచారి దినేష్ కుమార్ హాజరయ్యారు అనంతరం, బిజెపి జిల్లా అధ్యక్షులు కులచారి దినేష్ మాట్లాడుతూ భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ గత 25 సంవత్సరాలుగా ప్రజలకు ప్రధానిగా భారతదేశానికి ఎన్నో సేవలు అందించారని వారు గుర్తు చేశారు, 76వ జన్మదినం జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధాని నరేంద్ర మోడీ ఆయురారోగ్యా లతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షులు మోత్కూరి శ్రీనివాస్ గౌడ్ బిజెపి మండల అధ్యక్షులు జల్లెల్ల శ్రీనివాస్ మాజీ మండల అధ్యక్షులు నాయుడు రాజన్న సర్పంచులు కన్నె రాజేందర్ రామకృష్ణ గౌడ్ జగత్ సింగ్ శేఖర్ మండల సీనియర్ నాయకులు శ్రావణ్,మెండే అశోక్ లోకిని గోపి,లక్ష్మీనారాయణ,వాసు,యువ చైతన్య యూత్ క్లబ్ అధ్యక్షులు గంగిరెడ్డి రవి, కిసాన్,శ్రీనివాస్,బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సాయుధ పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి

కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 17, ( జనం సాక్షి) తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించకుండా భవిష్యత్ తరాలకు తెలియజేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ అన్నారు. సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సందర్భంగా గురువారం బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో జాతీయ జెండా, సీపీఐ జెండాలను ఆయన ఎగురవేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ నిజాం పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగం సాగించిన పోరాటంలో వేలాది మంది త్యాగాలు చేశారని పేర్కొన్నారు. బద్దం ఎల్లారెడ్డి, రావి నారాయణ రెడ్డి, మఖ్దూం మొహియుద్దీన్ తదితరులు ఉద్యమానికి నాయకత్వం వహించారని తెలిపారు. అనభేరి ప్రభాకర్‌రావు వంటి వీరుల త్యాగాలను గుర్తించాలని, రైతాంగ సాయుధ పోరాట చరిత్రను రాష్ట్ర ప్రభుత్వం పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ముస్తాబాద్ లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం



ముస్తాబాద్ సెప్టెంబర్ 17 ( జనం సాక్షి): ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ముస్తాబాద్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఎండి ఫారుక్, ఎంపీడీవో లచ్చులు, ఎస్సై జి జ్యోతి, పంచాయతీ కార్యదర్శులు, రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద జాతీయ జెండా ఎగురవేసిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గజ్జెల రాజు, బిజెపి మండల అధ్యక్షులు సౌల క్రాంతి కుమార్, వివిధ గ్రామాలలో గ్రామ సర్పంచులు,తెలంగాణ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ప్రజాసేవకు మరింత అంకితభావంతో పనిచేస్తామని నాయకులు పేర్కొన్నారు.

## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**కుటుంబానికి రూ.36 వేల అందజేత..**

గంభీరావుపేట, సెప్టెంబర్ 17 జనంసాక్షి; మండలంలోని మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన గెరిగంటి రాజు నెల రోజుల క్రితం మృతి చెందడంతో, గురువారం ఆయన కుటుంబ సభ్యులను స్నేహితులు పరామర్శించారు. కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న మిత్రులు తమ వంతు సాయం చేయాలని నిర్ణయించి తలకొంత చొప్పున రూ.36 వేల సాయం సేకరించారు. ఈ మొత్తాన్ని రాజు కుటుంబ సభ్యులకు అందజేసి, భవిష్యత్తులోనూ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.



## గంభీరావుపేటలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, పోలీస్‌స్టేషన్‌లో జాతీయ జెండా ఆవిష్కరణ**



గంభీరావుపేట, సెప్టెంబర్ 17 జనంసాక్షి; రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల వ్యాప్తంగా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయంతో పాటు వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, స్థానిక పోలీస్‌స్టేషన్‌లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ సెప్టెంబర్ 17, 1948న అప్పటి హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్‌లో విలీనం అయిందని తెలిపారు. ఈ చారిత్రక ఘట్టానికి 78 సంవత్సరాలు పూర్తై 79వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను వివరించారు. ప్రజల భాగస్వామ్యంతో ప్రజాపాలన మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవం





అస్తిత్వం కోసం ఉద్యమించి స్వరాష్ట్రంగా అవతరించిన తెలంగాణ నేడు అభివృద్ధి పథంలో ముందంజలో ఉన్నదని చెప్పడానికి చాలా సంతోషంగా ఉంది.ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం సెప్టెంబర్ 17వ తేదీని తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తున్నది.ప్రజా ప్రభుత్వం ద్వారా జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు క్లుప్తంగా మీ ముందు ఉంచుతున్నాను తెలియజేశారు.

**ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన ? ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కింద జిల్లాలో చేపట్టిన ప్రభుత్వ అభివృద్ధి పనులు,సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు చేర్చడం,రానున్న రోజుల్లో చేపట్టాల్సిన పనుల ప్రణాళికలు రూపొందించడంలో ప్రజలను భాగస్వామ్యులు చేయడం,రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలపై క్షేత్ర స్థాయిలో విస్తృత అవగాహన కల్పించడమే లక్ష్యంగా జిల్లాలో మార్చి 6వ తేదీ నుండి జూన్ 12 వ తేదీ వరకు ప్రజాపాలన ? ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతంగా అమలు చేయడం జరిగింది.

**శరవేగంగా రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ,అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్ మెంట్ అథారిటీకి ఇప్పటిదాకా 390 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయి.మూలవాగుపై ఉన్న బ్రిడ్జి నుంచి రాజన్న ఆలయం వరకు 47 కోట్ల 86 లక్షల రూపాయలతో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు తుది దశకు చేరుకున్నాయి.రాజన్న ఆలయ విస్తరణ,అభివృద్ధి,నిత్యాన్నదాన సత్రం నిర్మాణ పనులు 111 కోట్ల 25 లక్షలతో చేపట్టగా వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయి.ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం 99 కోట్ల 40 లక్షల రూపాయలను అదనంగా మంజూరు చేసింది.12 కోట్ల రూపాయలతో చేపట్టిన గుడి చెరువు బండ్ పార్కును ఇటీవలే ప్రారంభించుకోవడం జరిగింది.40 అడుగుల ఆది శివుని విగ్రహం ఆధ్యాత్మిక వైభవాన్ని చాటుతుంది. బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనులు తుది దశకు చేరుకున్నాయి.గుడి చెరువులో బోటింగ్ కోసం 1 కోటి 40 లక్షల రూపాయలు మంజూరు కాగా,టెండర్ ప్రక్రియ తుది దశకు చేరుకుంది.నాంపెల్లి గుట్టపై ఇండియన్ ఎయిర్ ఫోర్స్ సహకారంతో ఎయిర్ క్రాఫ్ట్ ఏర్పాటు చేసే పనులు జరుగుతున్నాయి.రాజన్న ఆలయ గోశాల నిర్మాణానికి వేములవాడ రూరల్ మండలం మర్రిపెల్లిలో 40 ఎకరాల భూమి కేటాయించడం జరిగింది. భీమేశ్వర స్వామి ఆలయం 6 కోట్ల రూపాయలతో భక్తుల సౌకర్యార్థం అభివృద్ధి పనులు చేయించడం జరిగింది.

**ఇందిరా మహిళా శక్తి**

మహిళల అభ్యున్నతే ధ్యేయంగా ఇందిరా మహిళా శక్తిలో భాగంగా డీఆర్డీఓ,మెప్మా ఆధ్వర్యంలో జిల్లాలోని స్వయం సహాయక సంఘాలకుఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 1 వేయి 563 సంఘాలకు 187కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాలు ఇవ్వడం జరిగింది. స్త్రీనిధి ద్వారా ఇప్పటిదాకా రూ.20 కోట్ల రుణాలు ఇవ్వడం జరిగింది. చేయూత పింఛన్ల ద్వారా జిల్లాలో 1 లక్షా 13 వేల 375 మంది పింఛన్ దారులకు ప్రతి నెలా రూ.24 కోట్ల 40 లక్షలు పంపిణీ చేయడం జరుగుతుంది.జిల్లాలో ఇప్పటివరకు 41 కోట్ల స్త్రీనిధి రుణాలతో 1 వేయి 984 యూనిట్లను గ్రౌండింగ్ చేయడం జరిగింది.జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు,రెసిడెన్షియల్ విద్యాలయాల్లోని విద్యార్థులకు ఇప్పటివరకు 50 వేల 745 యూనిఫాంలు కుట్టించి అందజేయడం జరిగింది.జిల్లా కేంద్రంలో 5 కోట్ల రూపాయలతో చేపట్టిన ఇందిరా మహిళా శక్తి జిల్లా సమాఖ్య భవనం ప్రారంభానికి సిద్ధంగా ఉంది.

**వస్త్ర పరిశ్రమ కార్మికులకు చేతి నిండా పని**

జిల్లాలోని వస్త్ర పరిశ్రమ కార్మికులు,అనుబంధ రంగాల కార్మికులకు ప్రజా ప్రభుత్వం చేతి నిండా పని కల్పించడంతో పాటు భరోసా కల్పించేందుకు పకడ్బందీ చర్యలు తీసుకుంటూ ముందుకు సాగుతుంది.రాష్ట్రంలోని మహిళలకు కానుకగా పంపిణీ చేసేందుకు 6 కోట్ల 86 లక్షల మీటర్ల ఇందిరా మహిళా శక్తి చీరల వస్త్రోత్పత్తి ఆర్డర్ సిరిసిల్ల మరమగ్గాలకు 2025లో కేటాయించడం జరిగింది. ఈ సంవత్సరం ఇందిరా మహిళా శక్తి చీరల వస్త్రోత్పత్తి ఆర్డర్ మొదటి విడతగా 4 కోట్ల 70 లక్షల మీటర్ల ఆర్డర్ రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 133 మ్యాక్స్ సంఘాలకు కేటాయించడం జరిగింది. దీని ద్వారా 6 వేల మంది కార్మికులకు ఉపాధి కలుగుతుంది.స్కూల్ యూనిఫాం కోసం 30 లక్షల 31 వేల మీటర్ల వస్త్రాన్ని మ్యాక్స్ సంఘాల ద్వారా కొనుగోలు చేయడం జరిగింది.నేతన్నకు పొదుపు పథకం కింద జిల్లాలోని 4 వేల 963 మంది మరమగ్గాల కార్మికులకు 12 కోట్ల 40 లక్షల రూపాయలను ప్రభుత్వ వాటా కింద విడుదల చేయడం జరిగింది. జిల్లాలోని 5 వేల 534 మరమగ్గాల,అనుబంధ రంగాల కార్మికులకు ప్రతి నెలా వాటా జమచేయడం జరుగుతుంది.ఇందులో 214 చేనేత, అనుబంధ కార్మికులను నమోదు చేయడం జరిగింది.దీనికి గానూ ప్రభుత్వ వాటా కింద 2 కోట్ల 98 లక్షల రూపాయలు ప్రతి నెలా జమ చేయడం జరుగుతుంది. వేములవాడలో 50 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసిన యారన్ డిపో ద్వారా 90 శాతం క్రెడిట్ పై నూలును ఇవ్వడం జరుగుతుంది.నేతన్న భద్రత పథకం కింద 5 వేల 864 మంది మరమగ్గాల కార్మికులు, 214 మంది చేనేత కార్మికులకు బీమా సౌకర్యం కల్పించడం జరిగింది.ఇప్పటివరకు అకాల మరణం చెందిన మరమగ్గాల,చేనేత రంగాలకు సంబంధించిన 132 మంది కార్మిక కుటుంబాలకు 5 లక్షల రూపాయల చొప్పున 6 కోట్ల 60 లక్షల రూపాయలు అందజేయడం జరిగింది.చేనేత కార్మికులకు వేతన ప్రోత్సాహం కింద జియో ట్యాగ్ అయిన మగ్గాల నుంచి నిర్దిష్ట ఉత్పత్తి ప్రమాణాల ఆధారంగా మొదటి మూడు నెలల్లో 109 మంది చేనేత కార్మికులు 4 వేల 500 చొప్పున,105 మంది అనుబంధ కార్మికులు పదిహేను వందల రూపాయల చొప్పున మొత్తం 6 లక్షల 48 వేల రూపాయల ప్రయోజనం పొందారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో రగుడు జంక్షన్ వద్ద 3 కోట్ల 10 లక్షల రూపాయలతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ వైభవాన్ని చాటేలా వస్త్ర తయారీలో వివిధ దశలు వివరిస్తూ, ప్రతిమలు, జోటా నమూనాతో చేపట్టిన జంక్షన్ సుందరీకరణ పనులు ప్రారంభించుకోవడం జరిగింది.

**పేదల ఆహార భద్రతకు భరోసా**

పీడీఎస్ వ్యవస్థ పేదల ఆహార భద్రతకు భరోసా ఇస్తోంది.అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం సన్న బియ్యంపంపిణీని విజయవంతంగా కొనసాగిస్తున్నది.5 లక్షల 77 వేల 547 మందికి సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతున్నది.

**నూతన రేషన్ కార్డులు**

జిల్లాలో కొత్తగా 24 వేల
643 రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. 1 లక్ష 95 వేల 915 స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది.ప్రతి నెలా 3 వేల 737 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం లబ్దిదారులకు అందించడం జరుగుతున్నది.500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా పథకం కింద జిల్లాలో ఇప్పటివరకు 1 లక్ష 4 వేల 58 కుటుంబాల బ్యాంక్ ఖాతాల్లో 11 కోట్ల 51 లక్షల రూపాయల సబ్సిడీ సొమ్ము జమ చేయడం జరిగింది.

**రైతు రుణమాఫీ**

రైతు భరోసా కింద ఈ వానాకాలం సీజన్లో 1 లక్ష 27 వేల 884 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో మొత్తం రూ.149 కోట్ల 32 లక్షల రూపాయలను జమ చేయడం జరిగింది.46 వేల 492 మంది రైతులకు రూ.2 లక్షల చొప్పున 370 కోట్ల 75లక్షల రుణ మాఫీ చేశాము. ప్రకృతి వ్యవసాయం కింద 2 వేల మంది రైతులను ఎంపిక చేసుకొని జిల్లాలోని 16 క్లస్టర్లలో ప్రకృతి వ్యవసాయం చేయించడం జరుగుతున్నది. ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ఇప్పటివరకు 3 వేల 3 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటడం జరిగింది. వేములవాడలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం తాత్కాలికంగా ప్రారంభించి, రైతులకు సేవలు అందించడం జరుగుతుంది. అలాగే శాశ్వత భవన నిర్మాణానికి వేములవాడ రూరల్ మండలం మర్రిపెల్లిలో 40 ఎకరాల స్థలం కేటాయించడం జరిగింది.

**నీటి పారుదల.. పనుల్లో పురోగతి**

జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులు, కాలువలు, చెరువులు, ఇతర నీటి పారుదల పనులు పురోగతిలో ఉన్నాయి. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ స్టేజీ-2 ఫేస్-1 లో రుద్రంగి చెరువు (కలికోట సూరమ్మ చెరువు) అలాగే మర్రిపల్లి చెరువుల యొక్క నీటి నిల్వ సామర్థ్యం పెంచే పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. రుద్రంగి చెరువు అలుగు పనులు పూర్తయ్యాయి. మట్టికట్ట, తూముల పనులు అలాగే మర్రిపల్లి చెరువు కట్ట పనులు అభివృద్ధి దశలో ఉన్నాయి. కెనాల్ నెట్వర్క్ ప్యాకేజ్-2 కలికోట సూరమ్మ చెరువు క్రింద 43 వేల 100 ఎకరాల ఆయకట్టుకు సంబంధించిన డిస్ట్రిబ్యూటరీలు, పిల్ల కాలువల సర్వే పూర్తి కాగా, భూ సేకరణ పనులు పురోగతిలో ఉన్నాయి. దీని ద్వారా జిల్లాలోని 4 వేల 200 ఎకరాల ఆయకట్టు సాగులోకి రానుంది. కెనాల్ నెట్వర్క్ ప్యాకేజ్-3 కింద జిల్లాలో 18 వేల 292 ఎకరాలకు సాగునీరు అందుతుంది. గ్రామీణ వ్యవసాయాభివృద్ధిని ప్రోత్సహించడం లక్ష్యంగా "ప్రగతి ప్రణాళిక" కింద సుమారు 100 చెరువులలో పూడిక తొలగింపు పూర్తయింది.

**ఇందిరమ్మ ఇండ్లు**

అర్హులైన వారిసొంతింటి కలనుఇందిరమ్మ ఇండ్ల పథకం కింద సాకారం చేయడం జరుగుతుంది.జిల్లాలో 7 వేల 88 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా,ఇప్పటివరకు 3 వేల 797 గృహ నిర్మాణాలు పూర్తి అయ్యాయి. మిగితావి వివిధ దశల్లో ఉన్నాయి.ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేసుకుంటున్న లబ్దిదారుల బ్యాంక్ ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం నేరుగా ఆర్థిక సహాయం జమ చేస్తున్నది. ప్రతి మండల కేంద్రంలో లబ్దిదారుల అవగాహన కొరకు నమూనా గృహాలు ఒక్కోటి 400 చదరపు అడుగుల్లో 5 లక్షల రూపాయలతో జిల్లాలో మొత్తం 11 గృహాలు కూడా పూర్తి అయ్యాయి.

**మహాలక్ష్మి పథకం**

జిల్లాలో 2023 డిసెంబర్ నుంచి ఇప్పటి వరకు 184 కోట్ల 85లక్షల రూపాయల విలువైన 457 లక్షల జీరో టికెట్లపై మహిళలు ప్రయాణం చేశారు.విధి నిర్వహణతో పాటు, వివిధ పుణ్యక్షేత్రాలు, పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచిత ప్రయాణం చేస్తున్నారు.

**గృహజ్యోతి పథకం**

ఈ పథకం ద్వారా మార్చి 2024 నుంచి 28 లక్షల 79 వేల జీరో కరెంట్ బిల్లులు జారీ చేసి, రూ. 113 కోట్ల లబ్ది చేకూర్చాము. ఈ ఏడాది 1 వేయి 838 కొత్త వ్యవసాయ విద్యుత్ సర్వీసులు అందించాము. 4 వేల 448 పవర్ లూమ్ లబ్దిదారులు సబ్సిడీ ప్రయోజనంపొందుతున్నారు. ఇందిరమ్మ ఇండ్లపైవిద్యుత్ లైన్ల మార్పిడి కింద ఇప్పటివరకు 36 పనులు పూర్తి చేశాము.

**వైద్యారోగ్య శాఖ**

జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈ ఏడాది ఇప్పటివరకు 1వేయి948 ప్రసవాలు చేయడం జరిగింది.ఆరోగ్యశ్రీ కింద 4 వేల 692 మంది రోగులురూ.14 కోట్ల విలువైన ఆపరేషన్లు, ఇతర వైద్య సేవలు పొందడం జరిగింది.

**ఆధునిక పాఠశాలల ఏర్పాటుకు శ్రీకారం**

ప్రభుత్వ విద్యాలయాల్లో కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు ప్రజా ప్రభుత్వం ఆధునిక పాఠశాలల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది.అలాగే సిరిసిల్ల లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కోనరావుపేట లోని మోడల్ స్కూల్ ను తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ గా ఎంపిక చేయడం జరిగింది. వేములవాడ నియోజకవర్గం చందుర్తి మండలం మూడపల్లిలో 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి భూమిపూజ చేయడం జరిగింది. పనులు పురోగతిలో ఉన్నాయి.

పరిశ్రమల అవసరాలు తీర్చేలా, ఉపాధికి ఊతమిచ్చేలా,ప్రస్తుత మార్కెట్ డిమాండ్ కు అనుగుణంగా యువతకు నూతన టెక్నాలజీ,ఆధునిక యంత్రాలు, ఏఐ,తదితర అంశాల్లో నైపుణ్య శిక్షణ ఇస్తూ వివిధ రంగాల్లో స్థిరపడేందుకు అలాగే పరిశ్రమల అవసరాలు తీర్చేందుకు ప్రజా ప్రభుత్వం అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు (ఏటీసీ) లను ఏర్పాటు చేస్తుంది.వేములవాడ నియోజకవర్గంలోని రుద్రంగి మండల కేంద్రంలో 45 కోట్ల 15 లక్షల రూపాయలతో ఏటీసీ నిర్మాణానికి ఇటీవలే భూమిపూజ చేశాం.ప్రస్తుతం తంగళ్ళపల్లి మండలం మండేపల్లిలో తాత్కాలికంగా ఏటీసీ కేంద్రాన్ని నిర్వహిస్తూ యువతకు ఏడు విభాగాల్లో శిక్షణ అందించడం జరుగుతుంది.శిక్షణ పూర్తిచేసుకున్న యువతకు స్థానికంగానే కాకుండా విదేశాలలో తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ (టామ్ కామ్) ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుంది.

**సంక్షేమ శాఖ**

రాష్ట్రీయ వయోశ్రీ యోజన ద్వారా జిల్లాలోని 3 వేల 521 మంది సీనియర్ సిటిజన్లకు 2 కోట్ల 90 లక్షల రూపాయలతో 16 వేల 631 సహాయ ఉపకరణాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయి.జిల్లాలో ఇప్పటివరకు 16 అంగన్వాడీ భవనాలు పూర్తి చేసి ప్రారంభించడం జరిగింది.అంగన్వాడీ కేంద్రాల్లో కార్పొరేట్ స్థాయి వసతులు కల్పిస్తూ విద్యార్థుల సంరక్షణకు అన్ని చర్యలు తీసుకోవడం జరిగింది.ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన వారందరికీ అందిస్తున్నాం. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యులై ప్రజల వద్దకు తీసుకువెళ్తూ విజయవంతం చేయడానికి కృషి చేస్తున్న ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు, న్యాయ అధికారులు, సిబ్బందికి, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ సమాచారాన్ని నిరంతరం చేరవేస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు అభినందనలు.ఈ సందర్భంగా మీ అందరికీ మరోసారి శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన ముగించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మున్సిపల్ చైర్మన్లు జిందం కళ, పుల్కం రాజు, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు శ్రీధర్ బాబు, కే ఎస్ బీ కుమారి, డీఎస్పీలు నాగేంద్రాచారి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# సంస్థ మనుగడ, కార్మికుల సంక్షేమానికి టీజీబీకేఎస్ అండగా ఉంటుంది

## ఫిట్ కమిటీ పరిచయ కార్యక్రమంలో ఐలి శ్రీనివాస్



**యైటింక్లైన్ కాలనీ (జనంసాక్షి)సెప్టెంబర్ 17:** సింగరేణి సంస్థ మనుగడ, అభివృద్ధితో పాటు కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత, హక్కుల పరిరక్షణకు టీజీబీకేఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని టీజీబీకేఎస్ ఆర్జీ-2 ఏరియా ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్ అన్నారు.ఆర్జీ-2 ఏరియా వకీల్‌పల్లి గని నూతన ఏజెంట్ విజయ్ కుమార్, మేనేజర్ మల్లేశంను ఐలి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఫిట్ సెక్రటరీ వెంకటేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన ఫిట్ కమిటీ సభ్యులను ఏజెంట్, మేనేజర్‌కు పరిచయం చేశారు.ఈ సందర్భంగా ఐలి శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుతో పాటు భద్రతా ప్రమాణాల పాటింపు, నాణ్యమైన బొగ్గు ఉత్పత్తిలో కార్మికుల సహకారం కీలకమని పేర్కొన్నారు. యాజమాన్యం, కార్మికులు పరస్పర సహకారంతో పనిచేసినప్పుడే సింగరేణి మరింత అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. నూతన ఫిట్ కమిటీ సభ్యులు ఐకమత్యంతో పనిచేస్తూ కార్మికుల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. ప్రతి సమస్యను యాజమాన్యం, యూనియన్ నాయకత్వం దృష్టికి తీసుకువచ్చి సమన్వయంతో పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. కార్మికుల భద్రత, సంక్షేమం, సంస్థ అభివృద్ధి కోసం టీజీబీకేఎస్ నాయకత్వం నిరంతరం కార్మికుల వెన్నంటే ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ నాయకులు ఐ. సత్యం, బేతి చంద్రయ్య, హరిప్రసాద్, నరేష్, రవితేజ, దాసరి శ్రీనివాస్ పాల్గొన్నారు. నూతన పిట్ కమిటీ సభ్యులు వెంకటస్వామి, బిక్షపతి, బియ్యాల శంకర్, రవి యాదవ్, దినేష్, అరవింద్, సతీష్, వినోద్, కుమారస్వామి, రంజిత్, రమేష్, మనోజ్, సందీప్, వేణు, మల్లేష్ నాయక్, సాయి, రత్నాకర్, సంజీవ్, విష్ణు, ప్రదీప్, వివేక్, హేమచందర్, సముద్రాల సాయి, లక్ష్మణ్, కరుణాకర్ తదితరులను యాజమాన్యానికి పరిచయం చేశారు.



# బోయిన్ పల్లి లో ఘనంగా ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు

**బోయినపల్లి సెప్టెంబర్ 17 (జనంసాక్షి)** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం బోయినపల్లి మండల బీజేపీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు ఎడపల్లి పరశురామ్ కేక్ కట్ చేసి కార్యకర్తలకు, ప్రజలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 25 ఏళ్లుగా ప్రజాజీవితంలో ఉన్న మోదీ, భారత్‌ను ప్రపంచ వేదికపై శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారన్నారు. విద్యా, మౌలిక వసతులు, ఆర్థికాభివృద్ధి రంగాల్లో దేశాన్ని ముందంజలో నిలిపారని కొనియాడారు. వేములవాడ రాజరాజేశ్వర స్వామి, వరదవెల్లి దత్తాత్రేయ స్వామి ఆశీస్సులు మోదీకి ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

**సాయంత్రం ఇళ్లలో దీపాలు వెలిగించాలి**

మోదీ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ మండల ప్రజలందరూ పార్టీలకు అతీతంగా గురువారం సాయంత్రం 7 గంటలకు ఇళ్లలో 'ఆశీర్వాద దీపం' వెలిగించాలని పరశురామ్ పిలుపునిచ్చారు.

**విశ్వకర్మ జయంతి శుభాకాంక్షలు**

విశ్వకర్మ జయంతి సందర్భంగా మండలంలోని విశ్వకర్మ సోదర సోదరీమణులకు పరశురామ్ శుభాకాంక్షలు తెలిపారు. తమ నైపుణ్యం, శ్రమతో సమాజ నిర్మాణంలో విశ్వకర్మ సమాజం కీలక పాత్ర పోషిస్తోందన్నారు.



## టేబుల్ టెన్నిస్, షటిల్ బ్యాడ్మింటన్‌లో

# కంపెనీ స్థాయికి ఎంపికైన క్రీడాకారులు

**యైటింక్లైన్ కాలనీ,(జనంసాక్షి) సెప్టెంబర్ 17:** WPS&GA 2026-27 క్రీడల్లో భాగంగా ఆర్జీ-1, ఆర్జీ-2 ఏరియాల నియర్ బై ఏరియా క్రీడాకారుల ఎంపిక పోటీలు గురువారం 8వ ఇంక్లైన్ కాలనీలోని సి ఈ ఆర్ క్లబ్‌లో నిర్వహించారు. టేబుల్ టెన్నిస్, షటిల్ బ్యాడ్మింటన్ విభాగాల్లో ఆర్జీ-1, ఆర్జీ-2 ఏరియాలకు చెందిన క్రీడాకారులు పాల్గొని ప్రతిభ కనబరిచారు. వీరిలో ప్రతిభ ఆధారంగా కంపెనీ స్థాయి పోటీలకు అర్హులైన క్రీడాకారులను ఎంపిక చేశారు.టేబుల్ టెన్నిస్ విభాగం: పి. వినోద్, ఎం. క్రాంతి కుమార్, ఏ. అనిల్ రావు, సాయి భరత్, ఎండి.రజాక్, ఎంవీ. రమణారావు, ఏ.రవీందర్ రెడ్డి, కే. తిరుపతి, డి. దీప్తి, ఇ.దివ్య ఎంపికయ్యారు. స్టాండ్‌బైగా బి.రవి కుమార్ (మెన్స్), పి.సంపత్ (వెటరన్స్), కుసుమ స్వరూప (విమెన్స్) నిలిచారు.

**షటిల్ బ్యాడ్మింటన్ విభాగం:** బి.విజయ్ కుమార్, బి.అంజయ్య, కే.రమేష్,జి.అరుణ్ కుమార్, ఎం.వి.రమణారావు, వి.మహేష్, రాజు, కొత్త రమేష్, దీప్తి, గాయత్రి కంపెనీ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. స్టాండ్‌బైగా జి. రాజశేఖర్ (మెన్స్) సమ్మయ్య (వెటరన్) స్వరూప (విమెన్స్) నిలిచారు. ఎంపికైన క్రీడాకారులను స్పోర్ట్స్ సూపర్వైజర్ నరేందర్ రెడ్డి, కోఆర్డినేటర్లు మహమ్మద్ అక్రమ్, జనరల్ కెప్టెన్ ఏ.రవీందర్ రెడ్డి అభినందించారు. కంపెనీ స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఆర్జీ -2 ఏరియా ఖ్యాతిని ఇనుమడింపజేయాలని వారు ఆకాంక్షించారు.



# ఘనంగా మోదీ జన్మదిన వేడుకలు

**యైటింక్లైన్ కాలనీ,(జనంసాక్షి) సెప్టెంబర్ 17:** భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 76వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని 8వ కాలనీ 16వ డివిజన్‌లోని వినాయక మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయురారోగ్యాలతో ఉండాలని, దేశ ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. మోదీ 25 ఏళ్ల ప్రజా సేవను పురస్కరించుకుని 'సేవా సంకల్ప్ అభియాన్' పేరుతో సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో 8వ కాలనీ బీజేపీ మండల అధ్యక్షుడు ఆకుల శశికుమార్, బీజేపీ సీనియర్ నాయకులు లింగం నాయక్, దూడపాక కుమార్, యువమోర్చా మండల అధ్యక్షుడు ఐలవేని అనిల్ కుమార్, అఖిల్ గౌడ్, రామంచ శ్రావణ్, కాశెట్టి వెంకన్న, దామసాని సూర్య ప్రకాష్, శివ, రోహిత్, చిరంజీవి, మాసబత్తుల రవీందర్, తోట మల్లయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా

# తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలు

## భారత ప్రధాని పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు

**కథలాపూర్ సెప్టెంబర్ 17( జనం సాక్షి)** కథలాపూర్ భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం రోజున పార్టీ మండల కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి మండల అధ్యక్షులు మల్యాల మారుతి జాతీయ జెండా ఆవిష్కరణ చేసారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కాంగ్రెస్ పార్టీ అధికారికంగా నిర్వహించకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేసారు అలాగే నిజాం పాలనలో ఎంతో మంది ప్రాణ త్యాగం చేసి అమరులయ్యారని వారు గుర్తు చేసారు.అనంతరం ప్రజా నాయకులు భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి 76 జన్మదినం సందర్భంగా బీజేపి మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు మరియు అర్చన చేపించి శ్రీ నరేంద్ర మోదీ ఆయురారోగ్యాలు కలగాలని ఇక ముందు కూడా దేశ సేవలో ముందుకు వెళ్లాలని ఆకాంకిస్తూ పూజ అనంతరం మిఠాయి పంపిని చేసారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కొడిపెల్లి గోపాల్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వరావు,మాజీ మండలాధ్యక్షులు కంటే సత్యనారాయణ ,సీనియర్ నాయకులు బద్రి సత్యం,గాందారి శ్రీనివాస్, కథలాపూర్ మహేష్, నరెడ్ల రవి,గడ్డం జీవన్ రెడ్డి,దండిక లింగం,బొమ్మ మధు,కంటే రాజం,ఆరే శివ,కాసోజి ప్రతాప్,రాంసింగ్, ప్రసాద్, రాజేష్, మహేష్, కిషోర్,శ్రీకర్,వినయ్,కమలాకర్,మహేష్,గంగాధర్,చారి,ప్రభూ,ప్రశాంత్,సాయి,బూమయ్య,వీరేందర్,మల్లేష్, రాజేందర్ పాల్గొన్నారు.

# కథలాపూర్ మండల కేంద్రంలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

**(కథలాపూర్ సెప్టెంబర్ 17 జనం సాక్షి )** కథలాపూర్ మండల కేంద్రంలోని విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. మండల కేంద్రంలోని 19 గ్రామాల విశ్వబ్రాహ్మణులు మండల కేంద్రంలోని విశ్వకర్మ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు స్వర్ణకార సంఘం అధ్యక్షుడు జలంధర్ మాట్లాడుతూ విశ్వకర్మ భగవాన్ ఆదిదేవుడు విశ్వ సృష్టికి మూలకర్త శిల్పకలకు అది గురువు విశ్వకర్మ బగవానుడు అని తెలియజేశాడు విశ్వకర్మ ఏ ఏ శుభకార్యం కైనా విశ్వబ్రాహ్మణులు ముందుండి పనిచేస్తూ ఉంటాడు కానీ ప్రభుత్వం గుర్తించడం లేదు ఆన్లైన్ టెక్నాలజీమ్ రావడంతో చేతివృత్తులకు పనులు లేక చాలా ఇబ్బందుల్లో ఉన్నటువంటి విశ్వకర్మలకు 50 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్క రికి ప్రభుత్వం గుర్తించి పెన్షన్ ఇవ్వాలని విశ్వకర్మ జయంతి సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలోని మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు శ్రీధర్ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు జలంధర్ మరియు కథలాపూర్ స్థానిక సర్పంచి లేవనంది శేఖర్ ఉప సర్పంచ్ చెట్పల్లి ప్రసాద్ మరియు విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# కథలాపూర్ లో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**కథలాపూర్ సెప్టెంబర్ 17 (జనం సాక్షి)** కథలాపూర్ మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మరియు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో గురువారం రోజు ప్రజాపాల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మరియు సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజా పాలన దినోత్సవన్ని పురస్కరించుకొని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు, కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయితి నాగరాజు జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు, అనంతరం ప్రజాపాలనలో ప్రభుత్వం సాధించిన విజయాలను తెలియజేశారు,

ఈ కార్యక్రమంలో కథలాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పుంద్ర నారాయణరెడ్డి, వైస్ చైర్మన్ పులి శిరీష హరిప్రసాద్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు న్యావనంది శేఖర్, వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కాశవత్రి వంశీ, ఏఎంసి డైరెక్టర్లు జగన్రావు,కారపు గంగాధర్, ఆకుల శంకర్, అల్లం కొండ విజయ్, పాకిటి రాజారెడ్డి, రమేష్, కథలాపూర్ ఉపసర్పంచ్ చెట్పల్లి ప్రసాద్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంబటి రాధాకృష్ణఅలాగే కాంగ్రెస్ నాయకులు తలారి మోహన్,ఎండి ముబీన్, ఎండి మొయినుద్దీన్, లతోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు.




## సెప్టెంబర్ 17 ముమ్మాటికి విద్రోహ దినమే పి డి ఎస్ యూ

**బోధన్, సెప్టెంబర్ 17 ( జనంసాక్షి ) :**

సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజలకు విద్రోహ దినమే అని పిడి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ అన్నారు. ఈ మేరకు గురువారం బోధన్ పట్టణంలో మధుమలంచ జూనియర్ కళాశాలలో " 1948 సెప్టెంబర్ 17 విద్రోహ దినం" సదస్సు ను పి డి ఎస్ యూ బోధన్ డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యవక్తగా హాజరైన పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ మాట్లాడుతూ, నాయకులు మాట్లాడుతూ నాటి నిజాంనిరంకుశ పాలనకు కాశీంరజ్వీ ఆగడాలకు అకృత్యాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు నాయకులు పోరాటం చేశారని, దొరలు, భూస్వాములు,పటేల్, పట్వారిలు ,జమీందారులు దోపిడి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ప్రజలకు భూములు దక్కాలని తెలంగాణ సాయిధ పోరాటం నిర్వహించి లక్షల ఎకరాలను ప్రజలకు పంచారని, స్వతంత్రం వచ్చాక తెలంగాణ కు వచ్చిన పటేల్ సైన్యాలు వేల మంది కమ్యూనిస్టు నాయకులను కార్యకర్తలను ఊచకోత కోసి చంపేశారని, తెలంగాణ ఆడబిడ్డలను బట్టలు విప్పి బతుకమ్మ లాడించిన నీచ చరిత్ర సర్దార్ వల్లభాయ్ పటేల్ కి దక్కుతుందని , కావున తెలంగాణ ప్రజలకు సెప్టెంబర్ 17 ముమ్మాటికి విద్రోహ దినమేనని అన్నారు. నేడు విద్యారంగా సమస్యల పైన తెలంగాణ సాయిధ పోరాట స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ,పి డి ఎస్ యూ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ కార్తీక్, బోధన్ డివిజన్ నాయకులు సాయినాథ్, నిఖిల్, సాయికిరణ్, వంశీ,ప్రసాద్ ,రాజు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి బోధన్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో విమోచన దినోత్సవ వేడుకలు

**బోధన్, సెప్టెంబర్ 17 ( జనంసాక్షి )**



సెప్టెంబరు 17 తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ బోధన్ పట్టణ అధ్యక్షులు పసుపులేటి గోపి కిషన్ ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జాతీయ జెండాను ఎగుర వేశారు, అలాగే ప్రధాని నరేంద్ర మోడీ 76వ పుట్టినరోజు వేడుకలు శక్కనగర్ రామాలయంలో వారి పేరు మీద అర్చన పూజ కార్యక్రమం నిర్వహించారు. ప్రధానమంత్రి భారతదేశాన్ని ప్రపంచంలోని అగ్రస్థానంలో నిలబెట్టడం కోసం నిరంతరం కృషి చేస్తున్నటువంటి వారి త్యాగానికి దేశ ప్రజలందరూ మద్దతుగా నిలిచి ఆ భగవంతుడు ఆశీర్వాదాలు వారిపై ఉంటూ ఆయురారోగ్యాలు వారికి ఇవ్వాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు. ఈకార్యక్రమంలో బిజెపి బోధన్ మాజీ పట్టణ అధ్యక్షులు కొలిపాక బాలరాజు, సీనియర్ నాయకులు గొడుగు ధర్మపురి, హన్మండ్లు చారి గుంత గంగాధర్ , పట్టణ ప్రధాన కార్యదర్శి మిర్జాపూర్ అరవింద్, నాయకులు కందికట్ల శ్రీనివాస్, పెరక వెంకటేష్, కార్యదర్శి దేవకాటే శివరాజ్, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు ఏనుగంటి గౌతమ్ గౌడ్, దళిత మోర్చా అధ్యక్షులు కలిగోట కృష్ణ, నాయకులు స్వప్నిల్, చరణ్ , దుర్గా ప్రసాద్, గద్దం శ్రీనివాస్, లింగు వినోద్, రాములు, కిరణ్, రాజు, నర్సింహులు , శ్రీను, శ్రీకాంత్ కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

### గుర్తుతెలియని మహిళ మృతదేహం గుర్తింపునకు పోలీసుల విజ్ఞప్తి

**కరీంనగర్, క్రైమ్ సెప్టెంబర్ 17 ( జనంసాక్షి ) :**



కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కృష్ణానగర్‌లోని కల్యాణి గార్డెన్ ముందు గల్లీలో గురువారం సాయంత్రం సుమారు 4:30 గంటల సమయంలో చెట్ల పొదల్లో గుర్తుతెలియని మహిళ మృతదేహం ఉన్నట్లు స్థానికుల ద్వారా పోలీసులకు సమాచారం అందింది.కరీంనగర్ రూరల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా, సుమారు 30 నుంచి 40 సంవత్సరాల వయస్సు గల మహిళ మృతదేహం పూర్తిగా కాలిపోయిన స్థితిలో గుర్తుపట్టలేని విధంగా కనిపించింది.పోలీసులు చుట్టుపక్కల ప్రజలను పిలిపించి మృతదేహాన్ని చూపించి గుర్తించే ప్రయత్నం చేశారు. అదేవిధంగా క్లూస్ టీమ్‌ను సంఘటనా స్థలానికి రప్పించి పరిశీలన చేపట్టారు. అయితే ఇప్పటివరకు మృతదేహాన్ని గుర్తించలేకపోయారు. కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచారు. అలాగే సంబంధిత వార్డు కార్పొరేటర్‌ను పిలిపించి స్థానిక ప్రజలకు సమాచారం అందించేలా చర్యలు చేపట్టారు.ఈ మహిళకు సంబంధించిన వివరాలు తెలిసిన వారు, లేదా ఆమెను గుర్తుపట్టగలిగిన వారు కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సెల్ నంబర్ 8712670764కు సమాచారం అందించాలని కోరుతున్నాము. ఎవరైనా తమ కుటుంబ సభ్యురాలు/బంధువు కనిపించకుండా పోయిన విషయం తెలిసి ఉంటే, కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచిన మృతదేహాన్ని పరిశీలించి గుర్తించేందుకు పోలీసులను సంప్రదించవచ్చు.మృతదేహాన్ని గుర్తించిన వారు వెంటనే కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరుతున్నాము.



## బోధన్ మండలంలో ప్రధానమంత్రి మోడీ జన్మదిన వేడుకలు

**ఎడపల్లి, సెప్టెంబర్ 17 ( జనంసాక్షి ) :**

విశ్వగురు ప్రపంచానికి నేడు దిశా నిర్దేశ్యం చేస్తున్న మన దేశ ప్రధాని నరేంద్ర మోది జన్మదినం సందర్భంగా మరియు తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బోధన్ మండలం రూరల్ అధ్యక్షులు సిర్ప సుదర్శన్ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు బోధన్ మండలంలోని అమ్దాపూర్ గ్రామంలో ఓపెన్ జిమ్ వద్ద కేక్ కట్ చేసి పంపిణి చేశారు. అనంతరం పెగడాపల్లి గ్రామంలో ప్రధాని జన్మదినం సందర్భంగా జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు పెన్నులు పంపిణీ చేసి, కేక్ కట్ చేసి పంపిణి చేశారు. తెలంగాణ విమోచన దినం సందర్భంగా జాతీయ జెండాను ఎగుర వేయడం జరిగింది. అనంతరం మండలంలోని మావంది ఖుర్దు(చిన్న మావంది) గ్రామంలో ప్రధాని నరేంద్ర మోది జన్మదినం సందర్భంగా అంగన్ వాడి, ప్రైమరీ స్కూల్ లొ విద్యార్థులకు నోట్ బుక్ లు, పరీక్ష ప్యాడ్ లు, పండ్లు పంపిణి,కేక్ కట్ చేసి పంపిణి చేసి తెలంగాణ విమోచన దినం సందర్భంగా జాతీయ జెండాను ఎగుర వేసి మిఠాయిలు పంపిణి చేశారు. కల్దుర్కిలో ప్రధాని జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణి చేయడం మరియు తెలంగాణ విమోచనం సందర్భంగా జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో బోధన్ మండల ప్రధాన కార్యదర్శులు లక్ష్మారెడ్డి, జంగం వెంకటేష్, సర్పంచ్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ లు జ్యోతి శంకర్, సంజీవ్, వార్డ్ సభ్యులు, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు న్యాలం శ్రీనివాస్, మండల మాజీ ప్రధాన కార్యదర్శి జిల్కరి ప్రవీణ్, అన్ని గ్రామాల సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇంచార్జి లు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ భీమన్నను దర్శించుకున్న సినీ గేయ రచయిత చంద్రబోస్

**వేములవాడ, సెప్టెంబర్ 17(జనంసాక్షి):**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజరాజేశ్వర స్వామివారి అనుబంధ ఆలయమైన భీమేశ్వర స్వామివారిని ప్రముఖ సినీగేయ రచయిత, ఆస్కార్ అవార్డు గ్రహీత కనకంద్ల సుభాష్ చంద్రబోస్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఇటీవల వివాహమైన తన కుమారుడు, కోడలితో కలిసి విచ్చేసిన ఆయన.. కోడె మొక్కు చెల్లించుకుని, అభిషేకం, నిత్య కల్యాణ సేవల్లో పాల్గొన్నారు. పూజల అనంతరం వేద పండితులు ఆశీర్వచనం అందించగా, ఆలయ ఈవో రమాదేవి స్వామివారి శేషవస్త్రం, ప్రసాదాలతో సత్కరించారు.ఈ సందర్భంగా చంద్రబోస్ మాట్లాడుతూ రాజరాజేశ్వర స్వామి తమ ఇలవేల్పు, కులదైవమని తెలిపారు. చిన్నతనంలో తల్లిదండ్రులతో వచ్చిన జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ, కుమారుడి వివాహం తర్వాత ఆనవాయితీ ప్రకారం మొక్కులు చెల్లించుకోవడానికి రావడం ఆనందంగా ఉందన్నారు. సినీ రంగంలో 31 ఏళ్ల ప్రస్థానంలో 3800కు పైగా పాటలు రాశానని, త్వరలోనే వేములవాడ రాజన్న క్షేత్ర విశిష్టతపై ఒక అద్భుతమైన భక్తి గీతాన్ని రచిస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.



### మాట నిలబెట్టుకున్న ఎడపల్లి సర్పంచ్ కందగట్ల రాంచందర్ రూ. లక్ష రూపాయల విరాళం

**ఎడపల్లి, సెప్టెంబర్ 17 ( జనంసాక్షి ) :**

డపల్లి సర్పంచ్ కందగట్ల రాంచందర్ ఇచ్చిన మాట గురువారం నిలబెట్టుకున్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఎడపల్లి గ్రామ సర్పంచ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కందగట్ల రాంచందర్(అన్నాసేట్) ఎడపల్లి మండల కేంద్రంలోని శ్రీ మహాలక్ష్మి మందిరం వద్ద రేకుల షెడ్డు నిర్మాణం కోసం ఒక లక్ష రూపాయలు మహాలక్ష్మి ఉత్సవ కమిటీ వారికి గ్రామ పెద్దల సమక్షంలో అందించారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి సింగిల్ విండో చైర్మన్ పోల మల్లారెడ్డి, నాయకులు కామప్ప, న్యావనంది సుభాష్, వెంకట్ రెడ్డి, వార్డు సభ్యులు దండి శంకర్, బర్దీపూర్ విఠల్, నాయకులు మల్లెపూల శ్రీనివాస్, భట్టు రాజు, మహాలక్ష్మి ఉత్సవ కమిటీ అధ్యక్షులు భట్టు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

**అన్నదానంలో పాల్గొన్న మేడపాటి**

మహాలక్ష్మి మందిరం వద్ద గురువారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. మొదట మహాలక్ష్మి మందిరం వద్ద ఏర్పాటుచేసిన వినాయక విగ్రహంకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానంలో పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం వేడుకలు

గంగాధర సెప్టెంబర్ 17 (జనంసాక్షి): తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం పురస్కరించు కొని గురువారం మండల కేంద్రంలోని గంగాధర ప్రజా కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంత్రి మహేందర్ మాట్లాడుతూ1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమై రాచరిక పాలన నుండి ప్రజాస్వామ్య వ్యవస్థ వైపు అడుగులు పడిన చారిత్రక దినమని అన్నారు ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రోజును అధికారికంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా ప్రకటించిందని అన్నారు. స్వేచ్ఛ సమానత్వం సామాజిక న్యాయమే పరమావధిగా ప్రజా రంజక పాలనను అందించడమే ఈ ప్రజాపాలన దినోత్సవ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు ఇందిరమ్మ రాజ్య స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఆయా గ్రామాల సర్పంచ్‌లు యువజన కాంగ్రెస్ ఎన్ఎస్‌యూఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆల్ఫోర్స్ లో జిల్లా కబడ్డీ జట్ల ఎంపిక 19న

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 17(జనంసాక్షి) :**

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనే పెద్దపెల్లి జిల్లా కబడ్డీ జట్లను ఈనెల 19న సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో ఎంపిక చేయనున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి కరుణాకర్ రెడ్డి తెలిపారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ పోటీల్లో పెద్దపెల్లి జిల్లా స్థాయి సబ్ జూనియర్, జూనియర్ బాలబాలికలకు ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గలవారు శనివారం ఉదయం 11 గంటలకు సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, జనన ధ్రువీకరణ పత్రం లేదా ఎస్ ఎస్ సి మెమోతో హాజరు కావాలన్నారు. జూనియర్ బాలుర విభాగంలో 20 సంవత్సరాల లోపు ఉండి 75 కిలోల బరువు ఉండాలన్నారు, బాలికల విభాగంలో 20 సంవత్సరాల లోపు ఉండి 65 కిలోల బరువు ఉండాలన్నారు. సబ్ జూనియర్ బాలబాలికల విభాగంలో 16 సంవత్సరాల లోపు వయస్సు ఉండి 55 కిలోల బరువు ఉన్నవారు అర్హులని తెలిపారు. ఈ ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. మిగతా వివరాలకు 9908133143, 9866974147 లో సంప్రదించాలని కోరారు.

# తాండ్ర అక్షిత రాణి ఆత్మహత్యపై నిష్పక్షపాత విచారణ జరగాలి

**- తాండ్ర అక్షిత రాణి కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలి**

**- నిందితుల్ని కఠినంగా శిక్షించాలి. బాధ్యులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి**

**- మాదిగ జాగృతి సంఘం జిల్లా అధ్యక్షులు ఎదుల్లశంకరయ్య డిమాండ్**



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 17(జనంసాక్షి) :** గోదావరిఖనిలో చోటుచేసుకున్న తాండ్ర అక్షిత రాణి ఘటనపై ఆమె స్వగ్రామమైన రేగడి మద్దికుంటలో ఎంజెఎస్ నాయకులు విచారణ చేపట్టారు. అక్షిత రాణి లైంగిక వేధింపులు తట్టుకోలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు రవి, నవీన్ చిత్రీకరించినట్లు తమ దృష్టికి వచ్చిందని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎంజెఎస్ జిల్లా అధ్యక్షులు ఎదుళ్ల శంకరయ్య మహారాజ్ మాట్లాడుతూ, ఘటనపై నిష్పక్షపాతంగా సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని, నేరం చేసిన బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే ఒక ప్రభుత్వ ఉద్యోగం, రూ. 1 కోటి ఎక్స్‌గ్రేషియా, కుటుంబానికి పూర్తి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు ఎంజెఎస్ అండగా ఉంటుందని, నిందితులకు శిక్ష పడే వరకు పోరాటం కొనసాగిస్తామని శంకరయ్య మహారాజ్ డిమాండ్ చేశారు. నిందితులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సెక్షన్ కింద కేసు నమోదు చేయాలని పోలీసు ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. సభ్య సమాజం తలదించుకునేలా ప్రవర్తించిన ఇద్దరు వ్యక్తులు, అక్షిత రాణి పట్ల లైంగిక వేధింపులకు పాల్పడడమే కాకుండా, తన మరణ శాసనానికి కారణమయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. తను రాసిన సూసైడ్ నోట్లో నాలాంటి పరిస్థితి ఏ ఆడపిల్లకు రావద్దని, నా మరణంతోనైనా లైంగిక వేధింపులకు పాల్పడే రాక్షస మృగాలలో, మార్పు రావాలని, అక్షిత రాణి రాసిన నోట్ కలిసి వేసిందని తెలిపారు. సమాజంలో ఇలాంటి లైంగిక వేధింపులకు పాల్పడే వ్యక్తుల పట్ల ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్ని తీసుకువచ్చి, ఉరిశిక్ష విధించే విధంగా చట్టాలు చేయాలని సూచించారు. ఆడపిల్ల బయటకు వెళితే ఇంటికి వస్తుందో రాదో అన్న భయంతో తల్లిదండ్రులు బతుకుతున్నారని, ఇలాంటి ఘాతుకాలకు పాల్పడే ఎంతటి వారైనా న్యాయస్థానాలు క్షమించవద్దని, శంకరయ్య సూచించారు. అక్షిత రాణి కుటుంబానికి మాదిగ జాగృతి సంఘం, ధర్మ సమాజ్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్ మహారాజ్, శంకరయ్య, మల్లయ్య, నగేష్, ఎంజెఎస్ మండల ప్రధాన కార్యదర్శి రమేష్ మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య పనులు పరిశీలించిన కౌన్సిలర్ సాయికిరణ్

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 17(జనంసాక్షి) :** ఆరవ వార్డు పర్యటనలో భాగంగా కౌన్సిలర్ బాకం సాయికిరణ్ వార్డులో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య,పనులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. డ్రైనేజీలు, రోడ్డుకు ఇరువైపులా చెత్తాచెదారాన్ని తీసివేసి క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచాలని సూచించారు.



## విద్యార్థులకు బుక్కులు పెన్నులు పంపిణీ

**- ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని**

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 17(జనంసాక్షి) :** ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం స్థానిక తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో తహసిల్దార్ బసీరుద్దీన్ జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం విద్యార్థులకు బుక్కులు పెన్నులు పంపిణీ చేశారు. డిప్యూటీ తాసిల్దార్ శంకర్ ఎక్సైజ్ సీఐ రూప తో పాటు పలువురు బుక్కులు పెన్నులు పంపిణీ చేశారు.

## ప్రత్యేక అవసరాలు కలిగిన బాలలకు శిక్షణ శిబిరం

**ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య**



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 17 (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్ లో ఈనెల 18న ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల కోసం ప్రత్యేక శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్టు మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య తెలిపారు. దివ్యాంగ విద్యార్థుల విద్య నైపుణ్యాభివృద్ధికి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 18 ఏళ్ల లోపు ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులు 40 శాతం లేదా అంతకంటే ఎక్కువ దివ్యాంగత్వం ధృవీకరణ పత్రం దివ్యంగాత్వం స్పష్టంగా కనిపించేలా పాస్పోర్టు సైజు లో ఫోటోలు తీసుకురావాలని సూచించారు. ధ్రువీకరణ పత్రం లేని విద్యార్థులు ప్రభుత్వ వైద్యుడు జారీచేసిన ధృవీకరణ పత్రము లేదా సంబంధిత మండల విద్యాధికారి జారీచేసిన ధృవీకరణను తీసుకురావాలని తెలిపారు. ఆదాయ ధ్రువీకరణ పత్రము రేషన్ కార్డు,ఆధార్ కార్డు తదితర అవసరమైన పత్రాలతో శిబిరానికి హాజరు కావాలని సూచించారు. ప్రత్యేక అవసరాలు ఉన్న ప్రతి విద్యార్థికి సమాన విద్య అవకాశాలు, అవసరమైన శిక్షణ నైపుణ్య అభివృద్ధిని అందించడమే ,ఈ శిబిరం లక్ష్యమని మండల విద్యాధికారి పేర్కొన్నారు. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని గుర్తించి తమ పిల్లలను శిబిరానికి తీసుకురావాలని కోరారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు

**- నరేంద్ర మోడీ సేవలు భావితరాలకు స్ఫూర్తిదాయకం**

**- కడారి అశోక్ రావు, చాత్రాజ్ రమేష్**

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 17(జనంసాక్షి) :** ప్రధాని నరేంద్ర మోడీ సేవలు భావితరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయని, భారతదేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీకే దక్కిందని, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు ఓబీసి యువమోర్చా జిల్లా అధ్యక్షులు చాత్రాజ్ రమేష్ కొనియాడారు. గురువారం భారతీయ జనతా పార్టీ మున్సిపల్ అధ్యక్షులు కూకట్ల నాగరాజు ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా కేక్ కట్ చేసి నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పాలు బ్రెడ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి,ముఖ్య అతిథిగా జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, బిజెపి జిల్లా నాయకులు చాత్రాజ్ రమేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమములో బిజెపి జిల్లా,మండల,పట్టణ నాయకులు మాజీ సర్పంచ్ లంక శంకర్, జిల్లా కోశాధికారి కామని రాజేంద్రప్రసాద్,మాజీ మండల అధ్యక్షులు కొమ్ము తిరుపతి యాదవ్, జిల్లా కార్యదర్శి వేగోలం శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఓ బి సి మోర్చా అధ్యక్షులు చాతరాజు రమేష్, కౌన్సిలర్ సమత కుమార్, ఓబీసీ జిల్లా కార్యదర్శి చిట్టవేణి సదయ్య, మాజీ పట్టణ అధ్యక్షులు ఎల్లంకి రాజన్న,కుమార్ చారిటబుల్ ట్రస్ట్ ఎగోలపు సదయ్య గౌడ్,పట్టణ ప్రధాన కార్యదర్శి గుడ్ల వెంకటేష్,ఉపాధ్యక్షులు గజబింకర్ పవన్, ఎనగందుల సతీష్, బుసారపు సంపత్, పల్లె తిరుపతి, పట్టణ దళిత మోర్చా అధ్యక్షులు ఇనుగాల శ్రీనివాస్,పట్టణ కార్యదర్శి నార్ల శ్రీనివాస్,పోచంపల్లి ఈశ్వర్ దేశెట్టి సాయికుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత యూనిఫార్మ్, షూల పంపిణీ

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 17(జనంసాక్షి) :** మున్సిపల్ పరిధిలోని 3వ వార్డులో తెలంగాణ ప్రభుత్వం, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా యూనిఫార్మ్ ,షూలను మున్సిపల్ చైర్మన్ రాధాకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా యూనిఫార్మ్, షూలను అందించడం ద్వారా విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను కల్పిస్తోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ, కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ అంతటి పుష్పలత, కౌన్సిలర్లు గాజుల రాజమల్లు, ఉట్ల వర ప్రదీప్, కందునూరి సమతా కుమార్, వేగోళం అబ్బయ్య గౌడ్, గాదాసు రవి,ఈ ర్ల శేఖర్,పాల్గొన్నారు.




# మండల కేంద్రంలో ఘనంగా ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు





**సుల్తానాబాద్,సెప్టెంబర్ 17(జనంసాక్షి) :** సుల్తానాబాద్ రూరల్ మండల బీజేపీ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ బీజేపీ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు మీస అర్జున్ రావు, మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి ప్రధాని నరేంద్ర మోదీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నరేంద్రమోదీ సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా "సేవా సంకల్ప్ అభియాన్ " కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని సమాజంలోని ప్రతి వర్గానికి అండగా నిలిచి, సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని,పిల్లల భవిష్యత్తు కోసం,ఆత్మ నిర్భర్ భారత్ కోసం సర్వం ప్రధాని సేవలకు,దేశ ఉజ్వలత కోసం,వికసిత్ భారత్ లక్ష్యంగా నిరంతరం పరితపిస్తున్న మన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. విజయాలను ఆకాంక్షిస్తూ ఈరోజు సాయంత్రం 6గంటల నుండి 7గంటల మధ్యలో ప్రతి ఇంటి ముందు "ఆశీస్సుల దీపం" వెలిగించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన దిశగా మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని పూసాల చౌరస్తా బిజెపి పార్టీ కార్యాలయం ముందు రూరల్ బిజెపి అధ్యక్షులు కందుల శ్రీనివాస్, జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సేవా సంకల్ప్ అభియాన్ మండల కన్వీనర్ మేకల కార్తీక్ యాదవ్, మహిళా మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి బండారి లత, మండల ప్రధానకార్యదర్శులు కోట నాగేశ్వర్ రావు,కొల్లూరి సంతోష్ కుమార్,కిసాన్ మోర్చా మెండే శంకరయ్య,యువ మోర్చాఅధ్యక్షులు కొమ్మిడి రాజేందర్ రెడ్డి,మహిళా మోర్చా అధ్యక్షురాలు మల్క భాగ్యలక్ష్మి, దొంగల శ్రీనివాస్ రెడ్డి, ఎర్రం సంతోష్ రెడ్డి, నల్లవెల్లి శంకర్, మానుపాటి బాలకృష్ణ, పొన్నం శ్రీనివాస్,ఆకుల శ్రీనివాస్, వరికోళ్ల నాగభూషణం,అబ్బోజు రాజానందం,అనేంకా వెంకటేష్,ఈర్ల సురేష్, కారెంగుల హరీష్,ఈర్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నపై చర్యలు తీసుకోండి

**- చింతపండు నవీన్‌పై పోలీస్ స్టేషన్లో రెడ్డి సంఘం నాయకుల ఫిర్యాదు**

**కోనరావుపేట(జనంసాక్షి):**
రెడ్డి సామాజిక వర్గంపై అనుచితవ్యాఖ్యలు చేశారంటూ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ కొనరావుపేట రెడ్డి సంఘం నాయకులు గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న రెడ్డి సామాజిక వర్గాన్ని ఉద్దేశించి ఇష్టానుసారంగా మాట్లాడుతూ అనుచితవ్యాఖ్యలు చేస్తున్నారని, దీనివల్ల తమ మనోభావాలు దెబ్బతిన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. తమ సామాజిక వర్గాన్ని కించపరిచేలా మాట్లాడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని రెడ్డి సంఘం సభ్యులుపోలీసులను కోరారు. సామాజిక మాధ్యమాల్లో, బహిరంగంగా రెడ్లపైచేస్తున్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో



డైరెక్టర్ రమేష్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి, నాయకులు రవీందర్ రెడ్డి, తిరుపతిరెడ్డి, మధుకర్ రెడ్డి, రాంరెడ్డి కిషన్ రెడ్డి, రణధీర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, కిషన్ రెడ్డి, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్న సబ్ సెంటర్ భవనాల పరిశీలన

**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 17, (జనంసాక్షి) :**
ఎల్లారెడ్డిపేట,కిషన్‌దాస్‌పేట్ సబ్ సెంటర్ల నూతన భవనాల ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్న నేపథ్యంలో జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారి డా. ఏంజెలా ఆల్ఫ్రెడ్ గురువారం ఆయా సబ్ సెంటర్లను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ సెంటర్ భవనాల నిర్మాణ పనులతో పాటు విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్య సిబ్బందికి అవసరమైన మౌలిక సదుపాయాలు, మందులు, వైద్య పరికరాల లభ్యతను డిఎంహెచ్ఓ పరిశీలించారు. ప్రారంభోత్సవ కార్యాక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను సమీక్షించి, ఎలాంటి లోటుపాట్లు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. సబ్‌సెంటర్ల ద్వారా గ్రామీణ ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు మరింత చేరువయ్యేలా సిబ్బందికి అంకితభావంతో పనిచేయాలని డా ఏంజెలా ఆల్ఫ్రెండ్ సూచించారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు ఆరోగ్య సేవలు, టీకాలు, రక్తహీనత పరిక్షలు, అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్‌తో పాటు సీజనల్ వ్యాధుల నివారణ చర్యలను సమర్ధవంతంగా చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. వేణుగోపాల్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ ఎలగందుల నర్సింహులు, మెడికల్ ఆఫీసర్ డా. సారియా అంజుమ్, ఏఈ శ్రీనివాస్, కాంట్రాక్టర్ రాధారపు శంకర్, డీడీఎం ఎన్‌హెచ్‌ఎం కార్తీక్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## శివాలయంలో మహిళలకు బహుమతులు అందజేసిన ప్రభుత్వ విప్ విజయ రమణారావు



సుల్తానాబాద్, సెప్టెంబర్ 17 (జనంసాక్షి) : మున్సిపల్ పరిధిలోని శ్రీ శివాలయంలో గణపతి నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించు కొని, గురువారం నిర్వహించిన 234, రకాల మహా నైవేద్యాలతో,నివేదన,కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరై,ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు లక్కీ డ్రా ద్వారా 21, మందిని ఎంపిక చేసి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ దంపతులు బిరుదు రాధాకృష్ణ సమత, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, ఆలయ చైర్మన్ అల్లంకి సత్యనారాయణ,డైరెక్టర్లు,కౌన్సిలర్లు,ఓదెల దేవస్థానం డైరెక్టర్ సామల యమున హరికృష్ణ, మాజీ ప్రజాప్రతినిధులు పారుపల్లి జ్ఞానేశ్వరి,అల్లంకి శ్రీనివాస్, పల్లాసురేష్,పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## అరవ వార్డులో గణేశునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన సీఐ ఎస్ఐ



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం ఆరవ వార్డు గణేష్ ని వద్ద సిఐ పోన్నమనేని రంజిత్ రావ్, ఎస్సై పెట్టెం చంద్రకుమార్ సందర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణేష్ ని దయవల్ల ప్రజలందరూ సుఖ సంతోషంగా ఉండాలని గణేశున్ని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆరవ వార్డు కౌన్సిలర్ సాయికిరణ్ మాట్లాడుతూ ఆరవ వార్డులో గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. సిఐ రంజిత్ రావుకు ఎస్సై చంద్రకుమార్ కు వార్డు కౌన్సిలర్ సాయికిరణ్ శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డు పెద్దలు మహంకాళి శంకరయ్య,ఆరేపల్లి ఇలా రావు,న్యాతరి శ్రీనివాస్,న్యాతరి దుర్గయ్య,న్యాతరి దేవేందర్ కుమార్,ఆరెపల్లి హేమన్ రాజ్,ఆరెపల్లి కిరణ్,మామిడిపల్లి శ్రీకాంత్,కొంద్ర ప్రణయ్,ఆరేపల్లి రాహుల్,చిలుముల ప్రణయ్ తో పాటు చిలుముల ప్రదీప్,తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా ఘనంగా శ్రీ శ్రీ శ్రీ విరాట్ విశ్వకర్మ భగవానుని యజ్ఞ మహోత్సవములు

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 17(జనంసాక్షి) :**
స్థానిక వేణుగోపాలస్వామి దేవాలయ ఆవరణలో సెప్టెంబర్ 17,ను పురస్కరించుకొని సుల్తానాబాద్ పట్టణ విశ్వబ్రాహ్మణ కార్పెంటర్స్ సంఘం ఆధ్వర్యంలో శ్రీశ్రీ శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవములు జయంతి వేడుకలు అత్యంత మహా వైభవముగా నిర్వహించారు. పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు బ్రహ్మశ్రీ చిలుమోజు, వీరనారాయణ చార్యులు విశ్వకర్మ భగవానుడి చిత్రపటానికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. సంఘ నాయకులు చిలుమోజు వీరాచార్యులు విశ్వకర్మ పతాకా విష్కరించారు. ఆయన మాట్లాడుతూ భూమి నీరు అగ్ని గాలి బ్రహ్మ విష్ణు రుద్రుడు నక్షత్రా లేమియు ,లేనపుడు విశ్వకర్మ భగవానుడు తనంత తాను సంకల్ప ప్రభావంచేత నవతరించాడని విశ్వకర్మ భగవానుని పంచముఖముల నుండి పంచ బ్రహ్మలు, పంచ ఋషులు, ఏర్పడినారని వారి సంతతివారే మను,మయ,త్వష్ట,శిల్పి, విశ్వజ్ఞా, పంచ బ్రహ్మలు గా ఏర్పడ్డారన్నారు. వీరు మూలపురుషులైన విశ్వబ్రాహ్మణులై పంచ వృత్తులు చేయుచున్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ప్రభుత్వం అధికారికంగా సెప్టెంబర్ 17న సెలవు దినంగా ప్రకటించడం హర్షనీయమని పేర్కొన్నారు. ప్రభుత్వం వారు కులవృత్తుల వారికి చేయూతనిచ్చి ఆదుకోవాలని కోరారు. పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని దేవుని వేడుకున్నారు. ఈ కార్యక్రమములో విశ్వబ్రాహ్మణ కుల పెద్దలు నాయకులు వీరాచార్యులు, పూసాల ఆంజనేయులు, దానోహం,వెంకటేశ్వర్లు,జూపాక కుమారస్వామి, శ్రీమంతుల సదానందం, శ్రీమంతుల సంపత్, వెల్ది గోపాల్, చిలుమోజు,చంద్ర సేనా చారి, పూసాల సత్యనారాయణ, వెంకటాచారి,పూసాల రమేష్, సంతోష్,దానోహం గోపి,వెంకట చారి,అనిల్,అబ్బోజి రాజనందం,శ్రీనివాస్, రవీంద్ర చారి, వెంకటస్వామి,శ్రీధర్, రాజ్ కుమార్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

**- ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండాల ఆవిష్కరణ**

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 17(జనంసాక్షి) :**
రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ ప్రజా పాలన దినోత్సవాన్ని జాతీయ జెండాలు ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయం మినీ కలెక్టరేట్లో తహసిల్దార్ బసీరుద్దీన్ జాతీయ జెండా ఆవిష్కరించారు. పోలీస్ కార్యాలయంలో సిఐ రంజిత్ రావు, మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో దివ్య దర్శన్ రావు,సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ మినుపాల ప్రకాశరావు, సుద్దాల చిన్నకల్వల కనుకుల గర్రెపల్లి సింగిల్ విండో కార్యాలయాలలో చైర్మన్లు కల్లేపల్లి జానీ చిలుక సతీష్ మురళీధర్ రావు భాస్కర్ రెడ్డి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరిండెండెంట్ రమాదేవి, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ ఆరెపల్లి రాజయ్య ఐకెపి కార్యాలయంలో ఏపీఎం కనకయ్య తదితరులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. పలు కార్యక్రమాలలో ఎస్ఐలు చంద్రకుమార్ అశోక్ రెడ్డి మున్సిపల్ మేనేజర్ అలీమొ ద్దీన్, ఎక్సైజ్ సీఐ రూప, డిప్యూటీ తహసిల్దార్ శంకర్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత, గర్రెపల్లి సింగిల్ విండో వైస్ చైర్మన్ బండారి రమేష్, కౌన్సిలర్లుఉట్ల వర ప్రదీప్ గాజుల రాజమల్లు భాకం సాయికిరణ్, తొర్రి కొండ ప్రభాకర్, చింతల రాజు,సిద్ధ తిరుపతి, చింతల రాజు,వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్,గా ధాసు మంజుల రవీందర్, ఈర్ల స్వరూప శేఖర్, గరిగే శోభారాణి శ్రీనివాస్, కల్వల శంకరమ్మ ఓదేలు తోపాటు సహకార సంఘాల,సీఈవోలు వల్ల కొండరమేష్, ఘర్గుసంతోష్, పెరిక సతీష్,బొంగోని దేవేందర్,తదితరులు పాల్గొన్నారు.



## రైస్ మిల్లు కార్మికుల ఉపాధిని కాపాడాలి

**- సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు**

సుల్తానాబాద్,సెప్టెంబర్ 17(జనంసాక్షి) :
గత 9 రోజులుగా తమ సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తున్న రైస్ మిల్లు యజమాను సమ్మెను విరమింప చేసి, రైస్ మిల్లు కార్మికుల ఉపాధిని కాపాడాలని డిమాండ్ చేస్తూ గురువారం,సిఐటియు ఆధ్వర్యంలో సుల్తానాబాద్ శాస్త్రి నగర్ నుండి తహసిల్దార్ ఆఫీస్ వరకు భారీ ర్యాలీ అనంతరం ధర్నా నిర్వహించి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ, రైస్ మిల్లు ఓనర్స్ అసోసియేషన్ నాయకత్వంతో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరిపి, సమ్మెను నివారించి,పరిశ్రమను నడిపించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, తెలంగాణ రాష్ట్రంలో 2 లక్షల మంది, పెద్దపల్లి జిల్లాలో 8వేల మంది కుటుంబాలు రైస్ మిల్లు పరిశ్రమపై ప్రత్యక్షంగా ఉపాధి పొందుతున్నారని అన్నారు, గుమస్తాలు, ఆపరేటర్స్, మహిళా కూలీలు, లారీ డ్రైవర్స్, హమాలీలు తదితర కేటగిరీలుగా పనిచేస్తున్నారని అన్నారు, బెంగాల్, బీహార్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుండి పొట్టచేత పట్టుకొని వచ్చిన వలస కార్మికుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని అన్నారు, పరిశ్రమల అభివృద్ధి పేరుతో 100 మందికి కూడా ఉపాధి కల్పించని కార్పొరేట్, మల్టీనేషన్ కంపెనీలకు వేలకోట్ల రూపాయలు రాయితీలు ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం చిన్న తరహా పరిశ్రమలైన రైస్ మిల్లు యజమానుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించడం అన్యాయం, గత బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైస్ మిల్లు యజమానులకు రావలసిన తొమ్మిది వేల కోట్ల రూపాయలు పెండింగ్ పెట్టారని, ఇంకా అనేక సమస్యలు రైస్ మిల్లు పరిశ్రమను వెంటాడుతున్నాయని, వీటన్నింటికీ పరిష్కారం చూపించవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాని దేనిని అన్నారు. అందుకే రైస్ మిల్లు యజమానుల తో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరిపి, సమ్మెను విరమింప చేసి , పరిశ్రమను నడిపించే విధంగా తగు చర్యలు తీసుకోని రైస్ మిల్లు కార్మికుల ఉపాధిని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తాండ్ర అంజయ్య, సిఐటియు మండల కో కన్వీనర్ మాతంగి రాజమల్లు, రైస్ మిల్లు ఆపరేటర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నౌవుండ్ల బ్రహ్మచారి, వీరగోనీ కిరణ్ గౌడ్ బండారి స్వామి,బచ్చన్ దేవ్,స్వామి,లింగయ్య,సది,మహేష్,శీను,మహేందర్,విలాస్,శంకరయ్య,రమేష్,ఓదెలు,కుమార్,సంపత్, ప్రభాకర్, ఎల్లయ్య, రవీందర్, రాజు,బెల్లం సంపత్ విజయ్ యాదవ్,జగదీష్,ముఖేష్,వకీల్ మస్తాన్ ఐలయ్య,భగవాన్,పేగడ కిషన్,దేవ శంకర్,ప్రశాంత్,రమేష్,రాజేష్,అనిల్,అఖిల్,ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను ఆర్థికంగా, పారిశ్రామికంగా శక్తివంతం చేయాలి:కలెక్టర్

మహిళలకు అవసరమైన నైపుణ్య శిక్షణ అందించాలని తెలిపారు. శిక్షణ పొందిన మహిళలకు ఉపాధి లేదా స్వయం ఉపాధి కల్పించే వరకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.మహిళలను పారిశ్రామికవేత్తలుగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. మహిళలు కేవలం ఉద్యోగాలు పొందే స్థాయిలో కాకుండా, ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగేలా ప్రోత్సహించాలని అన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, వ్యవసాయ ఆధారిత ఉత్పత్తులు, ఆహార తయారీ, ఉద్యానవన ఉత్పత్తుల విలువ ఆధారిత తయారీ, సేవా రంగం తదితర రంగాల్లో మహిళలకు ఉన్న అవకాశాలను వివరించాలని సూచించారు.తెలంగాణ ప్రభుత్వం మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తోందని పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు, క్యాంటీన్లు, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు తదితర రంగాల్లో మహిళలకు అవకాశాలు కల్పిస్తూ ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. జిల్లాలో మహిళలు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా అధికారులు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.పెద్దపల్లి జిల్లాలో అందుబాటులో ఉన్న వీ హబ్ సేవలను మహిళా పారిశ్రామికవేత్తలు, వ్యాపారం ప్రారంభించాలనుకునే మహిళలు సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వ్యాపార ఆలోచనలను అభివృద్ధి చేసుకోవడం, నైపుణ్య శిక్షణ, మార్గదర్శకత్వం, మార్కెటింగ్ తదితర అంశాల్లో అందుబాటులో ఉన్న సహాయాన్ని మహిళలకు చేరువ చేయాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువతులు, ఉద్యోగార్థులు, వ్యాపారం ప్రారంభించాలనుకునే మహిళలను గుర్తించి వారికి అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని తెలిపారు. ప్రభుత్వ పథకాలు, రుణ సదుపాయాలు, శిక్షణ కార్యక్రమాలు, ఉపాధి అవకాశాలపై గ్రామ, మండల స్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు.మహిళా సాధికారతకు సంబంధించిన అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మహిళలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలు, శిక్షణ, ఉపాధి, ఆర్థిక సహాయ కార్యక్రమాలను ఒకే వేదిక ద్వారా చేరువ చేసేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. మహిళల అవసరాలను గుర్తించి, సంబంధిత శాఖలతో అనుసంధానం చేసి అవసరమైన సహాయాన్ని అందించాలని ఆదేశించారు.మహిళలకు అందిస్తున్న శిక్షణ, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలపై క్రమం తప్పకుండా సమీక్ష నిర్వహించాలని, సాధించిన పురోగతిని నమోదు చేయాలని సూచించారు. మహిళలు ప్రారంభించే స్వయం ఉపాధి, వ్యాపార కార్యకలాపాలు నిలదొక్కుకునేలా శిక్షణతో పాటు మార్కెటింగ్, రుణ సదుపాయాలు, ఇతర అవసరమైన సహకారం అందించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, జిల్లా ఉపాధి అధికారి, ఇంటర్మీడియట్ అధికారి కల్పన ,గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ డైరెక్టర్ వెంకటేష్ , జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ ప్రవీణ్, వీ హబ్ సమన్వయకర్త, టాస్క్ సమన్వయకర్త కౌసల్య, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ప్రతినిధులు, సఖి బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భూ వ్యవహారంలో ఆరోపణలు అబద్ధం

**- ఒంటరి మహిళనని వేధిస్తే ఊరుకోను**

**-గాజుల నాగభూషణం ఆరోపణలను ఖండించిన బాధితులు**

**పెద్దపల్లి,సెప్టెంబర్ 17(జనంసాక్షి) :**

గాజుల నాగభూషణం తమపై చేసిన ఆరోపణలు పూర్తిగా అసత్యమని, కేవలం డబ్బుల కోసమే తమపై బురదజల్లుతూ బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడుతున్నాడని బాధిత రైతు అరపెల్లి శారదతో పాటు మధ్యవర్తులు దయ్యాల శివ, కుక్క కనకరాజు, కుమార్ ఖండించారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... శారదకు చెందిన 10 గుంటల భూమి క్రయవిక్రయాల వ్యవహారంలో ఎలాంటి మోసం జరగలేదని, ఒప్పందం ప్రకారమే నగదు లావాదేవీలన్నీ పూర్తయ్యాయని స్పష్టం చేశారు. ఈ డీల్‌లో కుమార్ ఏజెంట్‌గా వ్యవహరించారని, రావలసిన కమిషన్‌ను కూడా నాగభూషణానికి ఇచ్చేశామని తెలిపారు. అసలు ఈ వ్యవహారంతో సంబంధం లేని కొలిపాక శ్రీనివాస్‌తో పాటు తమపై ఆరోపణలు చేయడం సరికాదని హితోపలికారు.ఒంటరి మహిళనైన తనను, తన భూమి వ్యవహారాన్ని మీడియా ముందుకు లాగి పరువు తీస్తున్నారని శారద ఆవేదన వ్యక్తం చేస్తూ, నాగభూషణం ఇకనైనా పద్ధతి మార్చుకోకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ సమావేశంలో కుక్క నరేందర్,కుక్క అశోక్,మొహరాజ్ పాల్గొన్నారు.

**బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో**

## తెలంగాణ విమోచన దినోత్సవం

**పెద్దపల్లి,సెప్టెంబర్ 17(జనంసాక్షి) :**

పెద్దపల్లి జిల్లా కేంద్రం లోని జెండా చౌరస్తా వద్ద బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమశీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా బీజేపీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,పెద్దపల్లి అసెంబ్లీ ఇంచార్జీ దుగ్యాల ప్రదీప్ కుమార్ పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో మరచిపోలేని విమోచన దినం! నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు సాగించిన పోరాటానికి ఇది విజయచిహ్నం.ఎందరో అమరుల త్యాగాలు, పోరాటాల ఫలితంగా హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైంది.1948 సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజాస్వామ్య ప్రస్థానంలోకి అడుగుపెట్టిందన్నారు.సర్దార్ వల్లభభాయ్ పటేల్ నాయకత్వంలో జరిగిన ఆపరేషన్ పోలో తర్వాత హైదరాబాద్ సంస్థానం భారత్‌లో కలిసింది.ఈ చారిత్రక పోరాటంలో అమరులైన వీరుల త్యాగాలను ప్రతి తెలంగాణ బిడ్డ స్మరించుకోవాలి.విమోచన చరిత్రను రాజకీయాలకు అతీతంగా భావితరాలకు అందించాలన్నారు.అలాగే భారతదేశం ప్రధాని నరేంద్ర మోడీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నరేంద్ర మోడీ 25 సం రాల ప్రజాసేవ ఆశీర్వాద దీపం ని ప్రతి ఒక్కరు వెలిగించాలి అని పిలునిచ్చారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు కడారి అశోక్ రావు,పల్లె సదానందం రామ్ సింగ్ పట్టణ అధ్యక్షులు పెంజర్ల రాకేష్ మండల అధ్యక్షులు వేల్పుల రమేష్, కారంగుల శ్రీనివాస్, కోప్పుల మహేష్, కూకట్ల నాగరాజు,సేవా సంకల్ప జిల్లా కన్వీనర్ ఊషణ అన్వేష్ మరియు బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు జిల్లా మరియు పట్టణ, మండల పదాధికారులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

### గాయత్రి జూనియర్ కళాశాల ఇద్దరు విద్యార్థులకు (ఎంబీబీఎస్) లో సీట్లు

**పెద్దపల్లి,సెప్టెంబర్ 17 (జనంసాక్షి) :**



ఆల్ ఇండియా మెడికల్ కౌన్సిల్ ఫేస్ టు ద్వారా రాష్ట్రస్థాయిలో పి బాలాజీ 1326 పి సింధు ,2889 ర్యాంకులతో ఎంబిబిఎస్ సీట్లు సాధించి పెద్దపల్లి పట్టణం లోని గాయత్రి జూనియర్ కళాశాల కీర్తి ప్రతిష్టలు ఎగరవేశారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ విద్యార్థిని విద్యార్థులను ప్రశంసించారు. రానున్న రోజుల్లో విద్యతోపాటుగా వైద్యరంగంలో ఉత్తమ సేవలు అందించాలని వారు విద్యార్థులను అభినందించారు. గాయత్రి జూనియర్ కళాశాలలో సాధారణమైనటువంటి విద్యార్థులను అత్యున్నతమైనటువంటి వైద్య సేవలు అందించేటువంటి మహోన్నతమైన స్థాయికి తీర్చిదిద్ద గలిగామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా బాలాజీ మరియు సింధు లు మాట్లాడుతూ కళాశాలలో అధ్యాపకులు చూపించినటువంటి మెలకువలు మరియు సూచనలు వల్ల ఈరోజు ఎంబిబిఎస్ లో చక్కటి సీట్ సంపాదించాలని ఆనందం వ్యక్తం చేశారు.ఎంబిబిఎస్ లో ర్యాంక్ సంపాదించినందుకు గాయత్రి విద్యా సంస్థల అధినేత అల్లంకి శ్రీనివాస్ మరియు ప్రిన్సిపాల్ సురేష్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

### పెద్దాపూర్‌లో భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

**జూలపల్లి,సెప్టెంబర్ 17(జనంసాక్షి) :**

పెద్దాపూర్ గ్రామంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.272వ బూత్ పరిధిలో ప్రజలకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు కంకణాల జ్యోతిబసు మాట్లాడుతూ, రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉండాలంటే ప్రధాని నరేంద్ర మోడీ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, వార్డు సభ్యులు తీగల అశోక్ గౌడ్, నరసయ్య, కొక్కుల భద్రయ్య, గూడూరి నరేష్, వి. కనక శేఖర్, దాడి చిన్న మల్లయ్య, సురేష్, ఆషాడం వెంకటేష్, పులి రాజు, సందవేని శరత్, అంజయ్య, నరేందర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

### మున్సిపల్ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

పెద్దపల్లి,సెప్టెంబర్ 17(జనంసాక్షి) :

సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం పుష్కరించుకొని 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి పొంది భారత యూనియన్ లో విలీనమైంది అని భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ నిజం పాలనలో హైదరాబాద్ ప్రజలకు మాత్రం ఈరోజే అసలైన స్వాతంత్ర్యం లభించింది అని అందుకు అమరులైన ప్రతి ఒక్కరికి జోహార్లు అర్పిస్తూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ కు కౌన్సిలర్లకు మున్సిపల్ సిబ్బందికి ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్,కౌన్సిలర్లు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

### ఆధ్యాత్మిక భావంతో అట్టహాసంగా యజ్ఞ మహోత్సవ్ విరాట్ విశ్వకర్మ ఉత్సవం నిర్వహణ

**- జిల్లా కలెక్టర్‌తో కలిసి విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు**

**పెద్దపల్లి,సెప్టెంబర్ 17(జనంసాక్షి) :**

సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన యజ్ఞ మహోత్సవ్ విరాట్ విశ్వకర్మ ఉత్సవ వేడుకలో ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు, డిసిపి రాంరెడ్డి లతో కలిసి విశ్వకర్మ చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ, సమాజ నిర్మాణంలో విశ్వకర్మల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రాచీన కాలం నుంచి తమ నైపుణ్యం, శ్రమ, సృజనాత్మకతతో సమాజ అభివృద్ధికి విశ్వకర్మలు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని తెలిపారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విశ్వకర్మ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. విరాట్ విశ్వకర్మను దైవస్వరూపంగా భావిస్తూ భక్తిశ్రద్ధలతో కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రాచీన కాలం నుంచే విశ్వకర్మలు తమ అద్భుతమైన నైపుణ్యంతో కళలు, వృత్తులు, నిర్మాణ రంగాలకు విశిష్ట సేవలు అందించారని తెలిపారు. వారి నైపుణ్యం, కృషి, సేవలను భావితరాలకు తెలియజేసేందుకు ఇలాంటి వేడుకలు దోహదపడతాయని అన్నారు.విశ్వకర్మ సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ విశ్వకర్మ జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. విశ్వకర్మల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, విశ్వకర్మ కుల సంఘ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కులం పేరుతో దూషించారనేది పచ్చి అబద్ధం

**- ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి తో ప్రాణహాని ఉంది**

**- గాజుల నాగభూషణం**

పెద్దపల్లి,సెప్టెంబర్ 17(జనంసాక్షి) : అరబెల్లి శారదకు చెందిన ఎకరం భూమి విక్రయ వ్యవహారంలో తాను మధ్యవర్తిగా వ్యవహరించి క్రయవిక్రయాలు పూర్తి చేయించినప్పటికీ,తనకు రావాల్సిన రూ. 5 లక్షల కమీషన్ డబ్బులు ఇవ్వకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారి కొలిపాక శ్రీనివాస్ తీవ్రంగా వేధిస్తూ మోసం చేస్తున్నారని పెద్దపల్లి విద్యానగర్‌కు చెందిన గాజుల నాగభూషణం గురువారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తీవ్ర ఆరోపణలు చేశారు.పెద్దపల్లి మండలం పెద్దకల్వల వెంచర్ వివాదంలో ఇతరులపై అబద్ధపు ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని శ్రీనివాస్ తనపై తీవ్ర ఒత్తిడి తెచ్చాడని,అయితే అలాంటి అబద్ధపు కేసుల్లో ఇరుక్కునేందుకు తాను పూర్తిగా నిరాకరించి పక్కకు తప్పుకోవడంతో తీవ్ర ఆగ్రహానికి గురై తన కమీషన్ సొమ్మును ఆపేసి,నీకు రూపాయి కూడా ఇవ్వను,ఏ ఎమ్మెల్యే లేదా పోలీస్ అధికారులకు చెప్పుకుంటావో చెప్పుకో అంటూ తీవ్రంగా బెదిరిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.ఇటీవల ప్రెస్ మీట్‌లో కొందరు వ్యక్తులు పెద్దపల్లి సీఐ పై చేసిన కులం పేరుతో దూషించారనే ఆరోపణలు పూర్తి అబద్ధమని,పోలీస్ స్టేషన్‌లో సీఐ ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయలేదని, కేవలం బాధ్యులను మాత్రమే తన చాంబర్ లోపలికి రావాలని కోరారని,ఈ విషయమై సీసీటీవీ ఫుటేజ్ తనిఖీ చేసి నిజానిజాలు తెలుసుకోవచ్చని స్పష్టం చేశారు.అయినా కానీ సీఐ పైన నాతో బలవంతగా అబద్ధపు ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని శ్రీనివాస్ తనపై తీవ్ర ఒత్తిడి తెచ్చాడని,ఇందుకుగాను నేను తాను పూర్తిగా నిరాకరించానని పేర్కొన్నారు.తాను ఏ రాజకీయ పార్టీ తరపున గానీ,పోలీస్ అధికారుల తరపున గానీ రాకుండా కేవలం కూలి పని చేసుకునే సామాన్యుడిగా తనకు జరిగిన అన్యాయాన్ని వెళ్లగక్కేందుకే వచ్చానని, కమీషన్ డబ్బులు ఇవ్వకపోగా తనను చంపుతానని కొలిపాక శ్రీనివాస్, అతని అనుచరులు బహిరంగంగా బెదిరిస్తున్నందున తనకు,తన కుటుంబానికి తీవ్ర ప్రాణహాని ఉందని ఆందోళన వ్యక్తం చేస్తూ,పోలీస్ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తనకు న్యాయం చేయాలని వేడుకున్నారు.





## ప్రధాన చౌరస్తాలో తెలంగాణ విమోచన దినోత్సవం..

గోదావరిఖని, జనంసాక్షి :
తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బిజెపి పార్టీ శ్రేణులు జాతీయ జెండాను ఆవిష్కరించాయి.బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బలుమూరి వనిత ముఖ్యఅతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం సిద్ధిస్తే నిజాం నిరంకుశ పాలనలో ఉన్న పార్టీ తెలంగాణ 1948 సెప్టెంబర్ 17న సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆపరేషన్ పోలో ద్వారా ఆఖరి నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ మెడలు వంచి తెలంగాణను విమోచనం చేశారని గుర్తు చేశారు.సాధించుకున్న తెలంగాణలో యువత మహిళలు దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న నరేంద్ర మోడీ నాయకత్వానికి అండగా నిలవాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. బిజెపి కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బలుమూరి వనిత,జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల్ల మహేష్, జిల్లా ఉపాధ్యక్షులు ముసుకుల భాస్కర్‌రెడ్డి, నాయకులు సులువ లక్ష్మినరసయ్య,మామిడి రాజేష్, కొండపర్తి సంజీవ్‌కుమార్, కొమ్ము శ్రీనివాస్, బద్రి దేవేందర్, గోగుల రవీందర్‌రెడ్డి, అరిగల శ్రావణ్, జూపూడి అమరేశ్వరరావు, మండల అధ్యక్షుడు ఐత పవన్,ఉరగొండ అపర్ణ,అంకార్ భరత్, మామిడి సంపత్, అరిగల మోహన్,కుక్కాడపు మురళి,రాజ్ కుమార్,మంథని మహేష్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం..

**గోదావరిఖని, జనంసాక్షి :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఏ.సాంబశివరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు.తదనంతరం అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థులు జాతీయ జెండాకు సెల్యూట్ చేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అందరూ జై తెలంగాణ నినాదాలు చేయగా కళాశాల ప్రాంగణం హోరెత్తింది.వైస్ ప్రిన్సిపల్ విద్యార్థులను, అధ్యాపకులను,అధ్యాపకేతర సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగిస్తూ గతంలో విమోచన దినోత్సవం విలీన దినోత్సవంగా పాటించిన రోజును నేడు తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు.స్వాతంత్ర్యానంతరం జరిగిన పరిణామాల నుండి హైదరాబాద్ సంస్థానం భారత దేశంలో విలీనం అయిన ఘట్టాల ప్రాధాన్యత గురించి విద్యార్థులకు వివరించారు. అందరికీ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం తెలుగు లెక్చరర్ డాక్టర్ కావటి సతీష్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు స్వతంత్ర భారత దేశంలో విలీనం కావడానికి చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య, షేక్ బందగీ, ఇమ్రోజ్ పత్రిక ద్వారా తెలంగాణ ప్రజల్ని చైతన్య పరిచిన షోయబుల్లాఖాన్ ప్రత్యక్షంగా నిజాం ప్రభుత్వం నియంతృత్వ పోకడకు, ఖాసీం రజ్వీ లాంటి రజాకార్ల దురాగతాలకు, దోపిడికి,దౌర్జన్యాలకు వ్యతిరేకంగా చేసిన ప్రజా పోరాటం గురించి వివరించారు.ఆంధ్ర పాలకులకు వ్యతిరేకంగా తొలి, మలి దశ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం చేసిన పోరాట స్ఫూర్తి గురించి వివరించారు.చివరిగా జయ జయహే తెలంగాణ గేయంతో సమావేశాన్ని ముగించారు.



## సింగరేణి బొగ్గు గనుల్లో విశ్వకర్మ జయంతి వేడుకలు

### - సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్..

**గోదావరిఖని, జనంసాక్షి :**
విశ్వకర్మ జయంతి సందర్భంగా సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్) ఆధ్వర్యంలో రామగుండం ఏరియా-1 సింగరేణి బొగ్గు గనులపై విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి సత్తయ్య మాట్లాడుతూ విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కార్మికులు,ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల సుఖసంతోషాలు,ఆరోగ్యం,భద్రత,సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం పనిముట్లతో పూజలు నిర్వహించారు.విశ్వకర్మ భగవానుడు శ్రమ, నైపుణ్యం,సాంకేతికత నిర్మాణానికి ప్రతీక అని, పారిశ్రామిక రంగంలో పనిచేస్తున్న కార్మికులు తమ నైపుణ్యం, శ్రమతో సింగరేణి సంస్థ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఆర్జీ-1 ఉపాధ్యక్షులు కర్రావుల మహేష్,ఏరియా కార్యదర్శి మేడ రామ్మూర్తి, నాయకులు నర్సింహులు,సంగాని సాంబయ్య, కోటయ్య, బొజ్జపల్లి నాగరాజు పుప్పాల నాగేంద్రప్రసాద్, చెన్న సతీష్, తాట్ల లక్ష్మయ్య, పల్లె శ్రీనివాస్, నీలం శ్రీనివాస్, పోరండ్ల వెంకటేశం,సల్వాజి మనోహర్‌రావు, తుమ్మ గట్టయ్య, వేముల శ్రీనివాస్,కుమారస్వామి,నీలం శ్రీనివాస్, శ్రీనివాస్,వెంకటస్వామి, వెంకటేషం, తదితరులు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## రామగుండం కమిషనరేట్‌లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు..

### - జాతీయ జెండాను ఆవిష్కరించిన పోలీస్ కమిషనర్..

గోదావరిఖని, జనంసాక్షి :
రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూకి అదనపు డీసీపీ (పరిపాలన) కె.శ్రీనివాస్ మొక్కను అందజేసి స్వాగతం పలికారు.అనంతరం పోలీస్ కమిషనర్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, కమిషనరేట్ కార్యాలయ భవనం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు.అధికారులు, సిబ్బందితో కలిసి జాతీయ గీతంతో పాటు రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ'ను ఆలపించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అధికారులు, సిబ్బందికి ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజలందరికీ ఎంతో ప్రాముఖ్యత కలిగిన చారిత్రక దినమని పేర్కొన్నారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం తెలంగాణ ప్రాంతం ప్రజాపాలనలోకి వచ్చిన సెప్టెంబర్ 17వ తేదీకి చారిత్రక ప్రాధాన్యత ఉందన్నారు.ఇదే రోజున అప్పటి నిజాం పాలన నుంచి తెలంగాణ ప్రాంతం భారత యూనియన్‌లో విలీనమై,సమగ్ర భారతదేశంలో అంతర్భాగంగా మారిందన్నారు.ఈ చారిత్రక పరిణామం కోసం నాడు ఎన్నో త్యాగాలు, బలిదానాలు చేసిన వారందరినీ ఈ సందర్భంగా గౌరవంగా స్మరించుకోవాలని తెలిపారు.వారి త్యాగాలను ఎల్లప్పుడూ గుర్తు చేసుకుంటూ దేశ సమగ్రత,ఐక్యతను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ శాంతి, సౌభ్రాతృత్వం, అభివృద్ధి కోసం ఐక్యంగా పనిచేసేలా ప్రోత్సహించాలని సూచించారు.పోలీస్ శాఖ తరపున ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, వారికి భద్రత, సౌకర్యాలు కల్పించడం, శాంతిభద్రతలను మరింత పటిష్టంగా పరిరక్షించడం తమ ప్రధాన బాధ్యత అని పోలీస్ కమిషనర్ తెలిపారు.ప్రజలకు మరింత చేరువగా ఉంటూ వారి భద్రత, సంక్షేమం కోసం పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తోందన్నారు.



సెప్టెంబర్ 17 సందర్భంగా ఈ స్ఫూర్తిని మరోసారి గుర్తుచేసుకుని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషిని మరింత సమర్థవంతంగా కొనసాగించాలని తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలోని ప్రజలకు ఉత్తమమైన పోలీస్ సేవలు అందిస్తూ, శాంతిభద్రతలను సమర్థవంతంగా పరిరక్షిస్తూ,రాష్ట్ర అభివృద్ధికి తమ వంతు సహకారం అందించేందుకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (పరిపాలన) కె.శ్రీనివాస్,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, సీసీఎస్ ఏసీపీలు రవీందర్,ప్రవీణ్ కుమార్, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్‌రావు, ఏవో శ్రీనివాస్, ఆర్‌ఐలు మల్లేశం, దామోదర్, రమేష్, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి,గోదావరిఖని టూటౌన్ సీఐ ప్రసాద్ రావు, రామగుండం సీఐ కృష్ణకుమార్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు, వివిధ విభాగాల ఇన్‌స్పెక్టర్లు, ఎస్‌ఐలు, ఆర్‌ఎస్‌ఐలు, సీపీఓ సిబ్బంది, వివిధ విభాగాల సిబ్బంది, ఏఆర్ సిబ్బంది, ప్రత్యేక బృందాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్టీపీపీలో ప్రజాపాలన దినోత్సవం..

**గోదావరిఖని, జనంసాక్షి :**



తెలంగాణా ప్రభుత్వ ఆదేశాల మేరకు సింగరేణి యాజమాన్యం ఎస్టీపీపీలో ప్రజాపాలనా దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్టిపిపి జిఎం కే.సూర్యనారాయణరాజు పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి,ఉద్యోగులతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు.

ఈ సందర్బంగా ఎస్టిపిపి జిఎం సూర్యనారాయణరాజు మాట్లాడుతూ సెప్టెంబర్ 17ను రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవంగా జరుపాలని ఆదేశాలతో సింగరేణి యాజమాన్యం సూచనలతో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించామన్నారు.తెలంగాణా చరిత్ర ఏంతో ప్రాముఖ్యమైనదని, దేశ స్వాతంత్ర్యం కోసం ఏంతో మంది పోరాడారని, ప్రాణత్యాగాలు చేసారన్నారు.అలాగే నిజాం సంస్థానం ఆధీనం నుండి పలు పోరాటాల ద్వారా తెలంగాణ ప్రాంతం స్వేచ్ఛను పొంది, దేశంలో విలీనమైనదని అన్నారు.తెలంగాణ ప్రాంతం పట్టు బిగించిన పిడికిలి ఆకారంలో ఉంటుదని, ఇక్కడి ప్రజలకు పోరాట స్ఫూర్తి ఉందని అన్నారు.ఆ పోరాట స్ఫూర్తి,త్యాగాల ద్వారా తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామన్నారు.ఇదే స్ఫూర్తితో విధులను,సేవలను నిర్వర్తిస్తూ రాష్ట్ర, దేశ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జీఎం (ఫైనాన్స్) ఈ.భీభత్స, ఏఐటియుసి పిట్ సెక్రెటరీ సత్యనారాయణ, సిఎంఓఎఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ డి.పంతులా,చీఫ్ (ఓ అండ్ ఎం) కే.శివప్రసాద్, పర్సనల్ విభాగాధిపతి ఎస్వి రాజేశ్వర్‌రావు, ఎస్వో టు ఈడి వెంకటయ్య, ఎస్వో టు జీఎం శంకర్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎన్టీపీసీని సందర్శించిన జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు..

**గోదావరిఖని, జనంసాక్షి :**
భారత ప్రభుత్వ జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ (ఎన్‌సి, ఎస్‌టి) సభ్యులు జటోత్తు హుస్సేన్ ఎన్‌టిపిసి రామగుండం..తెలంగాణ ప్రాజెక్టును గురువారం సందర్శించారు.షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) ఉద్యోగులు, ఎస్టీ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు,ఎన్‌టిపిసి యాజమాన్యం తో సవివరమైన సమీక్షా సమావేశాలు నిర్వహించారు. డైరెక్టర్ డాక్టర్ పి.కళ్యాణ్‌రెడ్డి, కమిషన్ ఇతర అధికారులు ఉన్నారు. ఈ ప్రతినిధి బృందానికి ఎన్‌టిపిసి రామగుండం..తెలంగాణ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్,హెడ్ ఆఫ్ ప్రాజెక్ట్ చందన్‌కుమార్ సమంత, స్టేషన్ సీనియర్ అధికారులతో కలిసి స్వాగతం పలికారు.ఈ పర్యటన సందర్భంగా షెడ్యూల్డ్ తెగల ఉద్యోగుల కోసం వివిధ సంక్షేమ చర్యల అమలు, రిజర్వేషన్ విధానం పాటించడం, శిక్షణ,అభివృద్ధి కార్యక్రమాలు,ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాలపై ఎన్‌టిపిసి యాజమాన్యం సమగ్రమైన ప్రజెంటేషన్ ఇచ్చింది.కంపెనీ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్‌ఆర్) కార్యక్రమాల గురించి, ముఖ్యంగా గిరిజన,సమీప వర్గాల సామాజిక-ఆర్థిక అభివృద్ధిని లక్ష్యంగా చేసుకున్న వాటి గురించి కూడా ప్రతినిధి బృందానికి వివరించారు.సభ్యులు షెడ్యూల్డ్ తెగల (ఎస్‌సీ) ఉద్యోగులు, ఎస్టీ ఉద్యోగుల సంఘం ప్రతినిధులతో సంభాషించి,వారి అభిప్రాయాలు, సూచనలు మరియు ఆందోళనలను విన్నారు. షెడ్యూల్డ్ తెగల రాజ్యాంగ హక్కులను పరిరక్షించడం,వారి సాధికారత, అభివృద్ధి కోసం సంక్షేమ చర్యలను సమర్థవంతంగా అమలు చేయడం ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు.ఎన్‌సీఎస్‌టీ ప్రతినిధి బృందం ఎన్టీపీసీ తెలంగాణ పవర్ ప్లాంట్‌ను కూడా సందర్శించింది.ఈ సంభాషణల సందర్భంగా భారత ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సమ్మిళిత కార్య వాతావరణాన్ని సృష్టించడం,సమాన అవకాశాలను కల్పించడం,షెడ్యూల్డ్ తెగల ఉద్యోగుల సంక్షేమం,అభివృద్ధిని బలోపేతం చేయడం పట్ల తమ నిబద్ధతను ఎన్టీపీసీ పునరుద్ఘాటించింది. షెడ్యూల్డ్ తెగల ఉద్యోగులు,వర్గాల సంక్షేమం, అభివృద్ధి,సాధికారతను మరింత పెంపొందించే లక్ష్యంతో,కమిషన్,ఎన్టీపీసీ యాజమాన్యం మధ్య జరిగిన నిర్మాణాత్మక అభిప్రాయాల మార్పిడితో ఈ పర్యటన ముగిసింది.

